

మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

పవన్ కల్యాణ్ ఎఫెక్ట్.. ఆంధ్రా పేపర్ మిల్లుకు భారీ జరిమానా



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 240 | ఆదివారం 06 - 09 -2026 | పేజీలు : 12 | వెల-3

# ఉద్యోగులకు చంద్రబాబు తీపి కబురు..

## ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 12వ పీఆర్సీకి గ్రీన్ సిగ్నల్



ఉద్యోగ సంఘాలతో సీఎం చంద్రబాబు సమావేశం

పలు కీలక డిమాండ్లకు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం

12వ పీఆర్సీ ఏర్పాటుకు, రెండు డీఏల విడుదలకు అంగీకారం

సరెండర్ లీవులు, అదనపు పెన్షన్ క్వాంటంపై కీలక నిర్ణయాలు

ప్రభుత్వంపై ఏటా రూ. 2880 కోట్ల అదనపు భారం

2లో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శుభవార్త అందించారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగమని, వారికి అన్ని విధాలా అండగా నిలుస్తామని స్పష్టం చేసిన ఆయన, వారి దీర్ఘకాలిక డిమాండ్లపై సానుకూలంగా స్పందించారు. శనివారం వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సమావేశమైన సీఎం, పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నిర్ణయాల ద్వారా ప్రభుత్వంపై ఏటా రూ.2,880 కోట్ల అదనపు భారం పడనుందని సీఎం కార్యాలయం వెల్లడించింది. ఉద్యోగ సంఘాల నేతలతో జరిగిన చర్చల అనంతరం ప్రభుత్వం తీసుకున్న ముఖ్య నిర్ణయాలు ఇవే: 12వ పీఆర్సీ ఉద్యోగులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 12వ వేతన సవరణ సంఘం (పీఆర్సీ) నియామకానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం తెలిపారు.డీఏల చెల్లింపు: 2024 జూలై 1, 2025 జనవరి 1 తేదీలకు చెందిన రెండు కరువు భత్యం (డీఏ) బకాయిలను 2026 అక్టోబర్ 1 నుంచి చెల్లించాలని

# 2029 నాటికి మరో మూడు డీఎస్సీలు

విజయవాడలో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం హాజరైన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

ఏపీలో విద్యావ్యవస్థను దేశంలోనే అగ్రగామిగా నిలపడమే లక్ష్యమని వెల్లడి

వచ్చే ఏడాది ఏప్రిల్ లోపు వర్సిటీల్లో ఫ్యాకల్టీ నియామకాలు పూర్తి

వివాదాస్పద జీవో 117 రద్దు, పారదర్శక బదిలీలతో ఉపాధ్యాయులకు న్యాయం

2లో

ఆంధ్రప్రదేశ్‌లో విద్యా వ్యవస్థను దేశంలోనే అగ్రగామిగా నిలపడమే లక్ష్యమని, అందుకోసం తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. 2029లోగా మరో మూడు



# ఎస్సీ, ఎస్టీల రక్షణకు పటిష్ఠ వ్యవస్థ..

ఎస్సీ, ఎస్టీల రక్షణ, సంక్షేమంపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

అట్రాసిటీ నిరోధక చట్టం అమలుపై నాలుగంచెల కార్యాచరణ ప్రణాళిక

ఈ ఏడాది నమోదైన 810 కేసులన్నీ పరిష్కరించామని వెల్లడి

2023 నుంచి బాధితులకు రూ. 15.43 కోట్ల పరిహారం అందజేత

రాష్ట్ర, జిల్లా, డివిజన్ స్థాయిలో విజిలెన్స్ కమిటీల ఏర్పాటు

2లో

రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) రక్షణ, సంక్షేమం, అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి



# గ్లోబల్ లీడర్లలో మోదీ అత్యంత స్ఫూర్తిదాయకం

మోదీ తెలివైన నాయకుడన్న బార్ట్ డె వెవర్

మోదీతో భేటీ కావడం తనకు లభించిన గౌరవమని వ్యాఖ్య

విశ్వవేదికపై భారత్ పాత్ర కీలకంగా మారిందన్న బెల్జియం ప్రధాని

2లో

ప్రపంచ రాజకీయాల్లో తీవ్ర అస్థిరత, భౌగోళిక ఉద్రిక్తతలు నెలకొన్న ప్రస్తుత తరుణంలో భారత ప్రధాని మోదీ అనుసరిస్తున్న దౌత్య విధానాలు, నాయకత్వ పటిమపై బెల్జియం ప్రధాని బార్ట్ డె వెవర్ ప్రశంసలు కురిపించారు. ప్రపంచంలోని అత్యంత



# ఇచ్ఛాపురం ఇక 'గేట్‌వే ఆఫ్ ఏపీ'..



ఇచ్ఛాపురాన్ని తీర్చిదిద్దుతామన్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

సమీపంలోని ములపేట పోర్టుకు అనుబంధంగా పరిశ్రమల ఏర్పాటుకు కృషి

ఇచ్ఛాపురం, పలాస ప్రాంతాల్లో రోడ్లు, ఆర్వోబీల నిర్మాణంతో మౌలిక సదుపాయాల కల్పన

2లో

# అది విద్యా వ్యవస్థా లేక కార్పొరేట్ దోపిడీ వ్యవస్థా?

## ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల మోతపై రేవంత్‌ను నిలదీసిన కవిత



ప్రైవేట్ స్కూళ్లు విచ్చలవిడిగా దోచుకుంటున్నాయని కవిత ఆగ్రహం

2లో

స్కూళ్ల ఫీజుల కట్టడికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని మండిపాటు

విద్యార్థుల తల్లిదండ్రుల జేబులు గుల్లవుతున్నా రేవంత్ మౌనం వహిస్తున్నారన్న కవిత

ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా సాగుతున్న ఫీజుల దోపిడీపై కల్వకుంట్ల కవిత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల కట్టడికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కూల్ ఫీ రెగ్యులేటరీ కమిషన్‌ను తీసుకొస్తామని గతంలో ఇచ్చిన హామీ ఏమైందని, దానికి సంబంధించిన డ్రాఫ్ట్ బిల్లు రెండేళ్లుగా కేబినెట్ దాటి బయటకు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. స్వయంగా విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్న సీఎం రేవంత్ రెడ్డి... పేద, మధ్యతరగతి తల్లిదండ్రుల జేబులు గుల్లవుతున్నా ఎందుకు మౌనం వహిస్తున్నారని నిలదీశారు.

# కొండా సురేఖ స్థానంలో ఎవరు?..



కేబినెట్ విస్తరణపై మహేశ్‌కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ పర్యటనలో విస్తరణపై చర్చ జరగలేదన్న పీసీసీ చీఫ్

కొండా సురేఖ బర్తరఫ్ ఏఐసీసీ నిర్ణయమని స్పష్టీకరణ

కేబినెట్ విస్తరణకు హైకమాండ్ నుంచి సమాచారం లేదని వెల్లడి

విస్తరణ ఎప్పుడు చేయాలనేది సీఎం నిర్ణయమన్న మహేశ్

2లో

కొండా సురేఖను మంత్రి వర్గం నుంచి తప్పించిన నేపథ్యంలో తెలంగాణ కేబినెట్ విస్తరణపై జోరుగా చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇవాళ మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడిన ఆయన.. ప్రస్తుతం కేబినెట్ విస్తరణపై ఎలాంటి చర్చ జరగలేదని స్పష్టం చేశారు.

# విజయవాడలో అట్టహాసంగా గురుపూజోత్సవం..

## 175 మంది ఉత్తమ గురువులకు చంద్రబాబు, లోకేశ్ సత్కారం




నేడు ఉపాధ్యాయ దినోత్సవం విజయవాడలో కార్యక్రమం

హాజరైన సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

175 మంది ఉత్తమ గురువులకు పురస్కారాలు అందజేత

ఉపాధ్యాయులను సత్కరించిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్

ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

2లో

మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం గురుపూజోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించింది. విజయవాడలోని ఏ-కన్వెన్షన్ సెంటర్‌లో మానవ వనరుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుక పండుగ వాతావరణంలో సాగింది. కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ముఖ్య అతిథులుగా హాజరై, రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన 175 మంది ఉత్తమ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఆచార్యులను ఘనంగా సత్కరించారు.

కార్యక్రమం ప్రారంభానికి ముందు, ఉపాధ్యాయులు, అధ్యాపకుల అభిప్రాయాలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక వాల్ బోర్డులను

# 2029 నాటికి మరో మూడు డీఎస్సీలు

మెగా డీఎస్సీలు నిర్వహించి, ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీలను భర్తీ చేస్తామని ఆయన కీలక ప్రకటన చేశారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలో శనివారం జరిగిన ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ ప్రసంగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మెగా డీఎస్సీ ఫైలుపైనే తొలి సంతకం చేశారని, ఇచ్చిన మాటకు కట్టుబడి 16,000 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టామని తెలిపారు. "సీబీఎన్ అంటే డీఎస్సీ, డీఎస్సీ అంటే సీబీఎన్" అని అభివర్ణించిన లోకేశ్, చంద్రబాబు నాయకత్వంలో గతంలో 14 డీఎస్సీల ద్వారా సుమారు రెండు లక్షల మంది ఉపాధ్యాయులను నియమించిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. పని చేసేవాళ్లకే రాళ్ల దెబ్బలు తగులుతాయని, ఏపీపీఎస్సీకి, డీఎస్సీకి తేడా తెలియని వారు తనపై విమర్శలు చేస్తున్నా పట్టించుకోనని అన్నారు. "ఓటమిని అంగీకరించడం అనేది నా డిక్షనరీలో లేదు. చిన్న చిన్న స్పీడ్ బ్రేకర్లు వస్తుంటాయి. కానీ నా లక్ష్యం ఒక్కటే.. అంగన్‌వాడీ నుంచి పీజీ వరకు 'ఆంధ్ర మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్'ను ప్రపంచంలోనే నెంబర్ వన్ చేయడం" అని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా ఖాళీగా ఉన్న యూనివర్సిటీ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీపైనా మంత్రి కీలక ప్రకటన చేశారు. వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి ప్రొఫెసర్లు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా పూర్తి చేసి, ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు కొత్త జవసత్వాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

**గత ప్రభుత్వానికి, ప్రజా ప్రభుత్వానికి తేడా ఇదే..**

గత ప్రభుత్వం తీసుకొచ్చిన వివాదాస్పద జీవో 117 కారణంగా సుమారు 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను వీడి ప్రైవేటుకు వెళ్లారని లోకేశ్ ఆరోపించారు. తమ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ జీవోను రద్దు చేసిందని, ఉపాధ్యాయ సంఘాలు, ప్రజాప్రతినిధులతో చర్చించి 'మోడల్ ప్రైమరీ స్కూల్' వ్యవస్థను తీసుకొచ్చామని వివరించారు. దీని ఫలితంగా ఈ ఏడాది ఏకంగా 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ బడుల్లో చేరారని, ఈ ఘనత పూర్తిగా ఉపాధ్యాయులదేనని ప్రశంసించారు. ఉపాధ్యాయుల సర్వీస్ విషయాల్లో పారదర్శకత కోసం 'లీప్ యాప్'ను తీసుకొచ్చామని, బదిలీల ప్రక్రియను కూడా పారదర్శకంగా నిర్వహించామని తెలిపారు.

**ప్రతి విద్యార్థి ప్రాణం విలువైందే..** ఈ సందర్భంగా ఇటీవల జరిగిన ఓ విషాదకర ఘటనను ప్రస్తావిస్తూ లోకేశ్ భావోద్వేగానికి గురయ్యారు. పేరెంట్-టీచర్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి పక్కన కూర్చుని మాట్లాడిన ఓ విద్యార్థిని రెండు రోజులకే ఆత్మహత్య చేసుకోవడం తనను, ముఖ్యమంత్రిని తీవ్రంగా కలచివేసిందని అన్నారు. "ప్రతి బిడ్డ ముఖ్యమే, ప్రతి ప్రాణం విలువైందే (ఎవ్రీ చైల్డ్ మ్యాటర్స్, ఎవ్రీ లైఫ్ మ్యాటర్స్). పిల్లల్లో ఏ చిన్న మార్పు కనిపించినా ఉపాధ్యాయులు గమనించాలి. వారిలో మానసిక స్థైర్యాన్ని, ఒత్తిడిని తట్టుకునే శక్తిని పెంచాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని పిలుపునిచ్చారు. ఇందుకోసం త్వరలోనే ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందిస్తామని తెలిపారు.

ఫెయిల్ (ఖీూఎూ) అంటే 'ఫస్ట్ అటెంప్ట్ ఇన్ లెర్నింగ్' అని పిల్లలకు నేర్పించాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యారంగంపై చూపిస్తున్న శ్రద్ధను వివరిస్తూ, మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి, నాణ్యత పెంచాలని ఆదేశించారని గుర్తుచేశారు. ఆయన స్ఫూర్తితోనే నాణ్యమైన బియ్యాన్ని అందిస్తున్నామన్నారు. ఏపీజే అబ్దుల్ కలాం, సావిత్రిబాయి పూలే వంటి మహనీయులను ఉదాహరణగా చూపుతూ, ఒక ఉపాధ్యాయుడు తలచుకుంటే అద్భుతాలు సృష్టించగలడని, విద్యార్థుల జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దగలడని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సింగపూర్, ఫిన్లాండ్ వంటి దేశాలకు విద్యా పర్యటనలకు పంపి, అక్కడి ఉత్తమ విధానాలను ఇక్కడ అమలు చేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు.

## కొండా సురేఖ స్థానంలో ఎవరు?..

ఇటీవల తాను ఢిల్లీ వెళ్లినప్పుడు మంత్రివర్గ విస్తరణ అంశం ప్రస్తావనకు రాలేదన్నారు. కొండా సురేఖ, చిన్నారెడ్డికి సంబంధించిన అంశాలపైనే అధిష్ఠానంతో చర్చ జరిగిందని తెలిపారు.కొండా సురేఖను మంత్రి వర్గం నుంచి తప్పించడం పూర్తిగా ఏఐసీసీ నిర్ణయమని మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు. ఆమెపై చర్యలు తీసుకోకుండా ఆపేందుకు ప్రయత్నించినా.. ఏఐసీసీ ఈ విషయంలో సీరియస్‌గా ఉండటంతో నిర్ణయం జరిగిపోయిందన్నారు.

**ఇప్పట్లో విస్తరణ లేనట్లే!**ప్రస్తుతం కేబినెట్ విస్తరణకు సంబంధించి హైకమాండ్ నుంచి తమకు ఎలాంటి సమాచారం లేదని పీసీసీ చీఫ్ తెలిపారు. రాష్ట్రంలో మంత్రివర్గాన్ని ఎప్పుడు విస్తరించాలనేది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయిస్తారని స్పష్టం చేశారు. తనకు మంత్రి పదవి దక్కుతుందంటూ జరుగుతున్న ప్రచారంపైనా మహేశ్‌కుమార్ గౌడ్ స్పందించారు. ఈ వార్తలపై తనకు ఎలాంటి సమాచారం లేదని తేల్చిచెప్పారు. దీంతో కొండా సురేఖ స్థానంలో ఎవరికి అవకాశం దక్కుతుందన్న చర్చకు ఇప్పటికైతే స్పష్టత రాలేదు.

## అది విద్యా వ్యవస్థా లేక కార్పొరేట్ దోపిడీ వ్యవస్థా?

ప్రభుత్వ భూముల్లో నడిచే హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ సైతం ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచినా సర్కార్ మౌనంగా ఉండటం కార్పొరేట్ విద్యా వ్యాపారులకు బాసటగా నిలవడమేనని కవిత ఆరోపించారు. 1994 నాటి జీవో ప్రకారం వార్షిక ఫీజుల పెంపు 5 శాతానికి మించకూడదన్న స్పష్టమైన నిబంధన ఉన్నా దానిని పక్కనబెట్టి, విద్యా వ్యవస్థను దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. రాబోయే శాసనసభ సమావేశాల్లోనే తక్షణమే పాఠశాల ఫీజుల నియంత్రణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని, లేనిపక్షంలో బాధితులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో కీలక పరిణామం

## ఉక్రెయిన్?పై 3రోజుల పాటు దాడులను నిలిపివేసిన పుతిన్

రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. శాంతి చర్చలకు అమెరికా ప్రతినిధులు మాస్కో చేరుకున్న వేళ రష్యా-ఉక్రెయిన్ తాత్కాలికంగా దాడులను నిలిపివేశాయి. జెలెన్‌స్కీ, పుతిన్ ప్రకటించిన 3 రోజుల విరామం శాశ్వత శాంతి ఒప్పందానికి బాటలు వేస్తుందా అనేది ఆసక్తికరంగా మారింది. రష్యా అధ్యక్ష భవనం ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ ప్రకారం, శనివారం అర్ధరాత్రి నుంచి కీవ్‌పై మూడు రోజుల పాటు ఎలాంటి దాడులు జరపకూడదని పుతిన్ ఆదేశించారు. అమెరికా ప్రతినిధుల ఉక్రెయిన్ పర్యటన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. విట్‌కాఫ్, కుష్నర్ శనివారం మాస్కో చేరుకున్నారు. రష్యా ప్రత్యేక ప్రతినిధి కిరిల్ దిమిత్రియేవ్ విమానాశ్రయంలో వారికి స్వాగతం పలికారు. 'వెల్‌కమ్ టు మాస్కో పీస్‌మేకర్స్' అంటూ వారి రాకకు సంబంధించిన ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. అమెరికా ప్రతినిధులు ఆదివారం కీవ్‌కు వెళ్లే అవకాశం ఉంది. గతంలో వీరు మాస్కోను సందర్శించినప్పటికీ, కీవ్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. అమెరికా ప్రతినిధుల పర్యటన సమయంలో ఉక్రెయిన్ కూడా వైమానిక దాడులను నిలిపివేస్తుందని అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ ఇప్పటికే ప్రకటించారు. రష్యా కూడా ఇదే విధంగా వ్యవహరించాలని ఆయన కోరారు. అయితే అమెరికా ప్రతినిధుల రాకకు ముందు రష్యా కీవ్, బోరిస్పిల్ అంతర్జాతీయ విమానాశ్రయాలపై దాడులు చేసిందని జెలెన్‌స్కీ ఆరోపించారు. అమెరికా ప్రతినిధులు విమానంలో ఉక్రెయిన్‌కు చేరుకునే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకునే ఈ దాడులు జరిగి ఉండొచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. తమ డ్రోన్లు, క్షిపణుల కారణంగా రష్యా గగనతలం కూడా ప్రమాదకరంగా మారిందని పేర్కొన్న జెలెన్‌స్కీ, తదుపరి వారంలో రష్యా గగనతలానికి సంబంధించి తమ చర్యలను సర్దుబాటు చేసుకుంటామని తెలిపారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఐదో ఏడాదిలోకి ప్రవేశించినప్పటికీ, కాల్పుల విరమణ, శాంతి ఒప్పందం విషయంలో ఇప్పటివరకు స్పష్టమైన పురోగతి కనిపించలేదు. దాదాపు 1,250 కిలోమీటర్ల ఫ్రంట్‌లైన్‌లోనూ ఇరు దేశాల దళాలు పెద్దగా ముందడుగు వేయలేకపోతున్నాయి.

ఈ పరిస్థితుల్లో అమెరికా ప్రతినిధుల మాస్కో, కీవ్ పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది. పుతిన్ ప్రకటించిన 72 గంటల దాడుల విరామం చర్చలకు అనుకూల వాతావరణం కల్పిస్తుందా? అమెరికా మధ్యవర్తిత్వంతో ఇరు దేశాలు మళ్లీ చర్చల బాట పడతాయా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.శాంతి చర్చలు నిలిచిపోవడంతో ఇటీవలి కాలంలో రష్యా ఉక్రెయిన్‌పై వైమానిక దాడులను మరింత తీవ్రతరం చేసింది. కీవ్‌తో పాటు పలు నగరాలపై రాత్రి మాత్రమే కాకుండా పగటి వేళల్లోనూ దాడులు జరుగుతున్నాయి. శుక్రవారం రష్యా డ్రోన్ కీవ్‌లోని ఉక్రెయిన్ సెక్యూరిటీ సర్వీస్ (ఎస్?బీయూ) ప్రధాన కార్యాలయాన్ని ఢీకొట్టింది. రష్యాలోని సైనిక లక్ష్యాలపై దీర్ఘశ్రేణి దాడులు నిర్వహిస్తున్న ఉక్రెయిన్ సంస్థల్లో ఎస్?బీయూ కూడా ఒకటి. మరోవైపు ఉక్రెయిన్ కూడా రష్యాలోని సైనిక స్థావరాలు, చమురు శుద్ధి కేంద్రాలు, ఇతర కీలక ఆర్థిక మౌలిక వసతులపై డ్రోన్, క్షిపణి దాడులు చేస్తోంది. రష్యా యుద్ధ సామర్థ్యాన్ని, ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడంతో పాటు యుద్ధ ప్రభావాన్ని అక్కడి ప్రజలకు తెలియజేయాలన్నది ఉక్రెయిన్ వ్యూహంగా కనిపిస్తోంది. రష్యా రోస్టోవ్, వొరోనెజ్ ప్రాంతాల నుంచి బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించడంతో పాటు రాత్రికి 167 దాడి డ్రోన్లను ఉపయోగించినట్లు ఉక్రెయిన్ వైమానిక దళం తెలిపింది. వీటిలో షహెద్ తరహా డ్రోన్లతో పాటు జెరాన్, డీకాయ్ డ్రోన్లు ఉన్నాయని పేర్కొంది. ఉక్రెయిన్ వైమానిక రక్షణ వ్యవస్థలు 128 డ్రోన్లను కూల్చివేయడం లేదా అడ్డుకోవడం జరిగిందని అధికారులు తెలిపారు.

## 11 రోజుల తర్వాత సజీవంగా మరో ఇద్దరు

నేపాల్‌ను అతలాకుతలం చేసిన ఆకస్మిక వరదలు, కొండచరియల విరిగిపడటంతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. విపత్తు సంభవించి 11 రోజులు గడిచినా, శిథిలాల కింద చిక్కుకున్న వారిని సజీవంగా బయటకు తీసేందుకు భద్రతా బలగాలు, అంతర్జాతీయ రెస్క్యూ బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఈ క్రమంలో శనివారం ఇద్దరిని సజీవంగా రక్షించడం ఆశలు రేకెత్తించింది. ఒక విదేశీయుడిని అపర్ త్రిశూలీ-1 జలవిద్యుత్ ప్రాజెక్టు సొరంగం నుంచి బయటకు తీసుకురాగా, మరో మహిళను నువాకోట్ జిల్లా బిదూర్‌లో కాపాడారు. మరోవైపు వరదల్లో ఇప్పటివరకూ మృతి చెందిన వారి సంఖ్య 1,344కు చేరింది. భోటేకోశీ వరదల ప్రభావంతో తీవ్రంగా దెబ్బతిన్న అపర్ త్రిశూలీ-1 ప్రాజెక్టు సొరంగంలో చిక్కుకున్న ఓ విదేశీయుడిని నేపాల్ సైన్యం సజీవంగా బయటకు తీసింది. రెస్క్యూ అనంతరం అతడిని హెలికాప్టర్ వద్దకు తరలించి వైద్య సిబ్బంది ప్రాథమిక పరీక్షలు నిర్వహించారు. అతడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ఇదే సమయంలో నువాకోట్ పట్టణంలో.., ధ్వంసమైన ఒక ఇంటి నుంచి చండికా శ్రేష్ఠ అనే 64ఏళ్ల వృద్ధురాలిని సహాయ సిబ్బంది ప్రాణాలతో బయటకు తీశారు. మెరుగైన వైద్యం కోసం ఆమెను హెలికాప్టర్‌లో కాఠ్‌మాండ్ తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అత్యంత దయనీయ స్థితిలో ఉన్న వృద్ధురాలిని దుప్పటిలో చుట్టి ఇంటి నుంచి బయటకు మోసుకెళ్తున్న దృశ్యాలను నేపాల్ సైన్యం సామాజిక మాధ్యమాల్లో పంచుకుంది. ఇప్పటికే శుక్రవారం త్రిశూలీ-3ఏ జలవిద్యుత్ ప్రాజెక్టు సొరంగం నుంచి ఇద్దరు నేపాలీలను సజీవంగా బయటకు వచ్చారు. వరదల్లో కొట్టుకుపోయిన మృతదేహాలు ఎక్కువగా నీటిలో ఎక్కువకాలం ఉండటం, బురద, శిథిలాల కింద చిక్కుకోవడంతో తీవ్రంగా దెబ్బతిన్నాయి. కొన్ని మృతదేహాలు పూర్తిగా లభించకపోవడంతో మృతుల గుర్తింపు అధికారులకు పెద్ద సవాలుగా మారింది. ఇప్పటివరకు అవసరమైన ప్రక్రియలు, డీఎన్ఏ నమూనాల సేకరణ పూర్తయ్యాక 1,030 మృతదేహాలను తాత్కాలికంగా ఖననం చేశారు. అయితే గుర్తింపు పూర్తైన 96 మృతదేహాలను మాత్రమే కుటుంబాలకు అప్పగించారు. మృతుల గుర్తింపులో డీఎన్ఏ పరీక్షలు కీలకంగా మారాయి. ఇందుకోసం మృతదేహాల నుంచి సేకరించిన నమూనాలను కుటుంబ సభ్యుల జీవ నమూనాలతో సరిపోల్చాల్సి ఉంటుంది. నువాకోట్‌లోని తాత్కాలిక ఫీల్డ్ ఆసుపత్రిలో డీఎన్ఏ నమూనాల సేకరణ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశారు. నేపాల్ సైన్యం సుమారు 20 హెలికాప్టర్లను సహాయక చర్యలకు వినియోగిస్తోంది. నువాకోట్, రసువా జిల్లాల్లో గాలింపు, రక్షణ, సహాయక సామగ్రి పంపిణీ నిరంతరం కొనసాగుతోంది. ప్రతికూల వాతావరణం, ప్రమాదకరమైన పర్వత ప్రాంతాలు, వరదలకు దెబ్బతిన్న హెలిప్యాడ్‌ల కొరత ఉన్నప్పటికీ హెలికాప్టర్లు సహాయక చర్యలు నిర్వహిస్తున్నాయి. నువాకోట్‌లో ఉప్పొంగిన టాడీ నదిపై తాత్కాలిక తాడు వంతెన నిర్మించేందుకు సైనిక ఇంజినీరింగ్ బృందాలు పనిచేస్తున్నాయి. రహదారి సంబంధాలు తెగిపోయిన ప్రాంతాలకు భూసంబంధిత రవాణాను పునరుద్ధరించడమే లక్ష్యంగా ఈ పనులు సాగుతున్నాయి. ఈ విపత్తులో ఇప్పటివరకు 1,344 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో దాదాపు 5 వేల మంది ఆచూకీ కోసం గాలింపు కొనసాగుతోంది. గల్లంతైన వారిలో కనీసం 589 మంది విదేశీయులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 13 వేల మందికి పైగా ప్రజలను రక్షించారు. నేపాల్‌లోని ఎనిమిది జిల్లాల్లో మృతదేహాలు లభ్యమయ్యాయి. చిత్వాన్‌లో అత్యధికంగా 360 మృతదేహాలు లభించగా, పశ్చిమ నావల్‌పరాసీలో 230, తూర్పు నావల్‌పరాసీలో 222 మృతదేహాలు వెలికితీశారు. మిగిలినవి నువాకోట్, రసువా, గోర్ఖా, ధాదింగ్, తనహూన్ జిల్లాల్లో లభించాయి.

## కేబినెట్ మార్పు చేర్పులకు కసరత్తు!?

తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తన పాలనలో అత్యంత కీలకమైన రాజకీయ ఘట్టానికి తెరలేపుతోంది. మంత్రివర్గంలో మార్పుచేర్పులు ,ఖాళీల భర్తీ ప్రక్రియను పూర్తి చేసేందుకు కాంగ్రెస్ అధిష్టానం నుంచి తుది అనుమతి లభించినట్లు తెలుస్తోంది. అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ముగియగానే ఈ విస్తరణ ప్రక్రియను పూర్తి చేయాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ఈ పరిణామం కేవలం పదవుల పెంపకానికే పరిమితం కాకుండా, పార్టీపై , పాలనపై సీఎం తన పట్టును మరింత బిగించే ప్రక్రియగా కనిపిస్తోంది. ప్రస్తుతం తెలంగాణ కేబినెట్‌లో సాంకేతికంగా ఖాళీలు ఏర్పడగా, కొండా సురేఖ బర్తరఫ్‌తో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ప్రాతినిధ్యంతో పాటు బీసీ మహిళా స్థానం ఖాళీ అయింది. అంటే ప్రస్తుతం మూడు ఖాళీలు ఉన్నాయి. దీంతో పాటు చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఉమ్మడి నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ప్రాతినిధ్యాన్ని కల్పించడం సీఎం రేవంత్ ముందున్న ప్రధాన లక్ష్యం. మూడేసి ఖాళీలను భర్తీ చేయడంతో పాటు, పనితీరు సరిగ్గా లేని కొంతమంది మంత్రుల శాఖలను మార్చడం లేదా వారి స్థానంలో నూతన ముఖాలకు అవకాశం కల్పించేందుకు విస్తృత స్థాయిలో ప్రణాళిక సిద్ధమైంది. కొండా సురేఖను తప్పించిన వెంటనే, నష్ట నివారణ చర్యల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ముగ్గురు కీలక బీసీ మహిళా నేతలకు ఉన్నతమైన నామినేటెడ్ పదవులను కట్టబెట్టడం ద్వారా తన సామాజిక వ్యూహాన్ని చాటుకున్నారు. కేబినెట్ హోదా కలిగిన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షురాలిగా గద్వాల విజయలక్ష్మి , మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద , కుడా ఛైర్‌పర్సన్‌గా గుండు సుధారాణి లను నియమించడం ద్వారా బీసీ సామాజిక వర్గాలకు పెద్దపీట వేశామనే సంకేతాన్ని పంపించారు. ఇదే సూత్రాన్ని రాబోయే కేబినెట్ భర్తీలోనూ పాటిస్తూ ఒక బీసీ మహిళకు మంత్రిపీఠం దక్కేలా రేవంత్ ప్రణాళికలు రచిస్తున్నారు. మరోవైపు, పాత కాంగ్రెస్ నేతలు , కొత్తగా పార్టీలోకి వచ్చిన నేతల మధ్య సమన్వయం పాటించడం ఈ కేబినెట్ విస్తరణలో రేవంత్ రెడ్డికి ఎదురుకానున్న పెద్ద పరీక్ష. పార్టీ కోసం మొదటి నుంచీ కష్టపడిన సీనియర్ ఎమ్మెల్యేలు మంత్రి పదవుల కోసం తీవ్రస్థాయిలో ఒత్తిడి తెస్తున్నారు. అధిష్టానంతో ఉన్న సత్సంబంధాలను ఉపయోగిస్తూ దిల్లీ స్థాయిలో పావులు కదుపుతున్నారు. అయితే, మంత్రివర్గంలో కేవలం రాజకీయ సమీకరణాలే కాకుండా, రాబోయే స్థానిక సంస్థలు మరియు మున్సిపల్ ఎన్నికల్లో పార్టీకి ఉపయోగపడే డైనమిక్ నాయకులకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ విస్తరణ ద్వారా రేవంత్ రెడ్డి కేవలం ఖాళీలను పూరించడమే కాకుండా, పనితీరు సరిగ్గా లేని మంత్రులకు హెచ్చరిక పంపేలా పెర్ఫార్మెన్స్ బేస్డ్ ప్రక్షాళన చేయనున్నారు.

## ఉద్యోగులకు చంద్రబాబు తీపి కబురు..

నిర్ణయించారు.సరెండర్ లీవులు: 2022 సంవత్సరానికి సంబంధించిన సరెండర్ లీవుల మొత్తాన్ని వచ్చే సంక్రాంతి నాటికి ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయడానికి అంగీకరించారు.పోలీసులకు అదనపు లీవ్: పోలీసు సిబ్బందికి ఒక అదనపు సరెండర్ లీవ్‌ను ఈ దసరా పండుగకు చెల్లించాలని నిర్ణయం తీసుకున్నారు.అదనపు పెన్షన్: అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్‌ను 2027 జనవరి నుంచి అమలు చేయనున్నారు. దీని ప్రకారం, 70 ఏళ్లు దాటిన వారికి 10 శాతం, 75 ఏళ్లు దాటిన వారికి 15 శాతం అదనపు పెన్షన్ లభిస్తుంది.ఉద్యోగుల ఆరోగ్య పథకం (జుూ): ఈహెచ్ఎస్‌ను మరింత పటిష్ఠం చేయాలని, వచ్చే నెల నుంచే ప్రతినెలా బిల్లుల చెల్లింపులను ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్‌కు ప్రభుత్వం నేరుగా చెల్లించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ఉద్యోగ సంఘాల నేతలు తమ సమస్యలను సీఎం దృష్టికి తీసుకురాగా, ఆయన సానుకూలంగా స్పందించారు. ఉద్యోగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. ఈ మేరకు తీసుకున్న నిర్ణయాలను ముఖ్యమంత్రి కార్యాలయం సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించింది. దీంతో ప్రభుత్వ ఉద్యోగుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## ఎస్సీ, ఎస్టీల రక్షణకు పటిష్ఠ వ్యవస్థ..

సమీక్ష నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం అమలును పటిష్ఠంగా పర్యవేక్షించేందుకు రూపొందించిన నాలుగంచెల కార్యాచరణ ప్రణాళికపై అధికారులు ఈ సమావేశంలో ముఖ్యమంత్రికి వివరించారు. అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో శనివారం ఈ సమావేశం జరిగింది.ఎస్సీ, ఎస్టీ వర్గాల రక్షణ, సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ఈ కార్యాచరణను రూపొందించినట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రస్థాయిలో ప్రత్యేకంగా 'ఎస్సీ, ఎస్టీ ప్రొటెక్షన్ సెల్' ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. దీనితో పాటు రాష్ట్ర, జిల్లా, డివిజన్ స్థాయిల్లో విజిలెన్స్ కమిటీలను ఏర్పాటు చేసి, చట్టం అమలు తీరును నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు.2026 సంవత్సరంలో ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద 810 కేసులు నమోదు కాగా, వాటన్నింటినీ పరిష్కరించినట్లు అధికారులు సమావేశంలో వెల్లడించారు. ఈ కేసుల విచారణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 14 ప్రత్యేక సెషన్స్ కోర్టులు, ఒక ప్రత్యేక కోర్టు పనిచేస్తున్నాయని తెలిపారు. 2023 నుంచి 2026 ఆగస్టు వరకు 1,478 కేసుల్లో బాధితులకు రూ. 15.43 కోట్ల పరిహారాన్ని అందించినట్లు వివరించారు. ఈ ఉన్నతస్థాయి సమావేశంలో మంత్రులు డీబీవీ స్వామి, వి. అనిత, జి. సంధ్యారాణి, ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల ఎంపీలు కృష్ణప్రసాద్, దగ్గుమళ్ల ప్రసాద్, పలువురు ఎమ్మెల్యేలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. హోంశాఖ కార్యదర్శి కుమార్ విశ్వజీత్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యనార్, న్యాయశాఖ అధికారులు హాజరయ్యారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల కోసం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల పర్యవేక్షణను మరింత బలోపేతం చేయడంపై కూడా సమావేశంలో చర్చించారు.

## గ్లోబల్ లీడర్లలో మోదీ అత్యంత స్ఫూర్తిదాయకం

స్ఫూర్తిదాయకమైన, తెలివైన నేతల్లో మోదీ అగ్రగామి అని అభివర్ణించిన ఆయన... మోదీతో భేటీ కావడం తనకు లభించిన గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచంలోని పలువురు అగ్రనేతల ప్రసంగాలు విన్నప్పుడు ఆందోళన, అభద్రతా భావం కలుగుతాయని... కానీ ప్రధాని మోదీ మాట్లాడితే ఆయన చెప్పిన దార్శనికతను అనుసరించాలనే నమ్మకం, స్ఫూర్తి కలుగుతాయని వ్యాఖ్యానించారు. విశ్వవేదికపై భారత్ పాత్ర అత్యంత కీలకంగా మారిందని కొనియాడిన బెల్జియం ప్రధాని... ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా, వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను బెల్జియం ఒక విశ్వసనీయ భాగస్వామిగా చూస్తోందని పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య దౌత్య, ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలను సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఇదే సమయంలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలు, టారిఫ్‌లపై ఆయన పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఏ క్షణాన ఏ నిర్ణయం తీసుకుంటారో తెలియని అస్థిరత వల్ల ప్రపంచ వాణిజ్యమే ప్రమాదంలో పడుతుందని... స్వేచ్ఛా వాణిజ్యం, బలమైన ద్వైపాక్షిక భాగస్వామ్యాల ద్వారానే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

## ఇచ్ఛాపురం ఇక 'గేట్‌వే ఆఫ్ ఏపీ'..

ఆంధ్రప్రదేశ్ ప్రవేశ ద్వారంగా (గేట్‌వే ఆఫ్ ఆంధ్రప్రదేశ్) పేరొందిన శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం ప్రాంతాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై మాట్లాడుతూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.సమీపంలోని ములపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు నిర్మాణం వేగంగా సాగుతున్న నేపథ్యంలో, దానికి అనుబంధంగా ఇచ్ఛాపురం ప్రాంతంలో పారిశ్రామిక ప్రగతికి బాటలు వేస్తామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. పోర్టు ఆధారిత పరిశ్రమలను ఈ ప్రాంతానికి తీసుకురావడం ద్వారా స్థానిక యువతకు విస్తృత స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆయన వివరించారు.ఇప్పటికే ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల పరిధిలో పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని మంత్రి గుర్తుచేశారు. ప్రధానంగా రహదారుల నిర్మాణం, రైల్వే ఓవర్ బ్రిడ్జిల (ఆర్ఓబీ) ఏర్పాటు, ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ ఆధునికీకరణ వంటి ప్రాజెక్టులను వేగవంతం చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మూలపేట పోర్టు, అనుబంధ పరిశ్రమలు, ఆధునిక రవాణా సౌకర్యాలతో ఉత్తరాంధ్ర సరిహద్దు ప్రాంతాన్ని రాష్ట్రానికే తలమానికంగా, ఒక ముఖ్యమైన వాణిజ్య, పారిశ్రామిక కేంద్రంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## విజయవాడలో అట్టహాసంగా గురుపూజోత్సవం..

సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఆసక్తిగా తిలకించి, పలు సూచనలు చేశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ విద్యా విభాగాల్లో విశిష్ట సేవలు అందించిన 175 మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా సత్కరించారు. పాఠశాల విద్య నుంచి 79 మంది, ఇంటర్మీడియట్ నుంచి 24, సాంకేతిక విద్య నుంచి 14, విశ్వవిద్యాలయాల నుంచి 35 మంది, కళాశాల విద్య నుంచి 17 మంది, ఇంజనీరింగ్, ఫార్మసీ విభాగాల నుంచి ఆరుగురికి ఈ పురస్కారాలు దక్కాయి. అవార్డు గ్రహీతలను శాలువాతో సత్కరించి, ప్రశంసాపత్రం, మెడల్, జ్ఞాపికతో పాటు రూ.20 వేల నగదు బహుమతిని సీఎం, మంత్రి అందజేశారు. వేడుకలో భాగంగా ఇద్దరు ఉపాధ్యాయులకు అరుదైన గౌరవం లభించింది. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన టీచర్ రమ్యసుధ, కడప జిల్లాకు చెందిన స్కిల్ హబ్ కోఆర్డినేటర్ కె. వెంకట్రావులను ముఖ్యమంత్రి చంద్రబాబు తన పక్కనే వేదికపై కూర్చోబెట్టి సమున్నతంగా గౌరవించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## 4 రాష్ట్రాల్లో జనగణన ఈ డిసెంబర్ 1 నుంచే షురూ!

కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది ఉత్తరాఖండ్, పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్, గోవాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉండగా, ఈ రాష్ట్రాల్లో జనగణన ప్రక్రియను కాస్త ముందుగానే నిర్వహించాలని నిర్ణయించింది. దీనికి సంబంధించి తాజాగా షెడ్యూల్ విడుదల చేసింది. ఈ ఏడాది డిసెంబర్ 1న జనాభా లెక్కల ప్రక్రియ ప్రారంభం కానుండగా, ఇది వచ్చే ఏడాది అంటే 2027 జనవరి 4 వరకు కొనసాగుతుంది. ఈ జనాభా గణనకు సంబంధించిన వివరాల్ని భారత రిజిస్ట్రార్ జనరల్ (=+× - రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా), సెన్సస్ కమిషనర్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ తాజాగా విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అయితే ఈ 4 రాష్ట్రాల్లోని ప్రజలు ముందుగానే వారి వివరాల్ని నమోదు చేసుకునేందుకు స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) సౌకర్యాన్ని కల్పించనున్నట్లు స్పష్టం చేశారు.

## కడపలో పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన రెడ్డప్ప శ్రీనివాస్ రెడ్డి.



**నంది ప్రతినిధి, సెప్టెంబర్ 5 కడప జిల్లా.** కడప నగరంలో జరిగిన పలు శుభకార్యాలకు టిడిపి జోనల్ కోఆర్డినేటర్ రెడ్డప్ప శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. వివాహ వేడుకల్లో పాల్గొన్న ఆయన నూతన వధూవరులకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ భగవంతుని ఆశీస్సులతో నూతన దంపతులు అన్యోన్యంగా, ఆయురారోగ్యాలు మరియు సకల సంతోషాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కాసేపు ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు

## బీఈడీ కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి



**కడప నంది పత్రిక ప్రతినిధి సెప్టెంబర్ 05** కడప: జిల్లాలో అనుమతులు, గుర్తింపు, కనీస మౌలిక వసతులు లేకుండా బీఈడీ అడ్మిషన్లు నిర్వహిస్తున్న కళాశాలలపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి కడప జిల్లా అధ్యక్షుడు సిహెచ్. నర్సింహులు డిమాండ్ చేశారు. కళాశాలలకు భవనాలు, తరగతి గదులు, గ్రంథాలయం, ప్రయోగశాలలు, అర్హత కలిగిన అధ్యాపకులు ఉన్నారా అనే అంశాలను అధికారులు తనిఖీ చేయాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న కళాశాలల అడ్మిషన్లు నిలిపివేసి, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని నర్సింహులు సూచించారు.

## ఎల్నినో ప్రభావంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

### కరువు పరిస్థితుల్లో బోర్లు, ఫిల్టర్ పాయింట్లపై ఆధారపడి సాగు చేస్తున్న రైతులకు ప్రత్యేక సహాయం అందించాలి.

### ఎన్.డి. విజయజ్యోతి - జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, వైఎస్సార్ కడప జిల్లా



కడప జిల్లా వ్యాప్తంగా ఎల్నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, సాగునీటి కొరత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వైఎస్సార్ కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి అన్నారు. ఎల్నినో ప్రభావంతో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. వై.ఎస్.ఆర్. కడప జిల్లాలో సాధారణంగా సుమారు 76,496 హెక్టార్లలో వివిధ పంటలు సాగు చేయాల్సి ఉండగా, ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ఎల్నినో ప్రభావం, నీటి కొరత కారణంగా కేవలం 5,546 హెక్టార్లలో మాత్రమే పంటలు సాగు చేస్తున్న పరిస్థితి నెలకొంది. ఇందులో వరి సాగు విస్తీర్ణం సుమారు 33,078 హెక్టార్లుగా ఉందని తెలిపారు. జిల్లాలోని రిజర్వాయర్ల మొత్తం నీటి నిల్వ సామర్థ్యం సుమారు 83 టీఎంసీలు కాగా, ప్రస్తుతం సుమారు 40 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉంది. పెన్నా, కుందు, పాపాఘ్ని, చిత్రావతి, సాగిలేరు, చెయ్యేరు తదితర నదులు, వాగుల్లో తగినంత నీటి ప్రవాహం లేకపోవడంతో సాగునీటి పరిస్థితి ఆందోళనకరంగా మారిందని విజయజ్యోతి పేర్కొన్నారు. సాగునీటి వనరులు అందుబాటులో లేకపోవడంతో రైతులు బోర్లు, ఫిల్టర్ పాయింట్లు, ఇతర భూగర్భ జల వనరులపై ఆధారపడి పంటలు సాగు చేయాల్సి వస్తోందన్నారు. ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన రైతులకు పంటలు చేతికి రాకపోతే వారు తీవ్ర ఆర్థిక నష్టాల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జిల్లాలో పంటల నష్టంపై సమగ్ర సర్వే నిర్వహించి, ఎల్నినో మరియు వర్షాభావ ప్రభావిత రైతులను గుర్తించి తగిన పంట నష్టపరిహారం, ఇన్పుట్ సబ్సిడీ, సాగునీటి సహాయం అందించాలని ఆమె డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, విద్యుత్ సరఫరా, బోర్లకు సంబంధించిన సహాయం అందించడంతో పాటు, రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న నీటిని శాస్త్రీయంగా ప్రణాళిక చేసి సాగుకు వినియోగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ఓటు హక్కు కలిగి ఉండడం మన హక్కు

### - ఎంపీడీఓ మేరి, తహాసీల్దార్ ఉమారాణి



**కొత్తపల్లి - నంది పత్రిక :** 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు ఓటు హక్కుకలిగి ఉండడం హక్కుఅని ఎంపీడీఓ మేరి, తహాసీల్దార్ ఉమారాణిలు సూచించారు. శనివారం మండ లంలోని గుమ్మడాపురం, వీరాపు రం గ్రామాలలో ఎంపీడీఓ, కొత్తపల్లి, గోకవరం గ్రామాలలో తహాసీల్దార్, గువ్వలకుంట్ల గ్రామంలో డీప్యూటీ ఎంపీడీఓ కె.పీ.ఆర్ శర్మలు ఎస్సీ ఎస్టీ బీసీ ఓటరు జాబిత పై గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాల వయస్సు పైబడిన వారందరు ఓటుహక్కు కలిగి ఉండాలన్నారు. మండలంలో మొత్తం 21520 మంది ఎస్సీ ఎస్టీ ఓటర్లు ఉన్నారన్నారు. వీటి సమాచారం మొత్తం సచివాలయాల్లో ప్రదర్శించడం జరిగిందన్నారు. ఏమైన తప్పులు ఉంటే ఓటర్లు ఇప్పుడే సరిచేసుకోవాలని సూచించారు.



## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి: ఆర్ఎస్ఎఫ్

### గత రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలం

### ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సి వంశీ



గత రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సి వంశీ డిమాండ్ చేశారు ఆర్ఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సి వంశీ మాట్లాడుతూ, సుమారు రూ.7 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఫీజులు చెల్లించలేదనే కారణంతో విద్యార్థులకు హాల్‌టికెట్లు, సర్టిఫికెట్లు ఇవ్వబోమంటూ ఒత్తిడి చేయడం సరికాదన్నారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అనేక సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. అనేక హాస్టళ్లకు సొంత భవనాలు లేకపోవడంతో పాటు, కనీస వసతులు, కుక్‌లు, కమాటీలు, వాచ్‌మెన్‌లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలను వెంటనే పెంచాలని, 89 నెలలుగా పెండింగ్‌లో ఉన్న హాస్టల్ బిల్లులను విడుదల చేసి విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో =ాఖీ నగర నాయకులు హిమల్,అర్జున్,రిషి,శ్యామ్ చరణ్, థౌహీద్, సోఫియాన్ తదితరులు పాల్గొన్నారు.

## కడపలో ఆపరేషన్ మొబీ ట్రాక్ సరికొత్త రికార్డు



**కడప నంది పత్రిక ప్రతినిధి సెప్టెంబర్ 05** కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ మీడియా సమావేశంలో ఆపరేషన్ మొబీ ట్రాక్ వివరాలను వెల్లడించారు. కేవలం 60 రోజుల్లో 531 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి, వాటి విలువ రూ.1.06 కోట్లుగా ఉన్నట్లు తెలిపారు. రికవరీ చేసిన ఫోన్లను బాధితులకు పోలీసులు అప్పగించారు.ఆపరేషన్ మొబీ ట్రాక్ ద్వారా ఇప్పటివరకు 7,018 మొబైల్ ఫోన్లు రికవరీ చేయగా, వాటి మొత్తం విలువ రూ.13.73 కోట్లుగా ఉందన్నారు. 10 దశల్లో మొబైల్ రికవరీ చేపడుతూ జజు×=, ×వీజు×, నెట్‌వర్క్ ట్రాకింగ్ వంటి సాంకేతిక విధానాలను వినియోగిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.సైబర్ క్రైమ్ పోలీసుల సాంకేతిక నైపుణ్యానికి ఈ విజయాలు నిదర్శనమని పేర్కొంటూ, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ ఏ. మధు మల్లేశ్వర రెడ్డిని అభినందించారు. మొబైల్ రికవరీలో కీలకంగా పనిచేసిన పోలీసు సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సిమ్ కార్డుతో పాటు బ్యాంక్ ఖాతాలను బ్లాక్ చేయాలని, నంబర్‌తో ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం




**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 05 . (నంది పత్రిక ):** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నంద్యాల శాఖ ఆధ్వర్యంలో , శ్రీ గురు రాజా బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ చైర్మన్ దస్తగిరి రెడ్డి కి మరియు రామకృష్ణ విద్య సంస్థల చైర్మన్ రామకృష్ణ ని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి, తాంబూలం అందజేసి, వారి ఆశీస్సులు తీసుకొని, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా కన్వీనర్ లక్ష్మీ నరసింహ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకమైనదని, క్రమశిక్షణ సహితమైన సమాజాన్ని సృష్టించగలిగిన వ్యక్తి కేవలం ఉపాధ్యాయుడు అని, విద్యార్థులలో ఉన్నటువంటి ప్రతిభను గుర్తించి వారిని ఉన్నత స్థాయికి చేరే విధంగా ఉపాధ్యాయులు ప్రతినిత్యం పాటుపడుతూ ఉంటారని, అలాంటి ఉపాధ్యాయులకు అందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నంద్యాల భాగ్ కన్వీనర్ మనేష్ నాయుడు, నగర జాయింట్ సెక్రెటరీ సాయి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రాంతినగర్ లో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 05 . (నంది పత్రిక ):** నంద్యాల పట్టణం, క్రాంతినగర్ లో వెలసిన శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం నందు గత ఐదురోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిశాయి. ప్రముఖ వ్యాఖ్యాత ఉపన్యాసకులు డాక్టర్ దీవి హయగ్రీవాచార్యులుచే శ్రీమద్రామాయణం, మహాభారతం, భాగవతాలపై ధార్మిక ప్రవచనాలు, ప్రతిరోజు బాలనాగిరెడ్డి బృందంచే భజనలు, ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక అర్చకులు వై. సి.సంగీత్ కుమార్ భక్తులందరితో సామూహిక కుంకుమార్చనలు, గోమాతకు పూజలు చేయించారు. ధార్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలనుకున్నవారికి తి.తి.దే. సహకరిస్తుందని తి.తి.దే. హిందూ ధర్మప్రచారపరిషత్ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.వెంకటేశ్వర రెడ్డి, మిట్టా వెంకటేశ్వరరెడ్డి, శివారెడ్డి, అంగడి సుబ్బారెడ్డి, జి. చెన్నారెడ్డి, జి. చెన్నారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, లక్ష్మి, స్వప్న, కృష్ణకుమారి, పక్కీరమ్మా, ప్రమీల, రమాదేవి, కుమారి, తులశమ్మతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## గుల్లదుర్తి, ఉమ్మడి వార్ల కళ్యాణ వేడుకల్లో రెడ్యం



**కడప నంది పత్రిక ప్రతినిధి సెప్టెంబర్ 5:** జమ్మలమడుగు మండలం కన్యతీర్థం పుణ్యక్షేత్రంలో ఎర్రగుంట్లకు చెందిన గుల్లదుర్తి విజయభాస్కర్ రెడ్డి ద్వితీయ కుమారుడు శ్రీహరి రెడ్డి, బి.కోడూరు మండలం ఐత్రంపేట గ్రామానికి చెందిన ఉమ్మడి సూర్యనారాయణ రెడ్డి ప్రథమ కుమార్తె సుప్రియల వివాహ వేడుక శనివారం ఘనంగా జరిగింది. ఈ కళ్యాణ వేడుకలకు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నూతన దంపతులు కలకాలం సుఖసంతోషాలతో, చూడముచ్చటైన జంటగా జీవించాలని ఆకాంక్షించారు.

## నంది పత్రిక కు స్పందించిన అధికారులు

## అంజుమన్ వీధిలో ప్రమాదకర చెట్టు కొమ్మ తొలగింపు

### మా వార్తతో కదిలిన అధికారులు.. ఊపిరిపీల్చుకున్న స్థానికులు




నంది
ఒకరిపై ఒకరు.. బాధ్యత ఎవరిది?

**నంద్యాల సెప్టెంబర్ 5 వ్యవసాయ విలేఖరి:** నంద్యాల పట్టణంలోని అంజుమన్ వీధిలో విద్యుత్ సర్వీస్ వైర్లకు సమీపంలో ప్రమాదకరంగా వేలాడుతున్న చెట్టు కొమ్మపై నంది పత్రికలో ప్రచురించిన వార్తకు అధికారులు స్పందించారు. కొమ్మ ఎప్పుడు విరిగి విద్యుత్ వైర్లపై పడుతుందో, ప్రజలకు ప్రమాదం జరిగే అవకాశం ఉందంటూ నంది పత్రికలో కథనం ప్రచురించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న చెట్టు కొమ్మను తొలగించారు. కొమ్మ తొలగించడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ప్రజల సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన నంది పత్రిక కథనంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.మా కలం.. సామాన్యుడి బలం ప్రజా సమస్యలపై నంది పత్రిక నిరంతర పోరాటం.

## డాక్టర్.సర్వే పల్లి రాధాకృష్ణన్ 138 వ జయంతి.

### ఉత్తమ ఉపాధ్యాయుడుకు సన్మానం.

### బేతంచెర్ల లయన్స్ క్లబ్ సభ్యులు



**బేతంచెర్ల సెప్టెంబర్ 5 (నందిపత్రిక ).** లయన్స్ క్లబ్ ఆఫ్ బేతంచెర్ల 05-09-2026 శనివారం నాడు ఉపాధ్యాయ దినోత్సవము,డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 138వ జయంతి సందర్భంగా, బేతంచెర్ల మండలం రహిమాన్ పురం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు పెరుమాళ్ల రామాంజనేయులుని ఉత్తమ ఉపాధ్యాయునిగా లయన్స్ క్లబ్ సభ్యులు సన్మానించారు .ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సురా మధు సుధాకర్ రెడ్డి, కుప్ప శ్రీనివాసులు, కమతం మనోహర్ రెడ్డి,బోడ రమేష్,నాగ మోహన్ రెడ్డి, మధనగోపాల్,రాజు పాల్గొన్నారు.అలాగే బేతంచెర్ల పట్టణం లోని భాగ్యోదయ హై స్కూల్ నందు, ప్రముఖ న్యాయవాది నందిపల్లె నారాయణ మరియు భాగ్యోదయ హై స్కూల్ విద్యార్థులతో కలిసి, డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ చిత్ర ఫటానికి పూల మాల వేసి ఆయన సేవలను కొని యాడారు గురు పూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వంచారు.

## షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో రాధాకృష్ణన్ జయంతి వేడుకలు



**కడప నంది పత్రిక ప్రతినిధి సెప్టెంబర్ 5** మండల కేంద్రమైన ఖాజీపేట బస్టాండులో సూక్ష్మ నిర్మాణాల కళాకారుడు, కవి షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయుడిగా, తత్వశాస్త్ర ఆచార్యుడిగా, ఆంధ్ర విశ్వవిద్యాలయం, బనారస్ విశ్వవిద్యాలయాల ఉపకులపతిగా ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. భారత తొలి ఉపరాష్ట్రపతిగా, రెండో రాష్ట్రపతిగా దేశానికి సేవలందించిన రాధాకృష్ణన్‌కు 1954లో భారతరత్న పురస్కారం లభించిందని తెలిపారు. విద్యారంగానికి ఆయన చేసిన సేవలకు గుర్తుగా సెప్టెంబర్ 5న జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రచయిత షేక్ ఇంతియాజుద్దీన్, బి. ప్రకాష్, ఈ. మహమ్మద్ హుస్సేన్, బొమ్మలయ్య పాల్గొన్నారు.

# బండి ఆత్మకూరులో నూతన భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బుడ్డా







**బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 5 :** శ్రీశైలం నియోజకవర్గం లో కోట్ల రూపాయలతో నిర్మించిన నూతన భవనాలను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. బండి ఆత్మకూరు కస్తూరిబా జూనియర్ కళాశాలలో ఒక కోటి 63 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, రాధాకృష్ణన్ చేసిన సేవలను కొనియాడారు. కస్తూరిబా జూనియర్ కళాశాలలో నూతన భవనాల ఏర్పాటు వల్ల విద్యార్థినులకు మంచి వసతులు ఏర్పడ్డాయని, విద్యార్థినిలు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి బండి ఆత్మకూరు వచ్చిన సందర్భంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యూనిట్ జాకీర్ ఖాన్, బూత్ కన్వీనర్ అంజద్ ఖాన్, మహ్మద్, తాసిల్దార్ పద్మావతమ్మ, ఎంపీడీవో గాయత్రి, ట్రాన్స్కో ఏ ఈ కంబగిరి, కస్తూరిబా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అనురాధతోపాటు వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**గోకులం షెడ్డుకు భూమి పూజ**

బండి ఆత్మకూరులో గోకులం షెడ్డు నిర్మాణానికి గాను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. పల్లె పండుగ 3.0 ద్వారా మంజూరు అయిన మినీ గోకులం షెడ్డు కు ఎమ్మెల్యే పూజలు నిర్వహించి చెడు నిర్మాణానికి గాను భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విబిజి రాంజీ ఏపీవో డాక్టర్ వసుధారెడ్డి, తాసిల్దార్ పద్మావతమ్మ, ఎంపీడీవో గాయత్రి, వి బి జి రాంజీ సిబ్బంది పాల్గొన్నారు.

**ఆత్మకూరులో** : ఆత్మకూరులో కోటీ 60 లక్షల రూపాయలతో కస్తూరిబా జూనియర్ కళాశాలలో నిర్మించిన నూతన భవనాలను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులను దేశాన్ని ఉద్ధరించే..

## మహోన్నత మూర్తులుగా తీర్చేది గురువులే..!!






### జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధీమీనా జిల్లాలో అత్యుత్తమ సేవలందించిన 30 మంది గురువులకు ఉత్తమ పురస్కారాల ప్రదానోత్సవం

**కడప బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 5: నంది పత్రిక** విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడమే కాకుండా.. దేశాన్ని ఉద్ధరించే మహోన్నత మూర్తులుగా.. తీర్చే నేర్పరితనం, గొప్పతనం ఒక్క గురువులకే సాధ్యం అని.. జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధీమీనా అభివర్ణించారు. శనివారం ఉదయం కలెక్టరేట్ లోని సభాభవన్ లో జరిగిన గురుపూజోత్సవం - 2026 వేడుకల్లో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధీమీనా తోపాటు.. డిఆర్వో మల్లికార్జునుడు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానుప్రకాశ్, జిల్లా విద్యాశాఖాధికారి డా. శంశుద్దీన్, సమగ్రశిక్ష అభియాన్ ఏపిసి అనురాధ గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా జ్యోతిని వెలిగించి సభను ప్రారంభించిన ముఖ్య అతిథులు డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు.అనంతరం జేసీ డా. నిధీమీనా మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన డా. సర్వేపల్లి రాధాకృష్ణన్.. ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలందించారని.. విద్యా వ్యాప్తికి, విజ్ఞానానికి అత్యంత ప్రాధాన్యతను.. ఆదరణను అందించిన మహోన్నత మూర్తి జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా.. ప్రభుత్వం నిర్వహించడం గర్వించదగ్గ విషయం అన్నారు. చదువుకున్న ప్రతి ఒక్కరూ.. తమకు విద్యను, జ్ఞానాన్ని ప్రసాదించిన గురువులను ఎప్పటికీ మరిచిపోరాదని, మంచిని బోధించి విద్యాబుద్ధులు నేర్పించిన గురువులు దైవంతో సమానం అన్నారు. జన్మను ఇచ్చేది తల్లిదండ్రులయితే.. వారిని ప్రయోజకులుగా తీర్చి దిద్దేది గురువులు అన్నారు. గురువులు దైవంతో సమానం అన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి గురువు కూడా ఒకప్పుడు విద్యార్థే.. అని, ఇక్కడ ఉన్న వారందరూ గురువుల వద్ద అభ్యసనం చేసి వచ్చి.. ఈ స్థాయికి చేరినవారే అని గుర్తు చేశారు. గురువులు లేనిదే విద్య, విజ్ఞానం, అభివృద్ధి, గమ్యం లేదని.. విద్యార్థుల గమ్యాన్ని నిర్దేశించేది గురువులేనని.. అటువంటి గురువులకు ఈ సమాజంలో ఎప్పటికీ ప్రత్యేక స్థానం ఉందని జేసీ తెలిపారు. డిఆర్వో మల్లికార్జునుడు మాట్లాడుతూ... చిన్న వయసు నుండే ప్రతి బిడ్డ మీ వద్ద చదువుకుంటారని మీరు చెప్పే చదువులే వాళ్లకు దిశా నిర్దేశం అవుతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేడు పేదలకు కార్పొరేట్ స్థాయి విద్య అందించాలనే ఉద్దేశంతో విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి.. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పిస్తున్నారన్నారు. ఏ పేద విద్యార్థి చదువుకు దూరం కాకూడదని విద్యా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని.. ప్రభుత్వం చేస్తున్న కృషికి.. ప్రతి ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. నేటి సమాజంలో ఉన్నత స్థాయిలో చదువులకు, ఉద్యోగాలకు విదేశాలకు వెళ్లాలన్నా ప్రాంతీయ భాష, మాతృభాషతో పాటు ఆంగ్ల మాధ్యమంపై, నైపుణ్య విలువలు, సాంకేతికతను కూడా తప్పనిసరిగా అలవర్చుకోవాలి కోరారు. సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా విద్యార్థి ఓటమి సమయంలో ధైర్యం చెప్పి, సరైన మార్గాన్ని చూపించి ముందుకు నడిపించేది గురువు మాత్రమే. సాంకేతికత సమాచారాన్ని అందించగలదు కానీ విద్యార్థిలో ఆత్మవిశ్వాసాన్ని నింపేది ఉపాధ్యాయుడే అన్నారు.

గ్రంథాలయ చైర్మన్ భానుప్రకాశ్ మాట్లాడుతూ... సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా విద్యార్థికి సరైన దిశానిర్దేశం చేసి, ఓటమి సమయంలో ధైర్యం చెప్పి ముందుకు నడిపించేది గురువు మాత్రమే. సాంకేతికత సమాచారాన్ని అందించగలదు కానీ విద్యార్థిలో ఆత్మవిశ్వాసాన్ని నింపి, సమస్యలను అధిగమించే మార్గాన్ని చూపించేది ఉపాధ్యాయుడే అన్నారు. తరగతి గదిలో విద్యార్థుల సామాజిక, ఆర్థిక నేపథ్యాలు వేర్వేరుగా ఉన్నప్పటికీ ఉపాధ్యాయుడు ఎలాంటి భేదభావాలకు తావివ్వకుండా అందరినీ సమానంగా తీర్చిదిద్దుతాడు. తన విద్యార్థుల్లో ఒకరు వైద్యుడు, మరొకరు శాస్త్రవేత్త, ఇంకొకరు ఉన్నతాధికారి కావాలనే ఆశయంతో వారికి విద్యాబోధన చేస్తాడన్నారు. విద్యార్థి సాధించే ప్రతి విజయాన్ని గురువు తన విజయంగా భావిస్తాడు. విద్యార్థి భవిష్యత్తుకు బలమైన పునాది వేసే నిస్వార్థ సేవకుడు ఉపాధ్యాయుడు. భవిష్యత్తులో ఏ స్థాయికి ఎదిగినా తమ గురువుల ఆశీస్సులు, మార్గదర్శకత్వాన్ని విద్యార్థులు ఎప్పటికీ మరువకూడదు. అదేవిధంగా దేశ ప్రగతిలో వ్యవసాయ రంగం, రైతుల పాత్రను కూడా విస్మరించరాదు. వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేస్తే దేశ ప్రగతిపై ప్రభావం పడుతుంది. రైతులు, ఉపాధ్యాయులు దేశ నిర్మాణంలో కీలకమైన శక్తులని ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి డా. శంశుద్దీన్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరి జీవితంలో మొదటి గురువు తల్లే. తల్లి ఒడిలోనే మనిషి తొలి మాట, తొలి అడుగు, మంచిచెడుల మధ్య తేడాను నేర్చుకుంటాడు. ఆ తర్వాత విద్యార్థి జీవితానికి సరైన దిశానిర్దేశం చేసి, భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయుడన్నారు. సాంకేతికత సమాచారాన్ని అందించగలదు కానీ విద్యార్థి ఓటమి సమయంలో ధైర్యం చెప్పి, "నేనున్నాను" అంటూ ముందుకు నడిపించేది గురువు మాత్రమే. విద్యార్థి సాధించే ప్రతి విజయాన్ని తన విజయంగా భావించే నిస్వార్థ వ్యక్తి ఉపాధ్యాయుదేనన్నారు. అందుకే జీవితంలో తొలి గురువైన తల్లిని, మన భవిష్యత్తుకు బాటలు వేసిన ఉపాధ్యాయులను ఎప్పటికీ గౌరవించాలని కోరారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులు అందరికీ పూజనీయులే అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా వివిధ రంగాలలో సేవ చేసిన వారిని గుర్తించడం జరిగిందన్నారు. రానున్న కాలంలో మరింత మంది ఈ కోవలేకి వచ్చే విధంగా మీరందరూ నాణ్యమైన విద్యా బోధన చేసి.. పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆయన తెలిపారు. జిల్లా ఎస్ఎస్ఏ ఏపిసి అనురాధ మాట్లాడుతూ... విద్య తో పాటు నైతిక విలువలు సంస్కారవంతమైన లక్షణాలు తో కూడిన విద్యా బోధన చేయాలని ప్రపంచంలో చదువుకు మించిన ఆస్తి మరొకటి లేదన్నారు. తల్లిదండ్రుల పేదరికం పోవాలన్నా వారికి సమాజంలో మంచి గౌరవం దక్కలన్న విద్యార్థులకు మంచి స్థానం రావాలన్నా చదువు ఒకటే మార్గం అన్నారు. చదువుకు మించిన ఆస్తి మరొకటి లేదని అటువంటి చదువు కోసం గురువులందరు పాటుపడాలన్నారు. గురువులంటే ధైర్యం, నమ్మకం, ఆచరణ, ఆదరణ వేదం, శాసనం అని.. గురువులందరూ పాఠశాలలో విద్యార్థులను తమ సొంత పిల్లలాగా భావించి విద్యా బోధన చేయాలని తెలిపారు. అనంతరం జిల్లాలోని ఉత్తమ సేవలు అందించిన 30 మంది ఉపాధ్యాయులు, అధ్యాపకులకు.. ముఖ్య అతిథులు ఉత్తమ పురస్కార ప్రదానంతో పాటు.. ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందించి ఘనంగా సత్కరించారు.ఈ వేడుకల్లో భాగంగా పలువురు చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉప విద్యాశాఖ అధికారులు రాజగోపాల్ రెడ్డి, శివప్రసాద్, నాగరాజు, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# భవిష్యత్తు మార్గనిర్దేశకుడు గురువే

**కొత్తపల్లి - నంది పత్రిక :** సమాజంలోని యువతకు భవిష్యత్తు మార్గ నిర్దేశకుడు గురువేనని ప్రధానోపాధ్యాయుడు



సబ్బారాయుడు అన్నారు. శనివారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని మండలంలోని గోకవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయ బృంధం, విద్యార్థులతోకలిసి ఘనంగా జరుపుకున్నారు.ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు. యువతకు, నిరుద్యోగులకు మంచి భవిష్యత్తును చూపించే మార్గదర్శి గురువు అన్నారు.విద్యావేత్త, తత్వవేత్త, మహామేధావి, ఒక సాధారణ ఉపాధ్యాయ వృత్తి చేపట్టి అంచలంచలుగా ఎదిగి మనదేశ రాష్ట్రపతి పదవిని చేపట్టి ప్రపంచలో పేరుప్రఖ్యాతలు తెచ్చిన మేధావి అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు



## నంద్యాల నూతనంగా ఏర్పడిన 52 వార్డులలో కౌన్సిలర్ అభ్యర్థులను పోటీకి సిద్ధం చేస్తున్న గోళ్ళ రాజేష్..

**ప్రజా సమస్యలపై నిజాయితీగా పోరాడి నిబద్ధతతో తమ వార్డులలో అభివృద్ధి చేస్తామనే అభ్యర్థులకు పెద్దపీట వేయనున్న గోళ్ళ రాజేష్..**

**నంద్యాలలో గతంలో మునుపెన్నడూ లేని విధంగా ప్రజలకొరకు మరికొన్ని నూతన కొత్త, కొత్త పథకాలను రూపొందించి కార్యరూపం దాల్చనున్న గోళ్ళ రాజేష్..**

**ఇప్పటికే ఎన్నో సంక్షేమ పథకాలు,ఆర్థిక సహాయ" సహకారాలు దేవస్థానాలు,చర్చిలు, మసీదులకు లక్షలాది రూపాయలు ఆర్థిక సహకారం చేసారు.. గోళ్ళ రాజేష్..**

**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 5 ( నంది పత్రిక )**నంద్యాల నియోజకవర్గ ప్రజలందరికీ నంద్యాల వాసి అయిన ప్రముఖ వ్యాపారవేత,సామాజికవేత్త కేవలం పేర్లకు మాత్రమే పరిమితమైపోలేదు పేరుకు తగ్గట్టుగానే లక్షలాది రూపాయలు దాదాపు గడచిన సంవత్సరం 8 నెలలకు పైగా పేద,బడుగు, బలహీనవర్గాల కోసం కొత్త, కొత్త సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఒక్క రూపాయికే ప్లేట్ చపాతి,ఒక రూపాయికే రుచికరమైన భోజనం, అందిస్తూ ప్రతిరోజు దాదాపు 1600 మందికి కడుపు నింపుతున్నారు గోళ్ళ రాజేష్ అంతేకాకుండా గతంలో మోంద తుఫాన్ వల్ల నష్టపోయిన కౌలు రైతులను ఆర్థిక ఆదుకున్నారు నిరుద్యోగ విద్యార్థులకు ప్రతి నెల రెండువేల రూపాయలు నిరుద్యోగ వికాస భృతి ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నారు. ప్రతి నెల పేద,బడుగు,బలహీన వర్గాల వారికి దీర్ఘకాలిక వ్యాధులకు ప్రతినెల 2000 రూపాయల ఉచిత మెడికల్ టాబ్లెట్ ద్వారా ప్రతినెల లక్షలాది రూపాయలు వెచ్చిస్తూ వారి ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తూ పేద ప్రజలందరి దీవెనలు అందుకుంటున్నారు గోళ్ళ రాజేష్. వడ్డీలకు తెచ్చి సొంత వ్యాపారాలు నిర్వహించుకుంటున్న వ్యాపారస్తులు ఒకవైపు వడ్డీ చెల్లించుకుంటూ మరోవైపు వ్యాపారం లేక వడ్డీలు చెల్లించలేక కుటుంబాన్ని భారాంగా పోషించుకుంటూ ఇబ్బంది పడుతున్న కొంతమంది వ్యాపారస్తుల మొర విని వారి కష్టాన్ని గుర్తించి వారికి వడ్డీ లేని రుణాలు పథకాన్ని కూడా అమలు చేశారు ఇప్పటికే రెండున్నర లక్షల రూపాయలు వడ్డీ లేని రుణాల అందించారు గోళ్ళ రాజేష్నంద్యాల నియోజకవర్గంలో మునిపెన్నడు లేని విధంగా ఒకవైపు ప్రభుత్వానికి మరో వైపు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వాల నుండి వచ్చే సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువయ్యేలా ప్రజల కష్టాలను ప్రభుత్వాలకు తెలియజేసే విధంగా నిరంతరం కష్టపడుతున్న అర్హులైన జర్నలిస్టులను గుర్తించి వారికి ప్రతి నెల 1500/- రూపాయలు పింఛన్ రూపంలో అందిస్తున్న ఒకే ఒక ఏకైక వ్యక్తి గోళ్ళ రాజేష్..

**ఇప్పటికే నాలుగు విడతలు పూర్తి చేసుకున్నందుకు అతి త్వరలోనే ఐదో విడత కూడా ప్రారంభించబోతున్నామని తెలియజేసేందుకు సంతోషిస్తున్నాము..** అందులో భాగంగా నంద్యాల నియోజకవర్గంలో కొంతమంది రాజకీయ మేధావులు,పెద్దలు, పుర ప్రముఖులు,గోళ్ళ రాజేష్ మేలుకోరుకొనే వారు, సన్నిహితులు,స్నేహితులు వివిధ వర్గాల వారు దగ్గర దగ్గర రెండు సంవత్సరాల నుండి నంద్యాల నియోజకవర్గంలో గోళ్ళ రాజేష్ నియోజకవర్గంలో చేస్తున్న పలు సేవా కార్యక్రమాలు,సంక్షేమ పథకాలు,ఆర్థిక సహాయ సహకారాలు,దేవస్థానాలకు, మసీదులకు,చర్చిల అభివృద్ధికి పెద్ద స్థాయిలో మునుపెన్నడూ ఎవరూ చేయని విదంగా లక్షలాది రూపాయలు వెచ్చిస్తూ చ్చిస్తూ కుల,మత భేదాభిప్రాయాలు ఏవి తనకు లేవని రుజువు చేసుకుంటూ నంద్యాల నియోజకవర్గంలో నూతన ప్రభంజనం సృష్టిస్తున్న గోళ్ళ రాజేష్ ను పలువురు అభినందిస్తూ రాజకీయంగా ముందుకు రావాలని అందులో భాగంగా నంద్యాల నియోజకవర్గంలో త్వరలో నిర్వహించబోవు స్థానిక సంస్థల కౌన్సిలర్ ఎన్నికలలో తమ అభ్యర్థులను బరిలోకి దింపి మరియు నిజమైన వార్డులలో సేవ చేసే కౌన్సిలర్ల అభ్యర్థులకు మద్దతునిచ్చి వారి గెలుపులో భాగస్వామ్యం చేసి నంద్యాల నియోజకవర్గ పట్టణ అభివృద్ధి కార్యక్రమాలకు రూపుదిద్దుకునేలా నంద్యాల నియోజకవర్గం అభివృద్ధి బాటలో బావుట ఎగురవేశాలని గతంలో ఎన్నడు లేని నంద్యాల నియోజకవర్గం అభివృద్ధి పనులు చేసి చూపియాలని అది కేవలం గోళ్ళ రాజేష్ ద్వారానే ఖచ్చితంగా అమలు అవుతాయని భావించి గోళ్ళ రాజేష్ కు తమ వంతు పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చిన నంద్యాల పుర ప్రముఖులకు పెద్దలకు రాజకీయ మేధావులకు గోలరాజ శ్రేయోభిలాషులకు అందరికీ కూడా మరొకసారి కృతజ్ఞతలు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు గూూ తెలియజేసుకుంటున్నాము..

గోళ్ళ రాజేష్ తరపున నంద్యాల నియోజకవర్గం లో 52 వార్డులకు త్వరలో నిర్వహించబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అభ్యర్థులు..

**చైర్‌పర్సన్ అభ్యర్థిగా నూర్ భాషా పేరు ప్రకటన**

15వ వార్డు నుంచి వినయ్ కుమార్ , 36వ వార్డు నుంచి నాగన్న , 13వ వార్డు నుంచి లక్ష్మీదేవి , 19వ వార్డు నుంచి వహీదా బేగం , 11వ వార్డు నుంచి శ్రీనివాస్ , 5వార్డు షేక్ ఫారుక్ , 9వ వార్డు నుంచి సుధీర్ కుమార్ , 34వ వార్డు నుంచి ఎలిశెట్టి మురళి

హాజి సలాం.. రాజశేఖర్ , సుమంత్ , రాహేలమ్మ , రాజకుమారి, షేక్.హుసేన్

కిరణ్ కుమార్ , మదిన్ షా వలి ప్రస్తుతం పోటీకి సిద్ధంగా ఉంటూ నిష్పక్షపాతంగా కేవలం ప్రజాసేవ కోసమే ముందుకు వచ్చిన అభ్యర్థుల జాబితా రాబోవు కాలంలో కొన్ని మార్పులు చేర్పులు మరికొంతమందిని సభ్యుల ఏర్పాటుకు పూర్తిస్థాయిలో గోళ్ళ రాజేష్ కమిటీ సంక్షిప్తం చేయనుందని తెలియజేసుకుంటున్నాం..

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు..ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపుజోత్సవంలో పాణ్యం ఎం.ఎల్.ఏ గౌరు చరిత తో కలిసి పాల్గొన్నారు.. కార్యక్రమంలో భాగంగా ముందుగా మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఎంపీ, ఎం.ఎల్.ఏ పూలమాల వేసి నివాళ్లులార్పించారు.. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ఉపాధ్యాయులను బోధనేతర విధులకు ఉపయోగించి తీవ్రంగా అవమానించారని మండిపడ్డారు.. కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయులను గౌరవిస్తూ, వారి సంక్షేమం తో పాటు విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తుందన్నారు.. సీ.ఎం చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి లోకేష్ లు డిఎస్సీని పారదర్శకంగా నిర్వహించి వేలాది ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయడంతో పాటు, కొత్త డిఎస్సీ నోటిఫికేషన్ ను త్వరలోనే విడుదల చేయబోతున్నారన్నారు..ఇక తల్లిదండ్రుల తర్వాత గురువు స్థానం చాలా గొప్పదని, పిల్లల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లో ఉందని ఎంపీ తెలిపారు...ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పార్వతమ్మ, డీ.ఈ.ఓ సుధాకర్, ఆర్.ఐ.ఓ లాలప్ప పాల్గొన్నారు.

## కొండా సురేఖ చేరికపై బీజేపీ నేత మురళీధర్ రావు కీలక వ్యాఖ్యలు

మాజీ మంత్రి కొండా సురేఖ బీజేపీలో చేరనున్నారంటూ వస్తున్న వార్తలపై ఆ పార్టీ సీనియర్ నేత మురళీధర్‌రావు స్పందించారు. ఈ ప్రచారాన్ని ఆయన తోసిపుచ్చుతూ, పార్టీలో చేరికలపై తమకంటూ ఒక స్పష్టమైన విధానం ఉందని తెలిపారు. "ఎవరిని పడితే వారిని పార్టీలో చేర్చుకోబోం" అని ఆయన శనివారం స్పష్టం చేశారు.

కొండా సురేఖ చేరిక ప్రచారం వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయని మురళీధర్‌రావు ఆరోపించారు. "ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో అంతర్గత సంక్షోభం నెలకొంది. ఆ అంశం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇటువంటి కథనాలను ప్రచారంలోకి తెస్తున్నారు" అని ఆయన విమర్శించారు.

# పార్కులను పరిశుభ్రంగా ఉంచాలి





## కమిషనర్ ఎం.జయకృష్ణ

**తిరుపతి బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 5 నంది పత్రిక** తిరుపతి: నగరంలోని పార్కులను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ అధికారులను ఆదేశించారు. శనివారం నగరంలోని పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించి పారిశుధ్యం, ప్రజా సౌకర్యాలను పరిశీలించారు.పద్మావతి పార్కును పరిశీలించిన సందర్భంగా అక్కడి వాకర్స్ పార్కులోని జిమ్ పరికరాలు పాడైపోయాయని, కలుపు మొక్కలు అధికంగా పెరిగిపోయాయని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కమిషనర్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.పద్మావతి పార్కు చుట్టూ ఫుట్‌పాత్‌పై తోపుడు బండ్లు ఏర్పాటు చేయడంతో నడిచే వారికి ఇబ్బందులు కలుగుతున్నాయని స్థానికులు కమిషనర్‌కు వివరించారు. ఫుట్‌పాత్‌లపై ప్రజలు సౌకర్యవంతంగా నడిచేలా సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఎంజీఎం స్కూల్ పరిసరాల్లో పారిశుధ్య పరిస్థితులను పరిశీలించిన కమిషనర్ శానిటేషన్ సక్రమంగా లేకపోవడంపై సిబ్బందిని మందలించారు. అనంతరం రాయల్ నగర్‌లోని వాటర్ ట్యాంక్‌ను పరిశీలించి నీటి లీకేజీని వెంటనే అరికట్టాలని సిబ్బందికి సూచించారు. తాతయ్యగుంట గంగమ్మ ఆలయం, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లోనూ పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు. అనంతరం ఈఎస్ఐ ఆసుపత్రి సమీపంలోని అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేశారు. క్యాంటీన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్రజలకు నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు.

కమిషనర్ వెంట శానిటేషన్ సూపర్వైజర్ చెంచయ్యతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# సమగ్ర మౌలికాభివృద్ధితో నగరానికి కొత్త రూపు

**రూ.2.04 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి టీ.జీ. భరత్ శంకుస్థాపన**

**రూ.88.06 కోట్లతో నగరంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి**

**నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ..**

**నిర్దేశిత గడువులోపు పనుల పూర్తి**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ రహదారులు, డ్రైనేజీ కాలువలు, తాగునీటి వసతులు, ఉద్యానవనాలు, వీధి దీపాలు తదితర అభివృద్ధి పనులను సమగ్రంగా చేపడుతున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ. భరత్ పేర్కొన్నారు. శనివారం ఆయన నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి రూ.2.04 కోట్ల నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం (ఎన్‌క్యాప్) నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.కంట్రోల్ రూం నుంచి ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ సర్కిల్ వరకు, అలాగే సుంకేసుల రోడ్డు సెయింట్ జోసెఫ్ డిగ్రీ కాలేజీ నుంచి రెండు వాగుల వరకు సెంట్రల్ మీడియన్ డివైడర్ నిర్మాణానికి రూ.1.66 కోట్లతో కంట్రోల్ రూం వద్ద శంకుస్థాపన చేశారు. అలాగే మార్కెట్ యార్డ్ వెనుక బస్టాండ్ నుంచి ఎస్‌ఏపీ క్యాంపు మార్గంలో రూ.38 లక్షల వ్యయంతో సీసీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరంలో సాధారణ నిధులు, 15వ ఆర్థిక సంఘం, ఎన్‌క్యాప్ తదితర పథకాల ద్వారా రూ.88.06 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, నిర్దేశిత గడువులోపు పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా కొండారెడ్డి బురుజు నుంచి కోట్ల విజయభాస్కరరెడ్డి కూడలి, కిడ్స్ వరల్డ్, రాజ్ విహార్ మీదుగా వై.జంక్షన్ వరకు సుమారు 4 కిలోమీటర్ల మేర రూ.2.23 కోట్ల వ్యయంతో బీటీ రోడ్డు రీ-సర్ఫేసింగ్ పనులు జరుగుతున్నట్లు పేర్కొన్నారు.వీటితో పాటు 14 కూడళ్లు, ప్రధాన రహదారుల వెంట అవసరమైన చోట్ల రూ.30 లక్షల నగరపాలక సంస్థ సాధారణ నిధులతో రోడ్ మార్కింగ్స్, సెంటర్ లైన్స్, ఎడ్జ్ లైన్స్, లేన్ లైన్స్, జీబ్రా క్రాసింగ్స్, రంబుల్ స్ట్రిప్స్ వంటి సూచికలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. వీటి ద్వారా వాహనదారులు, పాదచారులకు స్పష్టమైన మార్గదర్శకత్వం కల్పించడంతో పాటు రహదారి భద్రతను పెంచుతున్నామని చెప్పారు. నగరానికి సరికొత్త శోభ తీసుకొస్తున్నట్లు పేర్కొన్నారు. కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు తొలి ప్రాధాన్యత ఇస్తూ, సుందరీకరణ, పచ్చదనం పెంపునకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. 9 ప్రధాన కూడళ్లను అభివృద్ధి చేసి ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కూడళ్లలో టర్ఫ్ గడ్డి ఏర్పాటు చేయడంతో పాటు, ఇప్పటికే ఉన్న వాటర్ ఫౌంటెన్లను అభివృద్ధి చేసి వినియోగంలోకి తీసుకొస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రధాన రహదారుల వెంట ఉన్న డివైడర్లకు ఆకర్షణీయమైన రంగులు వేయడం, అవసరమైన చోట్ల మరమ్మతులు చేపట్టడం, నడకబాటలను అభివృద్ధి చేయడం వంటి పనులను ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నామని తెలిపారు. రహదారుల వెంట పచ్చదనం మరింత పెరిగేలా మొక్కలు నాటడంతో పాటు, ఇప్పటికే ఉన్న మొక్కలను సంరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. నగరానికి ప్రధాన ప్రవేశ మార్గాలుగా, ప్రజల దృష్టిని ఆకర్షించే ప్రాంతాలుగా కూడళ్లు ఉంటాయని కమిషనర్ పేర్కొన్నారు. అందువల్ల ప్రతి కూడలిని ప్రత్యేకంగా తీర్చిదిద్దేలా డిజైన్లు రూపొందిస్తున్నామని తెలిపారు. గోడలపై ఆహ్లాదకరమైన చిత్రాలు, పచ్చదనం, ఆకర్షణీయమైన ల్యాండ్‌స్కేపింగ్ వంటి అంశాలను సమన్వయం చేసి నగరానికి సరికొత్త రూపాన్ని తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఎంఈ మనోహర్ రెడ్డి, గిరిరాజ్, ఏఈ ఖాసిం, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మునిస్వామి, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చారిత్రాత్మక నిర్ణయాలు

**ఉద్యోగుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు పెద్దపీట**

**-టిడిపి రాష్ట్ర నాయకుడు,**

**మాజీ రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్**



**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 5 ( నంది పత్రిక )** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాలు చారిత్రాత్మకమని,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు, రాష్ట్ర మాజీ కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్ అన్నారు.ఉద్యోగ సంఘాల నాయకులతో ముఖ్యమంత్రి చర్చించి, ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.“ఉద్యోగులు ప్రభుత్వంలో అంతర్భాగం. వారి సంక్షేమం, సమస్యల పరిష్కారం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఉన్న నిబద్ధత మరోసారి స్పష్టమైంది” అని ప్రసాద్ పేర్కొన్నారు.

**ఉద్యోగులకు ప్రయోజనం కలిగించే కీలక నిర్ణయాలు**

9 12వ వేతన సవరణ సంఘం (గా=జ) నియామకానికి అంగీకారం. 9 రెండు డీఏలను 2026 అక్టోబర్ 1 నుంచి చెల్లించేందుకు నిర్ణయం. 9 01-07-2024, 01-01-2025 తేదీలకు సంబంధించిన డీఏలను విడుదల చేయడం. 9 2022 సంవత్సరానికి సంబంధించిన సరెండర్ లీవ్ బకాయిలను వచ్చే సంక్రాంతి నాటికి ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయడం. 9 పోలీసు సిబ్బందికి ఒక అదనపు సరెండర్ లీవ్ మొత్తాన్ని ఈ దసరాకు చెల్లించడం. 9 అదనపు క్వాంటం ఆఫ్ పెన్షన్‌ను 2027 జనవరి నుంచి అమలు చేయడం. 9 70 ఏళ్లు దాటిన పెన్షనర్లకు 10 శాతం, 75 ఏళ్లు దాటిన పెన్షనర్లకు 15 శాతం అదనపు క్వాంటం ఆఫ్ పెన్షన్ అందించడం. 9 ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ (జుసూ)ను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి చర్యలు తీసుకోవడం. వచ్చే నెల నుంచి ప్రతి నెలకు సంబంధించిన మొత్తాన్ని అదే నెలలో ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్‌కు చెల్లించేలా నిర్ణయం.

**ప్రతి సంవత్సరం రూ.2,880 కోట్ల అదనపు వ్యయం**

ఈ నిర్ణయాల అమలుతో రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతి సంవత్సరం సుమారు రూ.2,880 కోట్ల అదనపు ఆర్థిక భారం పడనున్నప్పటికీ, ఉద్యోగులు మరియు పెన్షనర్ల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఏవిఆర్ ప్రసాద్ తెలిపారు.“ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఇంతటి కీలక నిర్ణయాలు తీసుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఉద్యోగుల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం” అని ఆయన అన్నారు.ఉద్యోగ సంఘాల నేతలతో చర్చించి సమస్యలను పరిష్కరించే విధానాన్ని కొనసాగించడం ద్వారా ప్రభుత్వం ఉద్యోగుల్లో విశ్వాసాన్ని మరింత పెంచిందని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రభుత్వానికి మరియు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఉద్యోగ సంఘాల నాయకులకు ఏవిఆర్ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ సమస్యలను పరిష్కరించిన ఏ డి ఈ శ్రీనివాసులు




**చాగలమర్రి సెప్టెంబర్ 5 నంది పత్రిక** సమస్య ఎక్కడైనా సరే తక్షణమే స్పందించి వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా అందించడమే తమ లక్ష్యమని ఆళ్లగడ్డ విద్యుత్ సబ్ డివిజనల్ అధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు మండల కేంద్రమైన చాగలమర్రిలో గత 40 సంవత్సరాల క్రితం వేసిన ఇనుప విద్యుత్ స్తంభాలు తుప్పు పట్టి ఉండడం మరియు వర్షాకాలంలో తడిగా ఉన్నప్పుడు స్తంభాలకు విద్యుత్ షాక్ సర్క్యూట్ రావడం చాలా ఇబ్బందిగా ఉండడంతో ఈ విషయాన్ని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దృష్టికి తీసుకొని పోవడంతో ఎమ్మెల్యే ఆదేశాలతో ఆళ్లగడ్డ ఎలక్ట్రికల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు గారు సమస్యను పూర్తిగా పరిశీలించి యుఎనిమిది మీటర్ల పొడవు మాత్రమే ఉండే పాత ఇనుప విద్యుత్ స్తంభాల స్థానంలో

11 మీటర్ల కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో భూమిలో ఉన్న వాటర్ పైపు లైను దెబ్బ తినడంతో వాటిని పరిశీలించారు. ఆయన తో పాటు చాగలమర్రి ఎలక్ట్రికల్ ఏఈ రమణయ్య చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయతీ ఈవో సబియా టిడిపి నాయకులు అన్సర్ బాషా, సల్లా నాగరాజు, బషీర్, కసినేని ఓబులేసు, గుత్తి నరసింహుడు, వీరం రెడ్డి భాస్కర్ రెడ్డి, రాజేష్, టైలర్ భాష, మోహన్ కృష్ణ, విద్యుత్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు. చాగలమర్రి ప్రజలకు ఎప్పటినుండో ఉన్న ఈ సమస్యను తీరుస్తున్నందుకు చాగలమర్రి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## స్వచ్ఛమైన, పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీకి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి.

**నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి యం. జయక్రిష్ణ.**



**తిరుపతి బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 5 నంది పత్రిక** 167 తిరుపతి నియోజకవర్గ పరిధిలో పారదర్శకమైన, స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారు చేసేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని 167 - నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి, మునిసిపల్ కమిషనర్ ఎం.జయక్రిష్ణ అన్నారు. శనివారం రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదివరకే 86627 మంది ఓటర్లకు నోటీసులు పంపిణీ చేయడం జరిగిందని, వీరిలో ఇప్పటివరకు 51269 మంది విచారణకు హాజరు అయ్యారని తెలిపారు. మిగిలిన 35358 మంది వారికి ఇచ్చిన షెడ్యూల్ తేదీ కన్నా ముందే విచారణ కు హాజరు అవ్వవచ్చునని, సెలవు రోజుల్లో కూడా హాజరు కావచ్చు అనీ, అన్ని రాజకీయ పార్టీలు ఇందులకు సహకరించాలని కోరారు. క్లెయిమ్స్ మరియు అభ్యంతరాలు ఇచ్చుటకు ఈనెల 10 వరకు గడువు ఉందని, అర్హత ఉండి ఓటు లేని వారు బూత్ లెవెల్ అధికారి వద్ద కానీ, ఆన్లైన్ నందు కానీ ఫారం 6 సమర్పించ వచ్చునని తెలిపారు. ఆదివారం కూడా అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూత్ లెవెల్ అధికారి వారి పోలింగ్ కేంద్రం లో అందుబాటులో ఉంటారని తెలిపారు. విచారణకు హాజరు కాని, అనర్హత కలిగిన ఓటరును ఫారం 7 ద్వారా నోటీసు ఇచ్చి తొలగించడం జరుగునని తెలిపారు. ఇప్పటి వరకు వచ్చిన క్లెయిమ్స్ వివరములను ఫారం 9, 10, 11, 11గా ఖఅ౹ 11దీ లో నింపి రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించి అందజేశారు. ఓటు యొక్క విశిష్టత గురించి వివరించారు. అందిన ఫారంలను విచారించి పరిష్కారానికి గడువు అక్టోబర్ 5వరకు అని, తుది ఓటర్ల జాబితా అక్టోబర్ 10 నా ప్రచురితం అవుతుందని తెలిపారు. హాజరైన రాజకీయ పార్టీ ప్రతినిధుల యొక్క పలు సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తహశిల్దార్ సురేష్ బాబు, ఎన్నికల ఉప తహశిల్దార్ సుధాకర్ నాయక్, రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వార్డుల పునర్విభజన ముసాయిదా ప్రచురణ

**11వ తేదీ వరకు సలహాలు, సూచనలు, అభ్యంతరాల స్వీకరణ**

**కర్నూలు 42, పాణ్యం 22, కోడుమూరు 4 వార్డులు**

**14న తుది వార్డుల పునర్విభజన ప్రకటన**

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో వార్డుల పునర్విభజనకు సంబంధించి ప్రతిపాదిత ముసాయిదాను ప్రభుత్వం నిర్దేశించిన తాజా షెడ్యూల్ ప్రకారం ప్రచురించినట్లు కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో వార్డుల పునర్విభజన ప్రతిపాదిత ముసాయిదాను ప్రచురించి, నోటీసు బోర్డులో ఉంచారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. 2011 జనాభా లెక్కల ఆధారంగా ప్రస్తుతం ఉన్న 52 ఎన్నికల వార్డులను 68 వార్డులుగా పునర్విభజిస్తూ ప్రతిపాదిత ముసాయిదాను రూపొందించినట్లు తెలిపారు. ఈ ప్రతిపాదిత ముసాయిదా ప్రకారం కర్నూలు నియోజకవర్గ పరిధిలో 42 వార్డులు, పాణ్యం నియోజకవర్గంలోని కల్లూరు అర్బన్ పరిధిలో 22 వార్డులు, కోడుమూరు నియోజకవర్గ పరిధిలో 4 వార్డులు ఉండనున్నాయని వెల్లడించారు. భౌగోళిక పరిస్థితులు, పరిపాలనా సౌలభ్యం, స్థానిక అవసరాలు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని వార్డుల సరిహద్దులను ప్రతిపాదించినట్లు తెలిపారు.ముసాయిదాపై ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ప్రతినిధులు తమ సలహాలు, సూచనలను ఈ నెల 11వ తేదీలోగా నగరపాలక సంస్థ కార్యాలయంలోని పట్టణ ప్రణాళిక విభాగంలో సమర్పించవచ్చని సూచించారు. గతంలో ప్రకటించిన గడువును వాయిదా వేసి ప్రభుత్వం తాజాగా సవరించిన షెడ్యూల్‌ను విడుదల చేసిన నేపథ్యంలో కొత్త గడువు ప్రకారం అభిప్రాయాలను స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వం జారీ చేసిన తాజా షెడ్యూల్ ప్రకారం 12వ తేదీన స్వీకరించిన అభ్యంతరాలు, సూచనలను పరిశీలించి, 13వ తేదీన వాటిపై పరిష్కార ప్రక్రియ చేపడతారు. అనంతరం 14వ తేదీన 68 వార్డులతో కూడిన తుది వార్డుల పునర్విభజనను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించనున్నట్లు వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చే సూచనలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని పారదర్శకంగా పునర్విభజన ప్రక్రియను పూర్తి చేస్తామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో డీసీపీ శబ్నం శాస్త్రీ, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, సూపరింటెండెంట్ సుబ్బన్న, సిబ్బంది శ్రీనివాసులు, భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం..



**చాగలమర్రి సెప్టెంబర్ 5 నంది పత్రిక** మండల కేంద్రమైన చాగలమర్రిలోని 17వ అంగన్వాడి కేంద్రంలో శనివారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి అంగన్వాడి టీచర్ చంద్రకళ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా, భారతదేశ తొలి ఉపరాష్ట్రపతిగా ఎంతో సమర్థవంతంగా విధులు నిర్వహించిన రాధాకృష్ణన్ సేవలు మరువలేను అని ఆమె అన్నారు. జ్ఞానం అనే దివ్య ను వెలిగించి, అజ్ఞానం అనే చీకట్లను పారద్రోలే అక్షరమూర్తులు ఉపాధ్యాయులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, పేరెంట్స్ కమిటీ సభ్యులు విద్యార్థిని విద్యార్థుల తల్లులు పలువురు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలి

## డీజేలకు అనుమతి లేదు.
## ఎస్ ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి

**మహానంది, సెప్టెంబర్ 05 (నంది పత్రిక):–** వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని మహానంది ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మహానంది పోలీస్ స్టేషన్లో గణేష్ ఉత్సవ కమిటీ, మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.ఎస్సై మాట్లాడుతూ వినాయక చవితికి నిబంధనలు పాటిస్తూ పోలీసుల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని సూచించారు.నిర్వాహకులకు ఆన్లైన్లో అనుమతులు మంజూరు చేసేందుకు సింగిల్ విండో ఈ–పోర్టల్ ను ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ అందుబాటులోకి తీసుకొ చ్చిందన్నారు.ఆన్లైన్ ద్వారా విగ్రహాల ఏర్పాటుకు సంబంధించిన పూర్తి సమాచారం ఆన్లైన్ ద్వారా అందించాలని తెలిపారు.ఆన్లైన్ లింక్ ను క్లిక్ చేసి అందులో దరఖాస్తు దారుని వివరాలు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, విగ్రహం ఎత్తు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం ఎత్తు, కమిటీ సభ్యులు పేర్లు వారి ఫోన్ నెంబర్లు, విగ్రహం ప్రతిష్టించే రోజు, నిమజ్జనం చేసే తేదీ సమయం, ప్రదేశం, ఆ ప్రదేశానికి ఏ వాహనంలో చేరుకుంటారు,అదేవిధంగా మండప నిర్వహకులు, గణపతి కమిటీ సభ్యులు, వాలంటీర్ల వివరాలు, ఫోన్ నెంబర్లు చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. మం డప యజమానులు రహదారులపై, ప్రజలు తిరిగే రోడ్లపై ప్రతిష్టించరాదన్నారు. గణేష్ మండపాలను జాగ్రత్తగా చూసుకొనుటకు రాత్రి సమయంలో కనీసం ఇద్దరు లేదా ముగ్గురు వాలంటీర్లు ఉండే విధంగా చూసుకో వాలన్నారు. నాణ్యతతో కూడిన మండప నిర్మాణం చేపట్టాల న్నారు.గణేష్ మండపం వద్ద ఇసుక బస్తాలను, నీటి డ్రమ్ములు వంటి అగ్ని నిరోధకాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. నిమజ్జనానికి ఊరేగింపుగా తీసుకెళ్లే సమయంలో ఏ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకొని పోలీస్ శాఖ వారి సూచనలు పాటించాలన్నారు. మండపాలు, ఊరేగింపులకు డీజే లకు అనుమతి లేదన్నారు. మండపాల వద్ద మద్యం సేవించడం, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈ సమావేశంలో మహానంది పోలీస్ సిబ్బంది శేషు, రాజీవ్,మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.



# సిరివెళ్ల ఏపీ మోడల్ స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**సిరివెళ్ల, సెప్టెంబర్ 5:(నంది పత్రిక)** నంద్యాల జిల్లా సిరివెళ్ల లోని ఏపీ మోడల్ స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు విద్యార్థులు పాఠశాలలోని అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులను శాలువాలు, జ్ఞాపికలు మరియు బహుమతులతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ, “ఉపాధ్యాయుడు కేవలం తరగతి గదిలో పాఠాలు బోధించే వ్యక్తి మాత్రమే కాదు; విద్యార్థుల జీవిత ప్రయాణంలో నిరంతరం ప్రోత్సహిస్తూ, మార్గనిర్దేశం చేస్తూ, వారి కలలను సాకారం చేసుకునేలా ఉన్నత శిఖరాల వైపు నడిపించే మహోన్నత మార్గదర్శి” అని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, వారి నిస్వార్థ సేవలు ఎప్పటికీ మరువలేనివని ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు..




# శాంతిరాం ఇంజనీరింగ్ కాలేజీలో టీచర్స్ డే వేడుకలు



**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 05 . (నంది పత్రిక ):**శాంతిరాం ఇంజనీరింగ్ కాలేజీలో టీచర్స్ డే వేడుకలను ఘనంగా జరిపారు ఈ సందర్భముగా ప్రిన్సిపల్,వివిధ విభాగాధిపతులు,ఫ్యాకల్టీ,విద్యార్థులు పాల్గొని సర్వేపల్లి రాధాకృష్ణన్ గారిని స్మరించుకొని పూలమాలలతో జయంతి వేడుకలను జరిపారు. ఈ సందర్భముగా ప్రిన్సిపల్ డాక్టర్ ఎం వి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాధాకృష్ణన్ సేవలను కొనియాడారు అలాగే మారుతున్న సమాజానికి సాంకేతికతకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమని తాము అభివృద్ధి చేసుకొని సిద్ధంగా ఉండాలని తెలిపారు.నేటి యువతను సన్మార్గంలో నడపడానికి, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉందని దేశ పురోగతిని నిర్ణయిస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులకు రిఫ్రెష్టింగ్ గేమ్స్ నిర్వహించారు. వివిధ విభాగాధిపతులు మాట్లాడుతూ ఉపాధ్యయ వృత్తి ఎంతో ఉన్నతమైందని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ఆర్ట్స్ అండ్ కల్చరల్ కోఆర్డినేటర్ ఆర్ రమాదేవి బేసిక్ సైన్స్ డిపార్ట్మెంట్ వ్యవహరించారు.

# ఓటర్ల జాబితాలో అభ్యంతరాలపై గ్రామసభలు




**జూపాడుబంగ్లా సెప్టెంబర్ 5 (నంది పత్రిక)** గ్రామంలో ఎస్సీ, ఎస్టీ బీసీ ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు తెలుసుకొనేందుకు శనివారం గ్రామసభ నిర్వహించారు. తాటిపాడు గ్రామం సభలో ఎంపీడీవో గోపికృష్ణ పాల్గొన్నారు. స్వర్ణ గ్రామ సచివాలయాల వద్ద గ్రామ సభ నిర్వహించారు. ఎస్సీ ఎస్టీ ఇతర కులాల ఓటర్ల జాబితా ప్రదర్శన పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ గ్రామసభలో ప్రత్యేకముగా గ్రామ ప్రత్యేక అధికారులు, రాజకీయ నాయకులు పంచాయతీ అధికారులు ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గోపికృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సంఘం ఆదేశాలతో పంచాయతీ ఎన్నికల ఓటర్ జాబితాను కులాల వారీగా స్వర్ణ గ్రామ సచివాలయం దగ్గర ఇప్పటికే ప్రదర్శించామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ఇతర కులాలకి సంబంధించిన ఓటర్లు తమ వివరాలను ఓటర్ జాబితాలో పరిశీలించుకోవాలన్నారు. తమ అభ్యంతరాలను అధికారులకు తెలియజేయాలని సూచించారు. స్థానిక ఎన్నికలు పారదర్శకంగా, పక్షపాతముగా, జరిగేలా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిర్వహించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో స్వర్ణగ్రామ సచివాలయ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం .

**గత 8 నెలల్లో 28,531 ట్రాఫిక్ ఉల్లంఘన కేసులు నమోదు.**
**ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు.**
**రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించండి.**
**రోడ్డు భద్రతపై కర్నూలు పోలీసుల అవగాహన కార్యక్రమాలు .**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్ , కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రతి శనివారం రోడ్డు భద్రతపై కర్నూలు పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారురహదారి ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.2026 జనవరి 1 నుంచి ఆగష్టు 31 వరకు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారి పై జిల్లా పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు.

**గత 8 నెలల్లో నమోదైన కేసుల వివరాలు :** ఓవర్ స్పీడ్ 5,839 , హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ 4,094 , సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ 1,463 , డ్రంకెన్ డ్రైవింగ్ 5,972 , ఓపెన్ డ్రింకింగ్ 10,670 , మైనర్ డ్రైవింగ్ – 79 , ట్రిపుల్ డ్రైవింగ్ – 414 వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని జిల్లా పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# వైభవంగా శ్రీ రామకృష్ణ విద్యాలయం పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం






**అలంకరించిన గురు వందన రథం పై ఉపాధ్యాయులను కూర్చోబెట్టి,రధానికి తాళ్లు కట్టి లాక్కుంటూ వెళ్లిన పూర్వ విద్యార్థులు**
**1956లో ప్రారంభించబడిన శ్రీ రామకృష్ణ విద్యాలయం 70 వసంతాల పండుగ**
**ఉపాధ్యాయ దినోత్సవం రోజు గురువులను అంగరంగ వైభవంగా సత్కరించిన పూర్వ విద్యార్థులు.**
**రాష్ట్రం, దేశం నలుమూలల నుండి హాజరైన వందలాది మంది పూర్వ విద్యార్థులు**
**పాఠశాల పూర్వ వైభవానికి సహకరిస్తామన్న పూర్వ విద్యార్థులు**

**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 05 . (నంది పత్రిక ):** స్వాతంత్ర్య సమరయోధులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గా సేవలందించిన నివర్తి వెంకటసుబ్బయ్య స్థాపించిన పాఠశాల శ్రీ రామకృష్ణ విద్యాలయం 70 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా శనివారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం పట్టణంలో వైభవంగా నిర్వహించారు.పద్మావతి నగర్ ఇండోర్ స్టేడియం దగ్గర నుండి పూలతో అలంకరించిన గురు వందన రథం పై ఉపాధ్యాయులను కూర్చోబెట్టి రధానికి తాళ్లు కట్టి భారీగా హాజరైన పూర్వ విద్యార్థులు లాగుతూ ఊరేగింపుగా, మేళ తాళాలతో సంజీవ్ నగర్ లో ఉన్న పాఠశాల వద్దకు చేరుకున్నారు. దారి పొడవునా గురువందన రథం పై పూల వర్షం కురిపించారు. ఉపాధ్యాయులకు పాఠశాల వద్ద పూర్ణకుంభ స్వాగతం పలికి సాదరంగా ఆహ్వానించారు. పాఠశాలలో తాము చదువుకున్న సమయంలో నిర్వహించిన విధానంలో ప్రార్థన నిర్వహించారు. మా తెలుగు తల్లికి మల్లెపూదండ సామూహికంగా ఆలాపించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్,పాఠశాల వ్యవస్థాపకులు నివర్తి వెంకటసుబ్బయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.1974 లో ప్రారంభమైన పదవ తరగతి బ్యాచ్ తో కలిసి దాదాపు 50 బ్యాచ్ లకు చెందిన 600 మంది పైగా హాజరైన విద్యార్థులు తాము ఉన్నత స్థాయికి చేరుకోవడానికి దోహదం చేసిన గురువులను, తమ సహాధ్యాయులను సుదీర్ఘకాలం తర్వాత కలవడం తో ఆ ప్రాంగణమంతా ఉద్వేగ భరిత వాతావరణం కనిపించింది. తమ పాఠశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ పాఠశాల గదుల్లో ఉల్లాసంగా తిరిగారు. గురువులకు పాదాభివందనం చేసి విద్యార్థులు ఆశీస్సులు అందుకున్నారు. తాము విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థులు నేడు ఉన్నత స్థాయికి చేరుకోవడం చూసి ఉపాధ్యాయులు ఆనందభరితులయ్యారు.తదుపరి ప్రథమ(ప్రమద నంది) కళ్యాణ మండపంలో పూర్వ విద్యార్థులైన డాక్టర్ రవికృష్ణ, ఫ్యాక్టరీస్ అధికారి శివకుమార్ రెడ్డి, రవి ప్రకాష్, శ్రీధర్, ప్రమద నంది దేవస్థానం చైర్మన్ చలం బాబు, విజయ భాస్కర్, జర్నలిస్ట్ మధు, వరదా మురళి, మహబూబ్ బాషా తదితర నిర్వాహక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఒక్కో గురువును ఒక బ్యాచ్ విద్యార్థుల బృందం శాలువా, పూలమాల, తలపాగా, నూతన వస్త్రాలు, జ్ఞాపిక, కొబ్బరికాయతో తాంబూలం,ట్రావెల్ బ్యాగ్ బహుమతులను అందించి అంగరంగ వైభవంగా సత్కరించారు. సన్మాన స్వీకరించిన గురువులతో ప్రతి బ్యాచ్ గ్రూప్ ఫోటోలు తీసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నివర్తి మోహన్ మాట్లాడుతూ తమ తండ్రి నివర్తి వెంకటసుబ్బయ్య నంద్యాలలో సంజీవ్ నగర్ శ్రీనివాస్ నగర్ ఏర్పాటుకు నాంది పలికారని, సంజీవనగర్ ఏర్పడిన తర్వాత అక్కడ పిల్లలకు పాఠశాల అవసరం ఉండడంతో 1956లో ఈ పాఠశాలను స్థాపించారని తెలిపారు. తదుపరి వివిధ సందర్భాలలో నిర్మించిన భవనాలను అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు, అప్పటి ప్రధానమంత్రి నరసింహారావు వంటి ప్రముఖులు ప్రారంభించారని తెలిపారు. ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలగా 1974లో 10వ తరగతి బ్యాచ్ మొదలుపెట్టి దాదాపు నాలుగు దశాబ్దాల పాటు పట్టణంలో ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలగా నిలిచిందని అన్నారు. ఒక సమయంలో దాదాపు 200 మంది విద్యార్థులు పాఠశాలలో ఉండే వారిని తెలిపారు. పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. అయితే ఎయిడెడ్ ఉపాధ్యాయ పోస్టులు లేకపోవడం, అనేక ప్రైవేట్ పాఠశాలలు రావడంతో ప్రస్తుతం తక్కువ సంఖ్యతో పాఠశాల నడుపుతున్నామని, భవనాలకు కూడా మరమ్మతుల అవసరం ఉందని అన్నారు.డాక్టర్ రవి కృష్ణ, శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల, ఉపాధ్యాయులు విద్యార్థులు అందరినీ ఉన్నత విలువలతో తీర్చిదిద్దారని, వివిధ రంగాలలో ఈ పాఠశాల విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకున్న వారు రాష్ట్రంలో, దేశంలో, ప్రపంచంలో నలుమూలలా ఉన్నారని తెలిపారు. వీరందరి సహకారంతో పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని పూర్వ విద్యార్థులు అందరి తరపున ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీరాములు, ఆంజనేయులు, శ్రీరంగం, సుబ్బరాయుడు, మల్లికార్జున, నరసింహారావు,రామ సుబ్బారెడ్డి,చంద్రశేఖర్, రామ్మూర్తి, శేషఫణి శర్మ, గంగాధర శాస్త్రి, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు తిరుమల రావు, ఉపాధ్యాయులు సునీతమ్మ, పుల్లయ్య గంగాధర రెడ్డి పాల్గొని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సత్కారం స్వీకరించారు.

# ప్రకృతి వ్యవసాయ విస్తరణలో ట్రైనీ ఐసీఆర్పీలదే కీలక పాత్ర: డీపీఎం శ్రీనివాసులు

**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబరు 05(నంది పత్రిక )** రసాయన రహిత ప్రకృతి వ్యవసాయాన్ని గ్రామస్థాయిలోని ప్రతి రైతు గడపకూ చేరవేయడంలో నూతనంగా ఎంపికైన ట్రైనీ కమ్యూనిటీ రీసోర్స్ పర్సన్ల (టి–ఐసీఆర్పీ) పాత్ర ఎంతో కీలకమని నంద్యాల జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వై. శ్రీనివాసులు స్పష్టం చేశారు. రైతు సాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం ఆధ్వర్యంలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ ‘ఫేజ్–2‘ కింద ఎంపికైన ట్రైనీ ఐసీఆర్పీలకు స్థానిక నంద్యాల జిల్లా ప్రాజెక్టు నిర్వహణ విభాగం కార్యాలయంలో శనివారం ఒకరోజు సమగ్ర అవగాహన శిక్షణా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీపీఎం శ్రీనివాసులు మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దేందుకు ఈవీసీ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో విస్తృత కార్యాచరణ చేపట్టామన్నారు. ఇందులో భాగంగా నూతనంగా విధుల్లో చేరిన ట్రైనీ ఐసీఆర్పీలు గ్రామాల్లో రసాయన సాగు చేసే రైతులను గుర్తించి, వారిని ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. 365 రోజుల పచ్చదనం (365 డిజిసి), ప్రకృతి వ్యవసాయ 9 సార్వత్రిక సూత్రాలు, పిఎండిఎస్, బహుళ పంటల విధానాలపై రైతులకు సంపూర్ణ అవగాహన కల్పించాలని సూచించారు. అదనపు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ అబ్దుల్ సలాం మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో కమ్యూనిటైజేషన్ ప్రక్రియ ద్వారా మహిళా సంఘాలు, గ్రామ ఐక్య సంఘాలతో మమేకమై పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. గ్రామాల్లో విత్తన గుళికల తయారీ, జీవ ఉత్ప్రేరకాల వినియోగం, పెరటి తోటల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆరు నెలల ప్రొబేషన్ కాలంలో ప్రతి ట్రైనీ ఐసీఆర్పీ తమ పనితీరును సమర్థవంతంగా ప్రదర్శించి, నూరు శాతం లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ శిక్షణా శిబిరంలో ట్రైనీ ఐసీఆర్పీలకు డిజిటల్ అప్లికేషన్ల నిర్వహణపై ప్రయోగాత్మక శిక్షణ ఇచ్చారు. రైతుల నమోదు, జియో–ట్యాగింగ్ కోసం ఉద్దేశించిన ‘కృషి మ్యాపర్‘, ‘ఉర్వి‘, ‘ఈ–పంట‘, మరియు ‘ఏపీఏఐఎంఎస్’ మొబైల్ యాప్లను ఎలా వినియోగించాలో ప్రత్యక్షంగా వివరించారు. ఈ కార్యక్రమంలో నూతన ట్రైనీ ఐసీఆర్పీలు, ఎన్ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.




# తిమ్మాపురం జడ్పీహెచ్ స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**మహానంది సెప్టెంబర్ 05 (నంది పత్రిక):–**

మహానంది మండలం తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖం రెడ్డి భారత మాజీ రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి,జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ గురువు లేని విద్య, విద్య లేని సమాజం ఉండదని, ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరడానికి ఉపాధ్యాయుడే మార్గదర్శి అని అన్నారు.విద్యార్థులు ఉపాధ్యాయులకు పుష్పాంజలి ఘటించి, గురువుల గొప్పతనాన్ని తెలిపే ప్రసంగాలు, పాటలు, నృత్యాలతో అలరించారు.అనంతరం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు పార్వతమ్మ ను ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, పాల్గొన్నారు.



# ఏబీవీపీ కడప విభాగ్ కన్వీనర్‌గా యర్రబల్లి అభిలాష్...




**కాశినాయన, సెప్టెంబర్ 5 ( నంది పత్రిక)** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)ఆధ్వర్యంలో మచిలీపట్నంలో సెప్టెంబర్ 4,5 తేదీల్లో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో కాశినాయన మండలానికి చెందిన యర్రబల్లి అభిలాష్ ను కడపఅన్నమయ్య రెండు జిల్లాల విభాగ్ కన్వీనర్‌గా నియమించారు.విద్యార్థుల సమస్యల పరిష్కారం, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాల పెంపొందింపు, విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ అభిలాష్ ఏబీవీపీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు.విద్యార్థుల హక్కుల కోసం పలు కార్యక్రమాలు,ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటూ సంస్థ బలోపేతానికి కృషి చేశారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన విభాగ్ కన్వీనర్ అభిలాష్ మాట్లాడుతూ.. కడప, అన్నమయ్య జిల్లాల పరిధిలో ఏబీవీపీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేయడం, విద్యార్థులను సంఘటితం చేయడం,విద్యార్థుల సమస్యలపై ఉద్యమాలను బలోపేతం చేయడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ఏబీవీపీ రాష్ట్ర శాఖకు,సంభాగ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయి సత్యనారాయణ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.2018 నుంచి ఏబీవీపీలో పనిచేస్తున్నానని, గతంలో పోరుమామిళ్ల నగర కార్యదర్శిగా, బద్వేలు భాగ్ కన్వీనర్‌గా, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా, కడప జిల్లా కన్వీనర్‌గా, రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్‌గా వివిధ బాధ్యతలు నిర్వహించినట్లు అభిలాష్ తెలిపారు.ప్రస్తుతం కడపఅన్నమయ్య జిల్లాల విభాగ్ కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందన్నారు.విభాగ్ పరిధిలోని విద్యారంగ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# మహానంది క్షేత్రంలో గవర్నర్ సీఎస్ అనంత రాము పూజలు



**మహానంది సెప్టెంబర్ 05 (నంది పత్రిక):–** మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సీఎస్ బి.అనంత రాము ఐఏఎస్ దర్శించుకున్నారు.ఆలయానికి వచ్చిన ఈయనకు అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.అనంతరం ఆయన స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేశారు.దర్శనం అనంతరం ఆలయ పర్యవేక్షకులు సుబ్బారెడ్డి శేష వస్త్రంతో సత్కరించగా,వేదపండితులు వేదఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందించారు.వారి వెంట మహానంది తహశీల్దార్ రమాదేవి పాల్గొన్నారు.

# కృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారుల సందడి.. శ్రీకృష్ణుడి వేషధారణలో అలరించిన పోతిరెడ్డి కుటుంబ చిన్నారులు



**పోరుమామిళ్ల, సెప్టెంబర్ 5 (నంది పత్రిక):**కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని పోరుమామిళ్ల కాపు వీధిలో నిర్వహించిన వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మనవళ్లు మయూక్ రెడ్డి (4), మీత్ రెడ్డి (4), మనవరాలు ఏకాంక్ష రెడ్డి (1) శ్రీకృష్ణుడు, శ్రీకృష్ణుడి వేషధారణలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిన్నారులు ప్రదర్శించిన వేషధారణ, కార్యక్రమంలో వారి సందడి సందర్శకులను ఆకట్టుకుంది. చిన్నారుల ప్రదర్శనను చూసిన పలువురు సందర్శకులు వారిని అభినందిస్తూ మెచ్చుకున్నారు. వేడుకల సందర్భంగా కాపు వీధిలో పండుగ వాతావరణం నెలకొంది.

# కేటీఆర్‌కు తృటిలో తప్పిన ప్రమాదం.. కారును ఢీకొట్టిన లారీ

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తృటిలో రోడ్డు ప్రమాదం నుంచి బయటపడ్డారు. కరీంనగర్‌కు వెళుతుండగా శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆయన ప్రయాణిస్తున్న కారు పాక్షికంగా దెబ్బతిన్నప్పటికీ, కేటీఆర్‌కు ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.కరీంనగర్‌లో నిర్వహించ తలపెట్టిన విద్యార్థి, యువజన సదస్సులో పాల్గొనేందుకు కేటీఆర్ శనివారం బయలుదేరారు. మార్గమధ్యలో అలుగునూరు వద్ద ఆగగా, పార్టీ కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అక్కడ కార్యక్రమం ముగించుకుని ప్రయాణం తిరిగి ప్రారంభమైన వెంటనే, కారుకు సమాంతరంగా వెళుతున్న ఒక లారీ వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు వెనుక భాగంలోని డోర్ తీవ్రంగా దెబ్బతింది. ప్రమాద సమయంలో కేటీఆర్ కారులోనే ఉన్నప్పటికీ, ఆయన సురక్షితంగా బయటపడటంతో పార్టీ శ్రేణులు ఊపిరి పీల్చుకున్నాయి. కేటీఆర్ ప్రయాణాల్లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం ఇదే మొదటిసారి కాదు. ఈ ఏడాది జులైలో జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ వద్ద ఆయన కాన్వాయ్‌లోని రెండు కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఆ ప్రమాదంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు గాయాలయ్యాయి.

# జిల్లా ఉత్తమ ఐఈఆర్టీ అవార్డు అందుకున్న షంషుద్దీన్.



**వెలుగోడు సెప్టెంబర్ 05 నంది పత్రిక:** ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని నంద్యాల కలెక్టరేట్ పి.జి. ఆర్. ఎస్. ఆడిటోరియంలో శనివారం జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. వెలుగోడు పట్టణానికి చెందిన కె. షంషుద్దీన్ జిల్లా ఉత్తమ ఐఈఆర్టీ అవార్డుకు ఎన్నికై జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గనియ, రాష్ట్ర మంత్రివర్యులు ఎన్.ఎండి. ఫారూక్, డీఈవో జనార్దన్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.ప్రస్తుతం ఆయన పాములపాడు మండలంలో ఐఈఆర్టీగా విధులు నిర్వహిస్తున్నారు. షంషుద్దీన్ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అందిస్తున్న విశిష్ట సేవలకు గాను ఈ అవార్డుకు ఎంపికయ్యారు. వెలుగోడు పట్టణ వాసికి జిల్లా స్థాయిలో గుర్తింపు రావడం పట్ల వెలుగోడు పట్టణ ప్రజలు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓ శంకర్ ప్రసాద్, ఐ.ఈ. కోఆర్డినేటర్ జగన్మోహన్ రెడ్డి, అలెస్కో కోఆర్డినేటర్ ప్రసన్న కుమార్, ఏఎంవో మాధవి, వివిధ మండలాల ఎంఈఓలు పాల్గొన్నారు.అవార్డు అందుకున్న షంషుద్దీన్ ను ఉపాధ్యాయులు, పాత్రికేయులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

# మహానంది క్షేత్రంలో సినీ నటుడు శ్రీకాంత్ పూజలు



**మహానంది సెప్టెంబర్ 05 (నంది పత్రిక):–** మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారిని సినీ హీరో శ్రీకాంత్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఈయనకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.హీరో శ్రీకాంత్ మహానందీశ్వర స్వామివారికి అభిషేకం,కామేశ్వరి అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించగా,వేదపండితులు వేదఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# "విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి ఉపాధ్యాయులదే: మంత్రి ఫరూక్"




## నాణ్యమైన విద్యతో విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చాలి
## విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులు ఉపాధ్యాయులు - కలెక్టర్ రాజకుమారి
## జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో మంత్రి, జిల్లా కలెక్టర్

**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 05(నంది పత్రిక):–** విద్యార్థుల్లో జ్ఞానం, క్రమశిక్షణ, నైతిక విలువలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ వారిని ఉన్నత శిఖరాలకు చేర్చడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పాల్గొని ఉత్తమ సేవలు అందించిన 45 మంది ఉపాధ్యాయులను సత్కరించి అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మాట్లాడుతూ, భారత మాజీ రాష్ట్రపతి, తత్వవేత్త, మహోన్నత విద్యావేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యారంగానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి, వారి ప్రతిభను గౌరవిస్తూ అవార్డులతో సత్కరించడం సంతోషకరమైన విషయమన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన, పౌష్టికాహారం అందించేందుకు మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేసి విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తే మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చని మంత్రి సూచించారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సోషల్ మీడియా, కమ్యూనికేషన్ రంగాల్లో వేగంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని మంత్రి సూచించారు. విద్యతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పిస్తూ సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. రాయలసీమ ప్రాంతాల్లో విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. నంద్యాల జిల్లా ఎడ్యుకేషనల్ హబ్‌గా అభివృద్ధి చెందుతూ డిగ్రీ, ఇంటర్మీడియట్, ఇంజనీరింగ్, మెడికల్, అగ్రికల్చర్ తదితర ఉన్నత విద్యా సంస్థలకు కేంద్రంగా మారిందన్నారు. డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు, వారి కుటుంబ సభ్యులకు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ముఖ్యంగా తల్లులు చేసిన త్యాగాలు, కష్టాలు అభినందనీయమని, వారి కృషికి తగిన ఫలితంగా విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యాభివృద్ధితో పాటు సాగు, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు.

**ఉపాధ్యాయులు దేశ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నారు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ,"ఉపాధ్యాయుడు ఒక శిల్పి వంటివారని, శిల్పి ఒక రాయిని అందమైన శిల్పంగా మలిచినట్లే, ఉపాధ్యాయులు విద్యార్థులలోని ప్రతిభను గుర్తించి, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతారు" అని పేర్కొన్నారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి ఆకాంక్ష మేరకు ఆయన జన్మదినమైన సెప్టెంబర్ 5ను ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు తరగతి గది నాలుగు గోడల మధ్య బోధన చేస్తున్నప్పటికీ, వారి కృషి దేశ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోందన్నారు. ప్రతి విద్యార్థిని సమాన దృష్టితో చూడాలని, ముఖ్యంగా స్లో లెర్నర్స్‌పై ప్రత్యేక శ్రద్ధ, ప్రేమ చూపిస్తూ వారి అభ్యసనా సామర్థ్యాన్ని పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. నంద్యాల జిల్లాలో స్కూల్ ఎడ్యుకేషన్, ఇంటర్మీడియట్, కాలేజియేట్ ఎడ్యుకేషన్ విభాగాల్లో మంచి వర్క్ కల్చర్ ఉందని కలెక్టర్ ప్రశంసించారు. విద్యార్థుల ప్రగతికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య మరింత మెరుగైన సమన్వయం, సాన్నిహిత్యం అవసరమన్నారు.

**విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత**

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. తల్లికి వందనం, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్స్, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, మన బడి–మన భవిష్యత్తు, ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ, పీఎం శ్రీ పాఠశాలలు వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పిస్తున్నామని వివరించారు. విద్యార్థుల్లో కేవలం విద్యా సామర్థ్యం మాత్రమే కాకుండా మానసిక ధైర్యం, ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సాఫ్ట్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్‌ను పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. "నేను చేయలేను" అనే భావన విద్యార్థుల్లో రాకుండా వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. విద్యార్థులను కేవలం పుస్తక పరిజ్ఞానానికే పరిమితం చేయకుండా ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్‌లోనూ ప్రోత్సహించాలని తెలిపారు. విజయంతో పాటు ఓటమిని కూడా సమర్థంగా ఎదుర్కొనే మానసిక స్థైర్యాన్ని విద్యార్థుల్లో పెంపొందించాలన్నారు.

**మెడిసిన్, ఇంజనీరింగ్‌తో పాటు అన్ని అవకాశాలపై అవగాహన కల్పించాలి**

10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ అనంతరం విద్యార్థులకు అందుబాటులో ఉన్న వివిధ విద్యా, ఉద్యోగ అవకాశాలపై ఉపాధ్యాయులు నిరంతరం అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల లక్ష్యాలను కేవలం మెడిసిన్, ఇంజనీరింగ్‌కే పరిమితం చేయకుండా సివిల్ సర్వీసెస్, ఇతర పోటీ పరీక్షలు, ఉన్నత విద్య, పరిశోధన రంగాల వైపు కూడా ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు చదువును మధ్యలోనే నిలిపివేయకుండా యూనివర్సిటీల్లో ఉన్నత విద్యను అభ్యసించేలా, పీహెచ్‌డీ, పరిశోధన, శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించేలా మార్గనిర్దేశం చేయాలని సూచించారు. విద్యార్థులకు అన్ని రంగాలపై అవగాహన, మంచి పట్టు కల్పించడం ద్వారా వారి కెరీర్‌కు బలమైన పునాది వేయవచ్చన్నారు.

**విద్యా ఫలితాలను మరింత మెరుగుపరచాలి**

10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో నంద్యాల జిల్లా ర్యాంకును మరింత మెరుగుపరచేందుకు విద్యా సంవత్సరం ప్రారంభమైన మొదటి రోజు నుంచే ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీలు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల భవిష్యత్తుపై తల్లిదండ్రులకు ఎలాంటి సందేహాలు లేకుండా నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా, సాధ్యమైనంత వరకు 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు. సాధారణ విధుల్లో భాగంగా పనిచేయడమే కాకుండా విద్యార్థుల అభ్యున్నతికి ప్రత్యేక కృషి చేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఆత్మకూరు మండలం కొట్టాల చెరువు పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను కేవలం 5–10 నుంచి 135కు పెంచిన ఉపాధ్యాయుడి సేవలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పురస్కారాలు అందుకున్న 45 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు, వారి కుటుంబ సభ్యులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాకు చెందిన ఉపాధ్యాయులు భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మంత్రి, కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ పి. జనార్దన్ రెడ్డి, డిఐఈఓ శంకర్ నాయక్, ఉపాధ్యాయులు, పురస్కార గ్రహీతలు, వారి కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.



# విజయవాడలో సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ ఉన్నతస్థాయి కమిటీ సమావేశంలో పాల్గొన్న కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి మరింత ప్రాధాన్యత కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ ఉన్నతస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీలకు అందుతున్న సంక్షేమ పథకాలు, వాటి అమలు తీరు, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందుతున్నాయా అనే అంశాలపై చర్చించారు.ఎస్సీ, ఎస్టీ వర్గాల విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారత, సామాజిక భద్రత, మౌలిక వసతుల అభివృద్ధి తదితర రంగాల్లో మరింత పురోగతి సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చ జరిగింది. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా అమలయ్యేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని వివరించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు చివరి లబ్ధిదారుడి వరకు చేరేలా చర్యలు తీసుకోవడంతో పాటు, వారి అభ్యున్నతికి అవసరమైన కొత్త కార్యక్రమాలు, అభివృద్ధి చర్యల పై కూడా సమావేశంలో సమాలోచనలు జరిపారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల సామాజిక, ఆర్థిక అభి వృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తూ, సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముం దుకు సాగుతున్నట్లు సమావేశం స్పష్టం చేసింది. ఈ సమావేశంలో మంత్రులు, డీఎస్‌బీవీ స్వామి , సంధ్యారాణి , ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ఎస్సీ, ఎస్టీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గర్భిణీలు, బాలింతల సంరక్షణపై ప్రత్యేక దృష్టి: డాక్టర్ వి. మల్లేష్

**బద్వేల్, సెప్టెంబర్ 5: (నంది పత్రిక)** గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందించే ఆరోగ్య సేవలను సకాలంలో అందించడంతో పాటు, వ్యాధి నిరోధక టీకాల వివరాలను అంతర్జాలంలో తప్పనిసరిగా నమోదు చేయాలని ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి. మల్లేష్ సిబ్బందిని ఆదేశించారు. తొట్టిగారిపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రం కొత్తవీధిలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని గర్భిణీల నమోదు, బాలింతల సంరక్షణ, చిన్నారుల టీకాలపై సమీక్షించారు. ప్రతి బుధవారం, శనివారం వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నిర్వహించి, వివరాలను సంబంధిత పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. మాతృ మరణాలను నివారించేందుకు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అన్నారు.అదేవిధంగా ఆడ, మగ శిశువుల నిష్పత్తిలో సమానత్వం ఉండేలా చర్యలు తీసుకోవాలని, గర్భంలో శిశువు లింగ నిర్ధారణకు పాల్పడే ఆసుపత్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఈ. మహేశ్వర్ రెడ్డి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ బి. వెంకయ్య, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్ శ్రీరామయ్య, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



# ఎల్నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అధికారులు సమగ్ర కార్యాచరణతో సిద్ధంగా ఉండాలి



### పంటల సాగులో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహించాలి

### రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు సమన్వయంతో పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, సెప్టెంబరు 05(నంది పత్రిక):-** ఎల్నినో ప్రభావం కారణంగా జిల్లాలో తక్కువ వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో దాని ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అభివృద్ధి, వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, గ్రామీణాభివృద్ధి తదితర శాఖలపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల పరిధిలో అమలవుతున్న కార్యక్రమాలు, పురోగతి, లక్ష్యాలు, భవిష్యత్ కార్యాచరణపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో సీపీఓ ప్రకాష్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఉద్యాన శాఖ అధికారి నాగరాజు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్నినో ప్రభావం కారణంగా జిల్లాలో ఇప్పటివరకు సాధారణం కంటే 64.1 శాతం లోటు వర్షపాతం నమోదైందని తెలిపారు. జిల్లాలో సుమారు 2.20 లక్షల హెక్టార్ల వ్యవసాయ భూమి ఉండగా, ఇప్పటివరకు సుమారు 1.65 లక్షల హెక్టార్లలో వివిధ పంటలు సాగు చేసినట్లు తెలిపారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకునేలా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. నీటి ఎద్దడి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరి, మొక్కజొన్న వంటి అధిక నీటి అవసరం ఉన్న పంటల సాగును తగ్గించి, శనగ, సోయాబీన్, పెసర తదితర తక్కువ నీటి అవసరం ఉన్న పంటల వైపు రైతులను ప్రోత్సహించాలని ఆదేశించారు. ముఖ్యంగా మొక్కజొన్నకు ప్రత్యామ్నాయంగా కంది సాగును ప్రోత్సహించేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ-క్రాప్ నమోదు ప్రాధాన్యతను రైతులకు వివరించాలని కలెక్టర్ ఆదేశించారు. పంట నష్టపోయిన సందర్భంలో ప్రభుత్వ పథకాల ద్వారా పరిహారం, పంట బీమా వంటి ప్రయోజనాలు పొందేందుకు ఈ-క్రాప్ నమోదు కీలకమని, పంట సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా ఈ-క్రాప్‌లో నమోదు అయ్యేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో మొత్తం 49,050 హెక్టార్ల ఉద్యాన పంటల విస్తీర్ణం ఉండగా, ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో 25,261 హెక్టార్లలో వివిధ ఉద్యాన పంటలు సాగు చేస్తున్నట్లు తెలిపారు. రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని మరింత పెంచడంతో పాటు రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మౌలిక వసతులు, మార్కెటింగ్ సదుపాయాలు అందేలా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఉద్యాన రంగ అభివృద్ధికి జిల్లాలో రూ.986.63 కోట్ల మేర నిధులు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మైనర్ ఇరిగేషన్ అభివృద్ధికి రూ.434.76 కోట్లు, మార్కెట్ మౌలిక వసతుల కల్పనకు రూ.50 కోట్లు, పంట అనంతర నిర్వహణ (పోస్ట్ హార్వెస్ట్)కు రూ.47 కోట్లు, ఫార్మ్ మెకానైజేషన్‌కు రూ.27 కోట్లు మంజూరు చేసినట్లు వివరించారు. ఈ నిధులను నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా సద్వినియోగం చేసి రైతులకు గరిష్ట ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మైక్రో ఇరిగేషన్ పథకం ద్వారా ఇప్పటివరకు 70,205 మంది రైతులు లబ్ధి పొందినట్లు కలెక్టర్ తెలిపారు. నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచేందుకు ఆధునిక నీటిపారుదల విధానాలను రైతులకు మరింత చేరువ చేయాలని సూచించారు. ఆటోమేషన్ సాంకేతికతను వినియోగించడం ద్వారా ఇంటి నుంచే పొలాలకు అవసరమైన మేరకు నీటిని విడుదల చేసుకునే సౌకర్యం అందుబాటులో ఉందని, ఈ సాంకేతికతపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అర్హత కలిగిన ఎస్సీ, ఎస్టీ రైతులకు నిబంధనల మేరకు వంద శాతం సబ్సిడీ ప్రయోజనం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం పశుసంవర్ధక శాఖ, ప్రజారోగ్యం, గ్రామ పంచాయతీలు, డ్వామా తదితర శాఖల పనితీరు, అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, లక్ష్యాల సాధన, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై జిల్లా కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. ప్రతి శాఖ తమ పరిధిలోని కార్యక్రమాలను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేసి, ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సమర్థవంతంగా అందేలా సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.



# నంద్యాలలో 42 నుంచి 52 వార్డులుగా పునర్విభజన

### వార్డుల సరిహద్దులపై ప్రజల నుంచి సలహాలు, సూచనలు, అభ్యంతరాలకు ఆహ్వానం

### సెప్టెంబర్ 5 నుంచి 11 వరకు అభిప్రాయాల సమర్పణకు అవకాశం



**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 05(నంది పత్రిక):-** నంద్యాల పురపాలక సంఘంలో ప్రస్తుతం ఉన్న 42 వార్డులను 52 వార్డులుగా పునర్విభజించే ప్రక్రియకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలు, ప్రజల నుంచి సలహాలు, సూచనలు, అభ్యంతరాల స్వీకరణ తదితర అంశాలపై కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మున్సిపల్ కమిషనర్ బండి శేషన్నతో శనివారం చర్చించారు. కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు సర్క్యులర్ ఆర్.ఓ. నెం.13032/2/2026/హెచ్ 1-2, తేదీ 01-09-2026 ద్వారా, అలాగే గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారు డబ్ల్యూ .పి .నెంబర్ .15045/2026లో తేదీ 03-09-2026న జారీ చేసిన ఉత్తర్వుల మేరకు నంద్యాల పురపాలక సంఘంలోని ప్రస్తుత 42 వార్డులను 52 వార్డులుగా పునర్విభజించేందుకు కొత్త షెడ్యూల్ జారీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ కలెక్టర్ కు నివేదించారు. ఈ మేరకు ఫారం నెం.1 / రూల్ 4(ఐ) నోటిఫికేషన్ ద్వారా ప్రతిపాదిత వార్డుల సరిహద్దులపై ప్రజల నుంచి సలహాలు, సూచనలు మరియు అభ్యంతరాలను 7 రోజుల వ్యవధిలో, అనగా 05-09-2026 నుంచి 11-09-2026 వరకు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం వార్డుల సరిహద్దుల వివరణతో కూడిన ఫారం నెం.1 / రూల్ 4(ఐ) నోటిఫికేషన్ ప్రతులను జిల్లా కలెక్టర్ కార్యాలయం - నంద్యాల, రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం - నంద్యాల, తహసీల్దార్ కార్యాలయం - నంద్యాల, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం - నంద్యాల, ఎంపీడీవో కార్యాలయం - నంద్యాల, హెడ్ పోస్టాఫీసు మరియు నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. నంద్యాల పురపాలక సంఘ పరిధిలోని ప్రజలు ప్రతిపాదిత వార్డుల సరిహద్దులను పరిశీలించి, తమకు ఏవైనా సలహాలు, సూచనలు లేదా అభ్యంతరాలు ఉంటే వాటిని సంబంధిత ఆధారాలతో సహా 05-09-2026 నుంచి 11-09-2026 లోపు మున్సిపల్ కమిషనర్, నంద్యాల పురపాలక సంఘం కార్యాలయంలో లిఖితపూర్వకంగా సమర్పించాలని మున్సిపల్ కమిషనర్ కోరారు. వార్డుల పునర్విభజన ప్రక్రియలో నిర్దేశిత నిబంధనలు, నోటిఫికేషన్‌లో పేర్కొన్న విధివిధానాలు మరియు గడువును కచ్చితంగా పాటిస్తూ, ప్రజల నుంచి అందే అభిప్రాయాలను నిబంధనల ప్రకారం పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

# కూటమి ప్రభుత్వము విద్యారంగానికి పెద్దపీటకి నిదర్శనం

### ఆత్మకూరులో కేజీబీవీ నూతన భవనాన్ని ప్రారంభించిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



**నంది పత్రిక ఆత్మకూరు..** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గంఆత్మకూరులో నూతన భవనాన్ని ఒక కోటి 60 లక్షలతో వ్యయంతో అధునాతన వసతులతో అందుబాటులోకి తీసుకువచ్చి కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాలను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రారంభించి ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థిని వారి తల్లిదండ్రులు పిల్లలను చదివించే స్తోమత లేక విద్యార్థినిల చదువు మధ్యలో ఆపకుండా బాగా చదివించాలని తెలియజేశారు విద్యార్థినిలు చదువుకోవడానికి కూటమి ప్రభుత్వము ఉచిత టెస్ట్ బుక్కులు నోర్సులు స్కూల్ డ్రెస్ బ్యాగులు అందిస్తుంది కావున విద్యార్థినిలు బాగా చదువుకొని ప్రయోజకులు కావాలన్నారు ఈ కార్యక్రమంలో కేజీబీవీ హెచ్ ఓ కళాశాల సిబ్బంది గ్రామ మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వెలుగోడులో కులాల వారీగా ఓటర్ వాలిడేషన్ పూర్తి

### 40 బూత్‌లు.. 21,842 మంది ఓటర్లు

### గ్రామసభలో వివరాలు వెల్లడించిన సెక్రటరీ ఇర్ఫాన్



**వెలుగోడు సెప్టెంబర్ 05 (నంది పత్రిక):** వెలుగోడు పట్టణంలో కులాల వారీగా ఓటర్ వాలిడేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయినట్లు గ్రామ కార్యదర్శి ఇర్ఫాన్ తెలిపారు. శనివారం స్థానిక 1వ నంబర్ సచివాలయంలో స్పెషలాఫీసర్ స్వాతి అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ఓటర్ల జాబితా వాలిడేషన్‌ను పూర్తి చేసి, సంబంధిత వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి ఇర్ఫాన్ మాట్లాడుతూ.. ఓటర్ల పరిపాలనా సౌలభ్యం కోసం వెలుగోడు పట్టణాన్ని మొత్తం 20 వార్డులుగా విభజించి, 40 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సగటున ప్రతి బూత్ పరిధిలో 1,092 మంది ఓటర్లు ఉంటారని పేర్కొన్నారు.

**కులాల వారీగా ఓటర్ల లెక్కలు:** బీసీ ఓటర్లు: 14,866 , ఓసీ ఓటర్లు: 3,775
ఎస్సీ ఓటర్లు: 2,392 , ఎస్టీ ఓటర్లు: 809 , మొత్తం ఓటర్లు: 21,842

సమావేశానికి హాజరైన వివిధ రాజకీయ పార్టీల నాయకులతో మాట్లాడి, ప్రస్తుత ఓటర్ల జాబితాపై ఉన్న అభ్యంతరాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మండ్ల శంకర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ ఖలీల్ ఖాన్, వైఎస్సార్సీపీ నాయకులు ఇలియాస్ ఖాన్, అచ్చయ్య, రమణ, జనసేన నాయకుడు షాలు భాషతో పాటు పలువురు స్థానికులు, అధికారులు పాల్గొన్నారు.

# ఒక మంచి ఉపాధ్యాయుడు... ఒక తరాన్ని తీర్చిదిద్దగలడు.

### విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకమైంది.

### ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తన గురువు బత్తెన మల్లారెడ్డి (95)ని సన్మానించి... ఆశీర్వాదం తీసుకున్న రెడ్యం.



**కడప నంది పత్రిక ప్రతినిధి సెప్టెంబర్ 05** ఒక మంచి ఉపాధ్యాయుడు ఒక తరగతిని మాత్రమే కాదు... ఒక తరాన్ని తీర్చిదిద్దగలడని వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి కొనియాడారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువు పదవి విరమణ చేసిన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బత్తెన మల్లారెడ్డిని ఖాజీపేటలోని వారి స్వగృహంలో కలసి శనివారం సాయంత్రం ఘనంగా సన్మానించిన రెడ్యంను తన గురువు బత్తెన మల్లారెడ్డి ఆశీర్వదించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం రెడ్యం మాట్లాడుతూ ఉపాధ్యాయుడు కేవలం పాఠ్యంశాలను బోధించడమే కాకుండా, విద్యార్థులకు జ్ఞానం, క్రమశిక్షణ, ఉన్నత విలువలు, ఆత్మవిశ్వాసంతో పాటు సరైన మార్గాన్ని చూపిస్తారని... ఒక విద్యార్థిని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకమైందని ఆయన ప్రశంసించారు. భారత తొలి ఉపరాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త అయినా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జన్మదినాన్ని ప్రతి ఏటా సెప్టెంబర్ 5న భారతదేశంలో ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటారని ఆయన వివరించారు. ఈ సందర్భంగా తమ జ్ఞానాన్ని, సమయాన్ని, అనుభవాన్ని విద్యార్థుల అభివృద్ధికి అంకితం చేస్తున్న ప్రతి ఉపాధ్యాయుడికి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు రెడ్యం తెలిపారు.

# సీఎం విద్యాశాఖ మంత్రి చేతుల మీదుగా వెంకటేశ్వర్లకి ఉత్తమ అవార్డు

### సీఎం చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా కే వెంకటేశ్వర్లకి రాష్ట్ర ఉత్తమ అవార్డు.

**నంది పత్రిక ఆత్మకూరు..** నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం కొట్టాలచెరువు మండల ప్రజా పరిషత్ ప్రధాన ఉపాధ్యాయుడు కే వెంకటేశ్వర్లు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది కే వెంకటేశ్వర్లు స్కూలు విద్యార్థులకు విద్యార్థినులకు తన సొంత నిధులతో ఐడి కార్డులు తయారు చేయించి విద్యార్థిని విద్యార్థులకు అందజేసినాడు అదేవిధంగా తన స్కూలు నందు డ్రాప్ అవుట్ విద్యార్థులలో కాకుండా చూసుకున్నాడు కే వెంకటేశ్వర్లకి రాష్ట్ర ఉత్తమ అవార్డు రావడం తో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అభినందనలు తెలియజేశారు



# భారతదేశ భవిష్యత్ నిర్మాతలు ఉపాధ్యాయులే.



**బేతంచెర్ల సెప్టెంబర్ 5 ( నందిపత్రిక ).** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని, బేతంచెర్ల మండలం గొరుమాను కొండ గ్రామ పరిధిలో గల ఎపి మోడల్ స్కూల్ నందు,జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ టి.మరియదాస్ అధ్యక్షతన శనివారం అద్భుతంగా నిర్వహించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డాక్టర్. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి ఉపాధ్యాయు లందరూ నమస్కరించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ సేవలను కొనియాడుతూ, నేటి సమాజంలో ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు సర్వేపల్లి రాధాకృష్ణను స్ఫూర్తిగా తీసుకొని బోధనలో ముందుకు వెళ్లాలని, రాష్ట్ర సీ.ఎం అయినా దేశ పీ.ఎం అయినా నాలుగు తరగతి గోడల మధ్య ఉపాధ్యాయుని చేతిలోనే నిర్మితమవుతారని, దేశ భవిష్యత్ కోసం మంచి పునాదులు వేసి మంచి ఇటుకలను మారతారని ప్రిన్సిపాల్ మరియ దాసు తెలియజేశారు. ఉపాధ్యాయుడు నవ సమాజ నిర్మాణ ప్రదాతగా,విద్యార్థుల అభివృద్ధికి సంస్కర్తగా,ప్రగతి శీలంగా ఉంటేనే సమాజం భావన నవజీవనంగా ఉంటుందని ఉపాధ్యాయులు మరియు అవధాని గంగుల నాగరాజు తెలిపారు. పేద పిల్లల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులను విద్యార్థులందరూ సగౌరవంగా సన్మానించి గురువుల సేవను కొనియాడారు. పూల బాటలో ఉపాధ్యాయుల నడిపించి నవ్వుల నావలో మా జీవితాలను ఆనందమయంగా చేయాలని విద్యార్థులు తమ కవితా గానాల ద్వారా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



# ఏపీలో మున్సిపల్ పోరుకు కొత్త రూల్స్.. బ్యాలెట్ బదులు ఈవీఎంలు

ఆంధ్రప్రదేశ్‌లో జరగబోయే మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. దశాబ్దాలుగా కొనసాగుతున్న బ్యాలెట్ పత్రాల విధానానికి స్వస్తి పలికి, ఇకపై ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు (ఈవీఎంలు) వాడాలని నిర్ణయించింది. ఓటర్లకు తొలిసారిగా 'నోటా' (నన్ ఆఫ్ ది ఎబౌవ్) ఆప్షన్‌ను కూడా అందుబాటులోకి తెచ్చింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శనివారం నూతన నిబంధనలతో కూడిన మూడు కీలక జీవోలను జారీ చేసింది.

డిప్యూటీ మేయర్ ఎన్నికకు సంబంధించి ప్రభుత్వం కఠిన నిబంధనలను ప్రవేశపెట్టింది. మున్సిపల్ కార్పొరేషన్ తొలి సమావేశం జరిగిన 15 రోజుల్లోగా డిప్యూటీ మేయర్ ఎన్నిక పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఎన్నికకు ఒకరోజు ముందే పార్టీలు తమ కౌన్సిలర్లకు విప్ జారీ చేయాలి. విప్‌ను ధిక్కరించిన వారి సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేస్తారు. ఒకవేళ ఓట్లు సమానంగా వస్తే, లాటరీ ద్వారా విజేతను ప్రకటిస్తారు. ఏదైనా కారణంతో డిప్యూటీ మేయర్ పదవి ఖాళీ అయితే, ఆరు నెలల్లోగా ఉప ఎన్నిక నిర్వహించాల్సి ఉంటుంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# ఉత్తమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం





**ప్రముఖ పారిశ్రామికవేత్త టీఎంసీ వేణుగోపాల్**

**శిష్యులు ఉన్నత స్థానాల్లో ఉంటే గురువుల ఆనందం కొలవలేనిది**

**రిటైర్డ్ ప్రిన్సిపాల్ శంకర్ రెడ్డి**

**డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శాలు ఆచరణీయం**

**ప్రముఖ పారిశ్రామికవేత్త టీఎంసీ వేణుగోపాల్**

**రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం**

ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 5 నంది పత్రిక

ఉత్తమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని సమాజంలో ఎన్ని వృత్తులు ఉన్నా ఉపాధ్యాయ వృత్తికి ఉన్న గౌరవం అద్వితీయమైనదని రోటరీ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ టీఎంసీ వేణుగోపాల్ అన్నారు. శనివారం నాడు

ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ టీఎంసీ వేణుగోపాల్ రోడ్ రోటరీ క్లబ్ ప్రధాన కార్యదర్శి గాండ్ల చంద్ర సేన ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన రిటైర్డ్ ఉపాధ్యాయులు నందీశ్వర శాస్త్రి సంజీవరెడ్డి రాధాకృష్ణ మహమ్మద్ లను పూలమాలలు శాలువాలతో రోటరీ క్లబ్ సభ్యులందరూ కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రిన్సిపాల్ రోటరీ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుడు తన విద్యార్థులను కన్నబిడ్డలా చూసే గొప్పతనం ఉపాధ్యాయులకు ఉంటుందన్నారు. తల్లిదండ్రులను చూసి పిల్లలు ఏ విధంగా నడవడిక నేర్చుకుంటారు అదేవిధంగా గురువులను చూసి నడివిడికను రూపొందించుకుంటారని కనుక ఉపాధ్యాయులు ఎంత ఆదర్శంగా ఉంటే విద్యార్థులు వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్తారని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి మహోన్నత మైనదని ఆయన తెలిపారు.

బందారు దస్తగిరి, బ్యాంకు కె.వి సుబ్బారెడ్డి మా టీవీ ప్రసాద్ నిచ్చెన మెట్ల రామయ్య క్లబ్ మాజీ అధ్యక్షులు టీఎస్ సత్యనారాయణ రోటరీ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి బైసాని రవి ప్రకాష్ ప్రసంగించారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ విద్యార్థులను మహోన్నత మూర్తులుగా తీర్చిదిద్దేది గురువులేనని వారన్నారు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమం ఘనమైనదని తెలిపారు

ఈ కార్యక్రమంలో

బ్యాంకు బాలిరెడ్డి

తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన జన్మదిన సంబరాలు

**నాగ మల్లేశ్వర రెడ్డికి అడుగడుగునా నీరాజనం**

**కేక్ కటింగ్ లు సేవా కార్యక్రమాలు గురువులకు సన్మానాలు చేసిన అన్నెం నాగ మల్లేశ్వర రెడ్డి**





నంది పత్రిక (సిరివెళ్ల) : సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామానికి చెందిన అన్నెం నాగమల్లేశ్వరరెడ్డి జన్మదిన వేడుకలు అంబరాన్ని అంటాయి పలు గ్రామాలలో నాగ మల్లేశ్వర రెడ్డి అభిమానులు శ్రేయోభిలాషులు ఆధ్యాత్మిక గురువులు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు పలువురు భక్తులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో ఆయన పుట్టిన రోజు వేడుకల సందర్భంగా నీరాజనం పలికారు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు పట్టు శాలువ కప్పి పూలు పండ్లు సమర్పించి ఆశీర్వాదం తీసుకున్నారు అనంతరం కోటపాడు గ్రామం తో పాటు పలు గ్రామాలలో నాగ మల్లేశ్వర రెడ్డి అభిమానులు భారీ కేక్ కటింగ్లు నిర్వహించి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా పుట్టినరోజు వేడుకల సందర్భంగా పలు దేవాలయాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో భోగభాగ్యాలతో అఖండ రాజయోగంతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఇటువంటి ఘనమైన పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు ఆయన అభిమానులు తెలియజేశారు.

## ఉద్యోగులకు రావాల్సిన అలవెన్సల పట్ల సిఎం చంద్రబాబు నాయుడు ప్రకటనపై హర్షం



ఆళ్లగడ్డ ప్రతినిధి, సెప్టెంబర్ 5, నంది పత్రిక ఉద్యోగులకు రావాల్సిన అలవెన్సుల పై సి ఎమ్ చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటన పట్ల ఏపీఎన్జీజీవోస్ రాష్ట్ర సహాధ్యక్షులు వి దస్తగిరి రెడ్డి, ఆళ్లగడ్డ తాలూకా జేఏసీ, ఏపీఎన్జీవోస్ అసోసియేషన్ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక అసోసియేషన్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాలు ఉద్యోగులలో ఆనందాన్ని కలిగించాయన్నారు. 12వ పిఆర్సీ నియామకానికి అంగీకారం తెలుపడం, రెండు డిఎలు ఈ ఏడాది అక్టోబర్ 1 నుంచి చెల్లింపు చేస్తామని తెలుపడం సంతోషం అన్నారు. అలాగే 2024, 2025 డీఏలు విడుదల చేయడం, 2022 సంవత్సరానికి సంబంధించి సరెండర్ లీవ్స్ వచ్చే సంక్రాంతికి అకౌంట్ లో వేయడానికి అంగీకారం తెలుపడం, పోలీసులకు 1 అడిషనల్ సరెండర్ లీవ్ ఈ దసరాకి చెల్లింపు చేస్తామనడం ఉద్యోగులకు ఎంతో మేలు అన్నారు. అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ జనవరి 2027 నుంచి ఇచ్చేందుకు నిర్ణయం తీసుకోవడం, 70 ఏళ్లు దాటిన వారికి 10 శాతం, 75 ఏళ్లు దాటిని వారికి 15 శాతం మేర అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ వర్తింపు చేయడం, ఎంప్లాయిస్ హెల్త్ స్కీంను స్ట్రీమ్ లైన్ వచ్చే నెల నుంచే ఏ నెలకు ఆ నెల ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ కు చెల్లింపునకు అంగీకారం తెలుపడం వంటి నిర్ణయాల కారణంగా ప్రతి ఏడాది రూ.2880 కోట్లు ఖర్చు అయినా సానుకూల నిర్ణయం తీసుకోవడం ఉద్యేపగులలో హర్షం వ్యక్తమైందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ తాలూకా జేఏసీ నాయకులు నాగార్జున రెడ్డి, బాలస్వామి, పి ఆర్ టి యు నాయకులు భార్గవ్, ఎస్ టి యు నాయకులు లక్ష్మీ నరసయ్య, శివచంద్రారెడ్డి, శివశంకర్, రణధీర, నరసింహారావు, చెన్నకేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రామాలయానికి దేవతా విగ్రహాలు విరాళం




బనగానపల్లె సెప్టెంబర్ 5నందిపత్రిక బనగానపల్లె మండలం పలుకూరు గ్రామంలో స్థానిక రామాలయం కు గ్రామానికి చెందిన కంబగౌని సుబ్బరాయుడు గౌడ్ లక్ష రూపాయలు విలువైన శ్రీరాముడు సీతా లక్ష్మణుడు ఆంజనేయస్వామి విగ్రహాలను విరాళంగా సమర్పించారు. ఈ సందర్భంగా జే కే ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జే ఎస్ ఎస్ బ్రహ్మానంద చారి ఆయనను ఘనంగా సన్మానించారు అనంతరం బ్రహ్మానంద చారి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత దేవాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మీరు కాశీ తిరుపతిలో దానం చేస్తే ఎటువంటి పుణ్యం వస్తుందో ఇక్కడ దానం చేసిన అటువంటి పుణ్యం వస్తుంది అన్నారు మొదట ఉత్సవ విగ్రహాలకు ప్రముఖ వేద పండితుడు శ్రీకాంత్ శర్మసిసే ప్రత్యేక పూజలు కంభగోని సుబ్బరాయుడు గౌడు కేఈ వెంకటసుబ్బయ్య గౌడ్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాం పుల్లారెడ్డి బీసీ నాయకుడు కే శివకృష్ణ కంభగోని సురేష్ గౌడ్ గడే కార్య అంజి మరియు భక్తబృందం కంభగోని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చిన్న విగ్రహాలతో వినాయక చవితి చేసుకుందాం

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**



కర్నూల్ సిటీ నంది పత్రిక ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న నీటి కొరత పరిస్థితుల దృష్ట్యా ఈ ఏడాది వినాయక చవితి వేడుకలను చిన్న విగ్రహాలతో నిర్వహించుకుని, నిమజ్జన కార్యక్రమాన్ని ఇంటి వద్దే సులభంగా చేసుకునేలా గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, భక్తులు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సుంకేసుల జలాశయంలో నీటి నిల్వలు పూర్తిస్థాయిలో తగ్గిపోయిన నేపథ్యంలో నగరానికి తాగునీటిని అందించడానికే ప్రాధాన్యత ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల కారణంగా నీటి లభ్యత తగ్గిందని తెలిపారు. తాగునీటి అవసరాలకే సరిపడా నీరు ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో నిమజ్జన కార్యక్రమాలకు పెద్ద మొత్తంలో నీటిని వినియోగించడం సాధ్యం కాదని పేర్కొన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, భక్తులు గరిష్టంగా 1 నుంచి 1.5 అడుగుల పరిమాణంలో ఉండే చిన్న వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పెద్ద విగ్రహాలకు కొత్తగా ఆర్డర్లు ఇవ్వవద్దని, ఇప్పటికే ఆర్డర్లు ఇచ్చిన వారు వీలైతే వాటిని రద్దు చేసుకోవాలని కోరారు. చిన్న విగ్రహాలను బకెట్ లేదా టబ్‌లో నిమజ్జనం చేసుకునేలా ఎంపిక చేసుకోవాలని తెలిపారు. విగ్రహాల ఏర్పాటు సాధ్యం కాని వారు వినాయకుని చిత్రపటాలతో పూజలు నిర్వహించుకోవచ్చన్నారు. ఇప్పటికే పెద్ద విగ్రహాలు తయారై వచ్చి ఉంటే వాటిని నిమజ్జనం చేయకుండా భద్రపరిచి వచ్చే ఏడాది వినాయక చవితి వేడుకల్లో వినియోగించుకునేలా సహకరించాలని కమిషనర్ కోరారు. ఇందుకోసం విగ్రహాలను భద్రపరిచేందుకు అవసరమైన ప్రదేశాన్ని నగరపాలక సంస్థ తరపున చూపిస్తామని తెలిపారు. మంత్రి టి.జి. భరత్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సూచనలు, నిర్ణయాలకు అనుగుణంగా తాగునీటి సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని కమిషనర్ పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితులను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకుని సహకరించాలని, భక్తిని కొనసాగిస్తూ నీటిని పొదుపు చేసే విధంగా వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## జ్ఞానమనే దివ్య జ్యోతిని వెలిగించే వారు ఉపాధ్యాయులే...

**సమాజ మార్గం నిర్దేశకులు ఉపాధ్యాయులు**

**విద్యార్థికి తొలి గురువు ఉపాధ్యాయుడే**



జూపాడుబంగ్లా, సెప్టెంబర్: 5: (నంది పత్రిక ) సమాజ మార్గ నిర్దేశకులు భావితరాల నిర్మాతలు భవితరాలనే మాటలు ఉపాధ్యాయులు లేనని ఎంఈఓ చిన్న మద్దిలేటి అన్నారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జంగాల పేట స్కూల్లో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనముగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ చిన్న మద్దిలేటి మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో ఉపాధ్యాయుల ప్రేరణ మార్గదర్శకత్వం ఎంతో ముఖ్యమో చెప్పలేమన్నారు. జీవితంలో అనుకున్న లక్ష్యం సాధించడానికి, ఎదగడానికి, విద్యనే సహాయపడుతుంది న్నారు. దేశానికి ఐఏఎస్, ఐపీఎస్, అధికారులు. వివిధ రంగాల వారిని అందించే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దుతున్నారని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు ఏదో ఒక విషయంలో గొప్పగా ఉంటారని అందుకే వారు ఉత్తములేనని పేర్కొన్నారు. బోధన, బోధ నేతర సిబ్బందికి జ్ఞాపకలు ఇచ్చి సత్కరించారు. విద్యా సంవత్సరంలో పదవి విరమణ చేసిన హెచ్ఎం ను ఘనంగా సన్మానించారు. 1. ఎన్ మాధవి, 2. సి హెచ్ లక్ష్మీదేవి, 3. ఎస్. అజీమ్ 4. ప్రభాకర్, 5. రామకృష్ణారెడ్డి, 6. దేవదానం హెచ్ఎం, టీచర్లను మరియు ఎంఈఓ చిన్న మద్దిలేటి ని శాలువులు, మెమెంటోలు, పండ్లతో ఘన సత్కారం చేశారు. ఈ వేడుకల్లో భాగముగా ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని తెలియజేస్తూ పలువురు ఉపాధ్యాయులు స్ఫూర్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని మరియు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు





## అంగన్వాడి ఆయా నియామకానికి దరఖాస్తు చేసుకోండి.. ఐసిడిఎస్ సిడిపిఓ

చాగలమర్రి సెప్టెంబర్ 5 నంది పత్రిక ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని చాగలమర్రి మండలంలో అంగన్వాడి ఆయాల నియామకానికి మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తు కోరుచున్నట్లు ఐ సి డి ఎస్ సి డి పి ఓ శనివారం తెలిపారు. చిన్న బోధనంలో బీసీసీ అభ్యర్థులు, ముత్యాలపాడు నాలుగో సెంటర్ కు జనరల్, కేటగిరి అభ్యర్థులు, చింతలచెరువు ఒకటో సెంటర్ కు జనరల్, చాగలమర్రి 17వ సెంటర్ కు బి సి డి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు అలాగే నియోజకవర్గంలోని చాకరాజు వేముల, అర్జునపురం, వీరారెడ్డి పల్లె, గోవింద పల్లె, వెలుగల పల్లె, దాసర పల్లె, ముత్తలూరు, దొర్నిపాడు గ్రామాలలో అర్హత కలిగిన మహిళలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులై, 25 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు వయసు కలిగిన మహిళలు స్థానికురాలుగా ఉండి వివాహితురాలు గా ఉండాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రం ఎస్ఎస్సి మార్కు లిస్టు తీసి నివాసస్థల దృపత్రం తప్పక కలిగి ఉండాలన్నారు, వితంతువులైతే భర్త చనిపోయిన మరణ ధ్రువీకరణ పత్రం సమర్పించాలన్నారు. వికలాంగులు అయితే వికలాంగ ధ్రువీకరణ పత్రం దరఖాస్తుతో జతపరచాలన్నారు. ఆధార్ కార్డు రేషన్ కార్డు దరఖాస్తు వెంట అవసరమాకు దుర్వి పత్రాలు జిరాక్స్ కాపీలు సెల్ఫ్ అటాస్టేట్ కాపీలు ఉండవలెనని తెలిపారు. దరఖాస్తులను సిడిపిఓ కార్యాలయం 5వ తేదీ సెప్టెంబర్ 2026 ఉదయం 10:30 నిమిషాల నుండి 18.9.2026 సాయంత్రం ఐదు గంటల లోపు కార్యాలయ పనివేళలో సమర్పించాలన్నారు.

## ఉత్తమ అధ్యాపకుడు పిచ్చల మల్లేశ్వర్ రెడ్డికి ఉత్తమ పురస్కారం



ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 5 నంది పత్రిక ఆళ్లగడ్డ పట్టణ వై పి పి ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల- తెలుగు అధ్యాపకుడిగా పనిచేస్తున్న పిచ్చల మల్లేశ్వర రెడ్డి కి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడి పురస్కారం లభించింది ఈ సందర్భంగా శనివారం నాడు నంద్యాల జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.జనార్దన్ రెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి శంకర్ నాయక్ , జిల్లా కలెక్టర్ శ రాజకుమారి గనియా మరియు న్యాయశాఖ, మైనారిటీ శాఖ మంత్రులు ఎన్ ఎం డి. ఫరూక్ ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా పూలమాలతో కాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ తదితర ప్రాంతంలోని అధ్యాపకులు ఉపాధ్యాయులు రోటరీ క్లబ్ సభ్యులు తదితరులు ఉత్తమ పురస్కార గ్రహీత పిచ్చల మల్లేశ్వర్ రెడ్డిని పలువురు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు

## ఉపాధ్యాయ దినోత్సవం న గురువులకు సన్మానం

కోవెలకుంట్ల సెప్టెంబర్ 5 నంది పత్రిక దేశ మాజీ ఉపరాష్ట్రపతి ఉపాధ్యాయుడు అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆనవాయితీగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న ఉపాధ్యాయ దినోత్సవాన్ని శనివారం ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. దొర్నిపాడు మండలం క్రిష్టిపాడు గ్రామ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు ఘన సత్కారం జరిగింది గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు పాఠశాల మాజీ కమిటీ చైర్మన్లు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు . ఈ సన్మాన కార్యక్రమంలో ప్రస్తుతం అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులతో పాటు గతంలో పాఠశాలలో పనిచేసి బదిలీ పై వెళ్లిన ప్రధాన ఉపాధ్యాయులు నాగరాజు ఉపాధ్యాయులు జనార్దన్, ముస్తఫాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్షుమయ్య ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ సామాన్యుడి నుండి అసమాన్యుడుగా ఎదిగి దేశ అత్యున్నత స్థానాన్ని అధిరోహించి దేశ ప్రజలందరికీ సేవ చేశారని అయితే ఆయన ఒక సామాన్య ఉపాధ్యాయుడిగా ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దారన్నారు ఆయన స్ఫూర్తితో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం విద్యార్థులైన మీలో కూడా స్ఫూర్తిని నింపాలని విద్యార్థులకు సూచించారు .కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం నాయకులు వెంకటరామిరెడ్డి మాజీ ఎంపీటీసీ సభ్యులు మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ ఓబులేసు, కమిటీ సభ్యులు కట్టుబడి బాషా తదితరులు పాల్గొన్నారు.



# గురుపూజోత్సవం ఘనంగా నిర్వహణ గురువుల సేవలు చిరస్మరణీయం






## సమాజంలోని ప్రతి సామాన్య బిడ్డ ఉన్నత విద్యను అభ్యసించేలా చేయటమే ప్రభుత్వ లక్ష్యం.

## గురువే జ్ఞానానికి మార్గదర్శి

## గురువు చూపిన మార్గమే విద్యార్థి భవిష్యత్తుకు బాట

## కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం, సెప్టెంబర్ 5, నంది పత్రిక** విద్యతో విజ్ఞానాన్ని, విలువలతో వ్యక్తిత్వాన్ని అందించి దేశానికి, సమాజానికి భావి పౌరులను తీర్చిదిద్దే మహత్తర బాధ్యత ఉపాధ్యాయులదే అని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పశ్చిమగోదావరి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ ఆహ్వానం" కార్యక్రమాన్ని శనివారం భీమవరం జె.పి. రోడ్‌లోని ఆనంద్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ మాట్లాడుతూ నవ సమాజ నిర్మాణ స్థాపనలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. ప్రస్తుత ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో విద్యార్థులకు ఆధునిక విద్యతో పాటు విలువలతో కూడిన విద్య అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఒక మంచి ఉపాధ్యాయుడు ఒక విద్యార్థి జీవితాన్ని మాత్రమే కాదు ఒక కుటుంబాన్ని, సమాజాన్ని, చివరకు దేశ భవిష్యత్తును మార్చగలరు అని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తక పరిజ్ఞానాన్ని అందించడంతో పాటు, వారిలో క్రమశిక్షణ, నైతిక విలువలు, దేశభక్తి, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులకు ఏ రంగాల పట్ల ఆసక్తి ఉన్నదో గుర్తించి వారిని ఆ రంగాలలో నిష్ణాతులు అయ్యేవిధంగా ప్రోత్సహించి శిక్షణ ఇవ్వాలని అన్నారు. విద్యార్థులకు సాంకేతిక రంగాల వైపు ఆసక్తి కలిగే విధంగా ఉపాధ్యాయులే మార్గదర్శకులుగా ఉండి ప్రోత్సహించి భవిష్యత్తు అవకాశాలకు సిద్ధం చేయాలని ఉపాధ్యాయులను కోరారు. గురువులను గౌరవించడం భారతీయ సంస్కృతిలో అంతర్భాగమని, గురువుల పట్ల గౌరవభావాన్ని విద్యార్థులు ఎల్లప్పుడూ కొనసాగించాలని సూచించారు.

**కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమన్నారు.**

విద్యార్థుల విజయమే ఉపాధ్యాయుల నిజమైన విజయం అని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, బాధ్యత, దేశభక్తి, సామాజిక స్పృహ వంటి లక్షణాలను పెంపొందించాలని పేర్కొన్నారు. ఒక విద్యార్థి భవిష్యత్తుకు తల్లిదండ్రులు పునాది వేస్తే, ఆ విద్యార్థి ప్రతిభను వెలికితీసి ఉన్నత శిఖరాలకు చేర్చేది ఉపాధ్యాయులేనని అన్నారు. సమాజంలో ఉపాధ్యాయులకు ఎప్పటికీ ప్రత్యేక గౌరవం ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఉపాధ్యాయులు నూతన బోధనా పద్ధతులను అవలంబించాలని కోరారు. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, డిజిటల్ విద్య, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. సభకు అధ్యక్షత వహించిన భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ సమాజంలోని ప్రతి సామాన్య బిడ్డ ఉన్నత విద్యను అభ్యసించేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును నిర్మించేది ఉపాధ్యాయులే అని అన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమైనదని అన్నారు. తాను సాధించిన ప్రతి విజయానికి తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుల ఆశీస్సులు, మార్గదర్శకత్వం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. విద్య నేర్పిన గురువులను, కన్న తల్లిదండ్రులను, సమాజాన్ని ఎన్నడు విస్మరించకూడదని హితవు పలికారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, లక్ష్య సాధన వైపు నడిపించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు గురువులను గౌరవిస్తూ, వారు చూపిన మార్గంలో క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు పాఠ్యపుస్తక పరిజ్ఞానంతో పాటు సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, సృజనాత్మకత, సమస్య పరిష్కార సామర్థ్యం వంటి నైపుణ్యాలు అవసరమని శాసన సభ్యులు అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రతిభకు అనుగుణంగా వారిని ప్రోత్సహించాలని కోరారు.

కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక సంస్థ కమిషన్ పీతల సుజాత మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే సువర్ణ అవకాశం ఉపాధ్యాయులదే అని అన్నారు. విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలబెట్టేది గురువులేనని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి కాన్వెంట్ చదువులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేయడమైనదని అన్నారు.

తొలుత కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక సంస్థ కమిషన్ పీతల సుజాత కార్యక్రమానికి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురును ఆకట్టుకున్నాయి. గురువుల గొప్పతనం, విద్య ప్రాధాన్యత, భారతీయ సంస్కృతి, దేశభక్తి తదితర అంశాలను ప్రతిబింబించేలా విద్యార్థులు నృత్యాలు, పాటలు ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థుల ప్రతిభను కేంద్ర మంత్రి, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు అభినందించారు.

**ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం:-** గురుపూజోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 65 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. విద్యార్థుల అభ్యసన ప్రమాణాలను మెరుగుపరచడం, పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం, వినూత్న బోధనా పద్ధతులను అమలు చేయడం వంటి అంశాల్లో విశేష సేవలు అందించిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అభినందించారు. ఉపాధ్యాయులు తమ అనుభవాలను, ఉత్తమ బోధనా పద్ధతులను పరస్పరం పంచుకుని జిల్లాలో విద్యా ప్రమాణాలను మరింత పెంచేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి పి.వి.ఎన్. అనిల్ కుమార్, సమగ్ర శిక్ష అధికారి శ్యాంసుందర్, విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.








# రైతుల సమక్షంలోనే రీసర్వే నిర్వహించాలి

**రీ-సర్వే తో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం**

**రాష్ట్ర సర్వే, సెటిల్మెంట్ మరియు ల్యాండ్ రికార్డ్స్ డైరెక్టర్ రోణశీకి కుర్మనాధ్**



రీసర్వే ఆకస్మిక తనిఖీలో సూచనలు చేస్తున్న రాష్ట్ర సర్వే సెటిల్మెంట్ అండ్ లాండ్ రికార్డ్స్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్

**ఇబ్రహీంపట్నం బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 5; నంది పత్రిక** భూముల్లో నిర్వహిస్తున్న రీసర్వేల్లో రైతులను భాగస్వాములను చేసేలా ముందుగానే సమాచారం అందించి వారి సమక్షంలోనే సర్వే నిర్వహించాలని, ఈ కేవైసీ తప్పనిసరిగా నమోదు చేయాలని రాష్ట్ర సర్వే, సెటిల్మెంట్ అండ్ లాండ్ రికార్డ్స్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ అన్నారు. శనివారం ఉదయం ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న రీ సర్వే కార్యక్రమాన్ని ఆయన జిల్లా రెవిన్యూ, సర్వే అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతుల సమక్షంలో సర్వే జరగడంతో అయన హర్షం వ్యక్తం చేశారు. రీసర్వే లో తప్పులు పునరావృతం కాకుండా పారదర్శకత ఉండేందుకు రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. సర్వే మొదలు పెట్టేరోజున తప్పనిసరిగా సంబంధిత రైతు లేదా కుటుంబసభ్యులు క్షేత్ర స్థాయిలో ఉండాలని, సర్వే పూర్తయిన తరువాత డాక్యుమెంట్ వెరిఫికేషన్ ద్వారా సరిహద్దుల నిర్ణయం రైతు సమక్షంలోనే నిర్వహించాలన్నారు. రైతు చేతికి సరైన కొలతలతో కూడిన పట్టాదారు పాసుపుస్తకం అందజేసే వరకూ సమాచారం తప్పనిసరిగా అందించేలా చూడాలని జిల్లా సర్వే అధికారి వై మోహన్ రావు ను ఆదేశించారు

ఈ సందర్బంగా డైరెక్టర్ కుర్మనాథ్ మాట్లాడుతూ. ప్రస్తుతం రాష్ట్రా వ్యాప్తంగా జరుగుతున్నా రీసర్వే లో తప్పులు పునరావృతం కాకూడదనే ఉద్దేశంతో భూ సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు రైతుల సమక్షంలోనే రీసర్వే నిర్వహించే విధంగా రీసర్వే 2.0 నిర్వహిస్తున్నామన్నారు. రీసర్వే నిర్వహించిన తరువాత నోటీసు రూపంలో రైతు చూపించిన భూ హద్దుల ప్రకారం భూ వివరాలను తెలియజేయడం, డాక్యుమెంట్లతో సరిపోల్చుకుని నిర్ధారణ చేయడం జరుగుతుందన్నారు. ఈ కేవైసీ చేయించడం ద్వారా రైతు సమక్షంలో సర్వే నిర్వహించడంతో పాటు రైతులకు అన్ని విధాలా సమాచారం అందిస్తూ ఎక్కడా రైతులు ఇబ్బంది పడకుండా చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వ హిస్తున్న రీసర్వేల్లో ఫేజ్-1లో 628, ఫేజ్-2 లో 748, ఫేజ్-3 లో 729, ఫేజ్-4 లో 1645 గ్రామాల్లో నిర్వహిస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా 2,800 బృందలతో అత్యాధునిక రోవర్స్ తో సర్వే నిర్వహించడం జరుగుతున్నదన్నారు. క్షేత్ర స్థాయిలో భూవివరాలు, డాక్యుమెంట్ పరంగా గల వివరాలను రైతుల సమక్షంలోనే సరిపోల్చుతూ ఇకముందు ఎటు వంటి భూ వివాదాలకు తావులేకుండా రైతులు సంతృప్తి చెందే విధంగా రీసర్వే నిర్వహిస్తున్నామన్నారు. ఫేజ్-5 లో రాష్ట్ర వ్యాప్తంగా 1, 343 గ్రామాలలో రైతులతో కలిసిమెలిసి క్షేత్రస్థాయిలో రీసర్వే నిర్వహిస్తున్నామన్నామని, రైతులు కూడా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. క్షేత్ర స్థాయిలో సమస్యలెదురైతే తక్షణ పరిష్కారం చేసే విధంగా కార్యాచరణ రూపొందించినట్లు ఆయన వివరించారు. ప్రభుత్వ విధానాల పరంగా 2027 మార్చి నాటికి భూవివాదాలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దేందుకు తమ సిబ్బంది కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా సర్వే అధికారి వై మోహన్ రావు,తహసీల్దార్ రిబ్ కా, గుంటుపల్లి గ్రామ సర్వేయర్లు దత్త, శ్యామ్ సన్, రెవెన్యూ, సర్వే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## ఏలూరు నగరాన్ని ఆధునిక హక్కులతో భావితరాలకు ఆదర్శంగా నిలిచేలా తీర్చిదిద్దుతాం ఎమ్మెల్యే బడేటి చంటి

**ఏలూరు బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 5. నంది పత్రిక** సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు, నగర పౌరుల భాగస్వామ్యంతో నూతన శతాబ్దానికి నవ్య హేలాపురిని నిర్మించి, భావితరాలకు అందించేందుకు కంకణబద్ధులమై పనిచేస్తున్నామని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పునరుద్ఘాటించారు. నవ్య హేలాపురి రూపకల్పనకు నగర పౌరులు కూడా తమవంతు బాధ్యతగా, నిస్వార్థంగా సంపూర్ణ స్థాయిలో సహకారించాలని ఆయన పిలుపునిచ్చారు. ఏలూరు మార్కెట్ యార్డు సమీపంలో ఉన్న రైల్వేగేటు స్థానే రైల్వేబ్రిడ్జి నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయి. ఈ సందర్భంగా ఆ ప్రాంతాన్ని శనివారం టీడీపీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి రైల్వే అధికారులు, ఇతర శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. మ్యాప్‌ను కూడా క్షుణ్ణంగా పరిశీలించారు. ఇదేసమయంలో రైల్వే అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే బడేటి చంటి వారికి పలు కీలక సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఏలూరు నగరాన్ని ఆధునిక హంగులతో, భావితరాలకు ఆదర్శంగా నిలిచేలా తీర్చిదిద్దడంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఆధునిక సదుపాయాలతో, ప్రణాళికాబద్ధమైన మౌలిక వసతులతో నగరాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నామని చెప్పారు. నగర నిర్మాణంలో పౌరులందరూ స్వచ్ఛందంగా భాగస్వామ్యులై సహకరించాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే చంటి,,, భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సుస్థిరమైన నగర ప్రణాళికను రూపొందించినట్లు వెల్లడించారు. 2029 నాటికి దేశంలో ఎక్కడా రైల్వే గేటులు ఉండకూడదనే కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఏలూరులో రైల్వే బ్రిడ్జిల నిర్మాణాన్ని శరవేగంగా ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. ఈ నిర్మాణాల సమయంలో ఇళ్ళు కోల్పోయే వారికి ప్రభుత్వం తగిన నష్టపరిహారాన్ని అందించడం జరుగుతుందని భరోసానిచ్చిన ఎమ్మెల్యే బడేటి చంటి,,,, ఈ విషయంలో ప్రజలెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ శ్రీనివాసరావు, ఏలూరు అర్బన్ తాహశీల్దార్ రవీంద్రనాథ్, టీడీపీ నగర కార్యదర్శి రెడ్డి నాగరాజు, నాయకులు అమరావతి అశోక్, మంచెం మైబాబు, ఆర్అండ్‌బి, మున్సిపల్ కార్పొరేషన్, విద్యుత్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు...



# ఉత్తమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం...

## శిష్యులు ఉన్నత స్థానాల్లో ఉంటే గురువుల ఆనందం కొలవలేనిది...

## డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శాలు ఆచరణీయం...

## సుందరం మాస్టారు ఆశీర్వాదం వల్లే నేను ఎమ్మెల్యే అయ్యాను...

## గురుపూజోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...



**కొత్తపేట బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 5 నంది పత్రిక** ఉత్తమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని, సమాజంలో ఎన్ని వృత్తులు ఉన్నా ఉపాధ్యాయ వృత్తికి ఉన్న గౌరవం అద్వితీయమైనదని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. కొత్తపేట మండలం వాడపాలెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన గురుపూజోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. భారత దేశ రెండవ రాష్ట్రపతి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహోన్నత తత్వవేత్త, మహా మనిషి భారత దేశ తొలి ఉపరాష్ట్రపతిగా, రెండవ రాష్ట్రపతిగా సేవలందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురుపూజోత్సవం నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అటువంటి మహనీయుడు రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో ఒక ఏడాది పాటు పని చేయడం మన గోదావరి తీర ప్రాంత వాసులందరికీ గర్వకారణమన్నారు. ఆయన తన జీవితకాలమంతా విజ్ఞాన వ్యాప్తికి కృషి చేశారని, వందకు పైగా పురస్కారాలు పొందారని కొనియాడారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ బాటలో నేటి ఉపాధ్యాయులు పయనించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుడు మాత్రమే తన శిష్యులందరూ ఉన్నత స్థానాల్లో ఉండాలని కోరుకుంటారని తెలిపారు. మరే వృత్తిలోనూ ఇది సాధ్యం కాదన్నారు. తన విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసే గొప్పతనం ఉపాధ్యాయులకు ఉంటుందన్నారు. తన గురువైన సుందరం మాస్టారు ఆశీస్సులతో తాను ఎమ్మెల్యే అయ్యానని గుర్తు చేసుకున్నారు. రాజకీయాలంటే తెలియని వయసులోనే తనను నీవు ఎమ్మెల్యే అవ్వాలి అంటూ సుందరం మాస్టారు దీవించారని, ఆయన దీవెనలతో కొత్తపేట ప్రజల ఆశీస్సులతో తాను ఎమ్మెల్యే కావడం జరిగిందన్నారు. గురువు ఆశీర్వాదం ఎంత గొప్పదో ఈ సంఘటన ద్వారా తెలుస్తుందన్నారు. తనకు విద్యాబుద్ధులు చెప్పిన గురువులందరూ తనకు ఆరాధ్యులని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. తల్లిదండ్రులను చూసి పిల్లలు ఏ విధంగా నడవడిక నేర్చుకుంటారో, అదేవిధంగా గురువులను చూసి నడవడికను రూపొందించుకుంటారని, కనుక ఉపాధ్యాయులు ఎంత ఆదర్శంగా ఉంటే విద్యార్థులు వారిని ఆదర్శంగా తీసుకొని అదేవిధంగా ముందుకు వెళతారని తెలిపారు.



## పి జి ఆర్ ఎస్ లో ప్రజలు అందించిన అర్జీలను క్షేత్రస్థాయిలో అధికారులు తప్పనిసరిగా పరిశీలించాలి

### జిల్లా కలెక్టర్ వేట్రి సెల్వి



**ఏలూరు, బ్యూరో చీఫ్ సెప్టెంబర్, 5 : నంది పత్రిక** ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా అందిన అర్జీలలో అధికారులు పరిష్కరించిన అర్జీలకు సంబంధించి పరిష్కార విధానం, అర్జీదారులు సంతృప్తి, అధికారుల ప్రవర్తనలను అర్జీదారులకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి శనివారం సాయంత్రం నేరుగా అర్జీదారులకు ఫోన్ చేసి వారి అభిప్రాయాలను ఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఫోన్ చేసి అభిప్రాయాలు తెలుసుకున్న అర్జీదారులు, సమస్యల పరిష్కారం వివరాలు పెదవేగికి చెందిన సిహెచ్. మెహర్ కుమారి తన భూమి విస్తీర్ణం వివరాలు వ్యత్యాసాలు ఉన్నాయని తెలియజేయగా, వాటిని సవరించారని కృత్షతలు తెలియజేసారు. ఉంగుటూరు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన నల్లా లక్ష్మి తన తండ్రి భూమి వీలునామా ద్వారా తన తల్లికి వచ్చిందని, కానీ రిజిస్ట్రేషన్ సమయంలో పేరు తప్పుగా నమోదైందని, రెవిన్యూ అధికారులు తమ సమస్యను పరిష్కరించారని కృత్షతలు తెలియజేసారు. పెదవేగి గ్రామానికి చెందిన గుత్తుల పద్మ వీరంకి గణేష్ అనే వ్యక్తి సోదరుడు దివంగత మోర్ల వెంకటేశ్వరరావు ఆస్తిని స్వాధీనం చేసుకునే ఉద్దేశంతో ఒక నకిలీ (రిజిస్టర్ కాని) దత్తత పత్రాన్ని సృష్టించాడని, దివంగత మోర్ల వెంకటేశ్వరరావుకు దత్తపుత్రుడినని చెప్పుకుంటూ, 01.10.2025న తహసీల్దార్ కార్యాలయం నుండి ఖీవీజ (ఖీుఎఅశ్రీఎ వీవఎఎవతీ జవతీఅటఅఝ్‌వ - కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం) పొందాడని,. రక్త సంబంధీకులైన ఎవరినీ సంప్రదించకుండా జారీ చేయబడిన ఆ ఎఫ్ ఎం సి ని రద్దు చేయాలని మేము కోరగా, సమస్యను పరిష్కరించారని కృత్షతలు తెలియజేసారు. కుక్కునూరు మండలం రామసింగవరంనకు చెందిన సమయమంతుల దుర్గాప్రసాద్ తాను మీ సేవ కేంద్రాన్ని నిర్వహించేవాడినని, గత ప్రభుత్వం తన మీసేవా కేంద్రాన్ని రద్దు చేసిందని, దానిని పునరుద్ధరించాలని కోరానని, తన అర్జీని సానుకూలంగా పరిష్కరించి తన మీ సేవా కేంద్రం ఐడి నెంబర్ ను పునరుద్ధరించారని కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో ప్రజలు అందించిన అర్జీలను క్షేత్రస్థాయిలో అధికారులు తప్పనిసరిగా పరిశీలించాలన్నారు. అర్జీదారుల వద్దకు వెళ్లి వారి సమస్యను సవివరంగా తెలుసుకుని నిబంధనల మేరకు ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీల పరిష్కారం విధానాన్ని అర్జీదారులతో నేరుగా ఫోన్ ద్వారా తెలుసుకుంటానని, పరిష్కార ప్రక్రియలో అధికారుల నిర్లక్ష్యం ఉన్నదని తేలితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటానని అధికారులను కలెక్టర్ హెచ్చరించారు.

## విద్యార్థుల భవిష్యత్తును బంగారు బాటగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ప్రముఖం

### భావితరాల భవిష్యత్తును నిర్దేశించేది ఉపాధ్యాయులే - మంత్రికొలుసు పార్థసారథి

**నూజివీడు బ్యూరో చీఫ్ సెప్టెంబరు:5 నంది పత్రిక** నూజివీడు నియోజకవర్గం చాట్రాయి మండలం చిత్తాపూరుగ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథిలి పాల్గొన్నారు. ముందుగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చిన్నారులను ఆశీర్వదించారు.

**ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ...** భావితరాల భవిష్యత్తును, విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ప్రముఖమైనది. డాక్టరు, ఇంజనీరు, ఉద్యోగి, ఏ అధికారినైనా తయారు చేయాలన్నా ఉపాధ్యాయులే."

చిన్నతనంలో నేర్పిన విద్య భవిష్యత్తులో విద్యార్థుల భవిష్యత్తుకు పునాది అని, చిన్నతనంలో మంచి విద్యా బోధనలు అందిస్తే వారి భవిష్యత్తు ఉన్నత స్థితిలో ఉంటుందని అన్నారు. చిన్న వయసులో నేర్చుకున్న క్రమశిక్షణ, విద్యాబుద్ధులు భవిష్యత్తులో వారు ఎదుగుదలకు, ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

**విద్యార్థులకు పిలుపు:**పాఠశాల విద్య దశలోనే మీ జీవిత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని, దానికి తగ్గట్టుగా కష్టపడి, క్రమశిక్షణతో, బాధ్యతగా విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను చేరుకొని రాష్ట్ర భవిష్యత్తు మరియు భారతదేశ అభివృద్ధిలో భాగస్వామి కావాలని మంత్రివర్యులు పిలుపునిచ్చారు.

**కూటమి ప్రభుత్వ విద్యా విధానం:** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం వేల కోట్లు ఖర్చుపెట్టి విద్యా విధానంలో కొత్త మార్పులు తీసుకొచ్చి కొత్త సిలబస్ ను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఉపాధ్యాయులకు అనేక రాయితీలు, వసతులు కల్పించి నూతన విద్యా విధానానికి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. నూతన టెక్నాలజీ క్వాంటం ను మన రాష్ట్రానికి తీసుకొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడంలో లోకేష్ పాత్ర ఎంతో ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, కూటమి నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




## జర్నలిస్టుల ప్రతిభకు రాష్ట్ర ప్రభుత్వ పురస్కారం

**2025 ఉత్తమ జర్నలిస్టు అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం 12 విభాగాల్లో పురస్కారాలు**

**రూ.2 లక్షల నుంచి రూ.1 లక్ష వరకు నగదు పురస్కారాలు సెప్టెంబరు 28లోగా దరఖాస్తులు**

**రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్**

**విజయవాడ, బ్యూరో చీఫ్ సెప్టెంబరు 5 నంది పత్రిక, 2026:** జర్నలిజం రంగంలో విశేష సేవలందిస్తూ, వృత్తిపరమైన ప్రతిభను కనబరిచిన పాత్రికేయులను ప్రోత్సహించి, వారి సేవలను గుర్తించి గౌరవించేందుకు 2025 సంవత్సరానికి 12 విభాగాల్లో ఉత్తమ జర్నలిస్టు అవార్డులు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ అవార్డులకు అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు ఆయా విభాగాలకు చెందిన జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన జర్నలిస్టులు తమ దరఖాస్తులను 2026 సెప్టెంబరు 28వ తేదీ సాయంత్రం 5.00 గంటల్లోగా కింది చిరునామాకు పంపించాలని ఆయన సూచించారు.

డైరెక్టర్, సమాచార పౌరసంబంధాల శాఖ,
2వ అంతస్తు, ఎన్టీఆర్ పరిపాలన భవనం,
పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్,
విజయవాడ 520013.

**కమిటీ విచక్షణాధికారంతో ఎంపిక చేసే పురస్కారాలు** కింది మూడు పురస్కారాలకు జర్నలిస్టుల నుంచి ప్రత్యేకంగా దరఖాస్తులు స్వీకరించకుండా, ఎంపిక కమిటీ తన విచక్షణాధికారంతో పురస్కార గ్రహీతలను ఎంపిక చేస్తుంది.

1. వి.ఆర్. నార్ల జీవిత సాఫల్య పురస్కారం
2. కొక్కు అహోబలరావు ఉత్తమ ఫోటో జర్నలిస్టు అవార్డు
3. మద్దూరి అన్నపూర్ణయ్య పేరిట రాష్ట్రంలోని చిన్న, మధ్యతరహా వార్తాపత్రికల సంపాదకులకు అందించే అవార్డు

**దరఖాస్తుల ఆధారంగా కమిటీ ఎంపిక చేసే అవార్డులు**

1. కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు ఉత్తమ జర్నలిస్టు అవార్డు

నగదు పురస్కారం: రూ.2 లక్షలు

**అర్హతలు:**

జర్నలిజం వృత్తిలో కనీసం 10 సంవత్సరాల అనుభవం కలిగి, వృత్తిపరమైన ప్రతిభను కనబరిచిన పూర్తికాలపు జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రచురితమవుతున్న పేరొందిన తెలుగు, ఆంగ్ల వార్తాపత్రికలు లేదా పీరియాడికల్స్ కోసం ఆంధ్రప్రదేశ్‌లో లేదా రాష్ట్రం వెలుపల పనిచేస్తున్న జర్నలిస్టులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.

2. ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డులు

గ్రామీణ జర్నలిజంలో విశేష ప్రతిభ కనబరిచిన ముగ్గురు జర్నలిస్టులకు ప్రముఖ పాత్రికేయుల పేర్లతో మూడు అవార్డులు అందజేస్తారు.

- ఖాసా సుబ్బారావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డు
- ముట్నూరి కృష్ణారావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డు
- మద్దుకూరి చంద్రశేఖరరావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డు

**ఒక్కో అవార్డు నగదు పురస్కారం: రూ.1 లక్ష**

**అర్హతలు:** ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రచురితమవుతున్న తెలుగు, ఆంగ్ల దినపత్రికల్లో గ్రామీణ ప్రాంతాల్లో కనీసం 3 సంవత్సరాల అనుభవం కలిగిన పాత్రికేయులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. గ్రామీణ రిపోర్టింగ్‌లో విశేష అనుభవం గడించిన మాజీ జర్నలిస్టులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

3. సావిత్రిబాయి పూలే ఉత్తమ మహిళా జర్నలిస్టు అవార్డు

నగదు పురస్కారం: రూ.1 లక్ష

అర్హతలు:

రాష్ట్రంలో వెలువడే తెలుగు, ఆంగ్ల వార్తాపత్రికలు లేదా పీరియాడికల్స్‌లో పనిచేస్తున్న మహిళా రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

4. ఉత్తమ కార్టూనిస్టు అవార్డు

నగదు పురస్కారం: రూ.1 లక్ష

అర్హతలు:య ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రచురితమవుతున్న తెలుగు, ఆంగ్ల దినపత్రికల్లో పనిచేస్తున్న కార్టూనిస్టులు దరఖాస్తు చేసుకోవచ్చు. కనీసం 10 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి.

5. అబుల్ కలాం ఆజాద్ ఉత్తమ ఉర్దూ జర్నలిస్టు అవార్డు

నగదు పురస్కారం: రూ.1 లక్ష

అర్హతలు: ఉర్దూ పత్రికల్లో జర్నలిస్టుగా పనిచేస్తూ కనీసం 10 సంవత్సరాల అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఉర్దూ జర్నలిజానికి అందించిన సేవలు, గ్రామీణ ప్రాంతాల సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై చేసిన రిపోర్టింగ్, మొత్తం వృత్తిపరమైన పనితీరును ప్రామాణికంగా తీసుకుని అవార్డు గ్రహీతను ఎంపిక చేస్తారు.

6. ఉత్తమ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు అవార్డు

**నగదు పురస్కారం: రూ.1 లక్ష**

అర్హతలు: కనీసం 5 సంవత్సరాల అనుభవం కలిగి, ఆంధ్రప్రదేశ్‌లో ప్రసారమయ్యే ఎలక్ట్రానిక్ మీడియా ఛానళ్లు, కేబుల్ నెట్‌వర్క్‌లలో పనిచేస్తున్న జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవచ్చు. దూరదర్శన్, రేడియోలో పనిచేస్తున్న జర్నలిస్టులు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

7. ఉత్తమ వీడియో జర్నలిస్టు అవార్డు

నగదు పురస్కారం: రూ.1 లక్ష

అర్హతలు: కనీసం 5 సంవత్సరాల అనుభవం కలిగి, ఎలక్ట్రానిక్ మీడియా ఛానళ్లలో పనిచేస్తున్న వీడియో జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవచ్చు.

**దరఖాస్తు విధానం ముఖ్య నిబంధనలు** జర్నలిస్టులు తాము పనిచేస్తున్న సంస్థ, ఉద్యోగ వివరాలు, తమ అర్హతలకు సంబంధించిన పూర్తి వివరాలతో వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తుతో పాటు కనీసం 5 వ్యాసాలు, వార్తా కథనాలు, ఫోటోలు, కార్టూన్లు లేదా వీడియో క్లిప్పింగ్స్ జతచేయాలి. అవి 2025 క్యాలెండర్ సంవత్సరంలో (01-01-2025 నుంచి 31-12-2025 వరకు) ప్రచురితమైనవి/ప్రసారమైనవి అయి ఉండాలి. వ్యాసాలు, వార్తా కథనాలు తదితర ఆర్టికల్స్‌ను ఫొటోకాపీల రూపంలో కూడా దాఖలు చేయవచ్చు. అవార్డు గ్రహీతల ఎంపికకు సంబంధించి ఎంపిక కమిటీదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు అనుమతించబడవు.ఏదైనా విభాగంలో తగిన సంఖ్యలో లేదా తగిన ప్రమాణాలతో దరఖాస్తులు అందలేదని కమిటీ భావించినట్లయితే, సంబంధిత అవార్డును ప్రకటించకుండా నిలిపివేసే అధికారం ఎంపిక కమిటీకి ఉంటుంది. ఉత్తమ జర్నలిస్టు పురస్కారాలకు సంబంధించిన అర్హతలు, దరఖాస్తు విధానం, ఇతర నిబంధనలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలోని మీడియా రిలేషన్స్ వెబ్‌సైట్‌లో పరిశీలించవచ్చు:

# శ్రీవారి బ్రహ్మోత్సవాల భద్రతపై మల్టీ.. ఏజెన్సీ సమన్వయ సమావేశం






**భక్తుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత..అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి**

**జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు,**

**తిరుమల అన్నమయ్య భవన్‌లో 30కి పైగా లైన్ డిపార్ట్‌మెంట్ల అధికారులతో మల్టీ-ఏజెన్సీ కోఆర్డినేషన్ సమావేశం.**

**పోలీసు, టీటీడీ విజిలెన్స్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రతినిధుల పాల్గొనడం.**

**శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆయా శాఖలు చేపట్టాల్సిన విధులు, బాధ్యతలపై సమగ్ర సమీక్ష.**

**శాఖల వారీగా భద్రతా ఏర్పాట్లు, భక్తుల రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, అత్యవసర స్పందనపై చర్చ.**

**వీఐపీ భద్రత, వీఐపీ రాకపోకల సమయంలో ముందస్తు భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి.**

**అప్-ఘాట్ రోడ్డు, డౌన్-ఘాట్ రోడ్డు మార్గాల్లో భద్రత, వాహనాల రాకపోకలు, ‿ టాఫిక్ నియంత్రణపై సమీక్ష.**

**స్వామివారి వాహన సేవల సమయంలో భక్తుల భద్రత, రద్దీ నియంత్రణ, మార్గాల పర్యవేక్షణపై చర్చ.**

**అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు, కార్యకలాపాలపై నిరంతర నిఘా.**

**కమాండ్ కంట్రోల్, సీసీ కెమెరాలు, సమాచార మార్పిడి వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచన.**

**అత్యవసర పరిస్థితుల్లో అన్ని శాఖలు సమన్వయంతో వేగంగా స్పందించేలా ముందస్తు కార్యాచరణ.**

**భక్తుల భద్రత, సౌకర్యమే ప్రధాన లక్ష్యంగా అన్ని శాఖలు పరస్పర అవగాహనతో సమన్వయంగా పనిచేయాలని ఎస్పీ ఆదేశం.**

**తిరుపతి బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 5 నంది పత్రిక** రాబోయే శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమలకు పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తుల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో మల్టీ-ఏజెన్సీ కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, మరియు టీటీడీ సీవీఎస్ఓ మురళీ కృష్ణఅధ్యక్షత వహించారు. సమావేశంలో అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, పోలీసు అధికారులు, టీటీడీ విజిలెన్స్ అధికారులు, ఇతర విభాగాలకు చెందిన అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

సుమారు 30కి పైగా లైన్ డిపార్ట్‌మెంట్ల అధికారులు, ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశంలో శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆయా శాఖలు చేపట్టాల్సిన విధులు, బాధ్యతలు, భద్రతా ఏర్పాట్లు, భక్తులకు అందించాల్సిన సేవలు, అత్యవసర పరిస్థితుల్లో చేపట్టాల్సిన చర్యలపై శాఖల వారీగా సమగ్రంగా సమీక్షించారు. అన్ని విభాగాలు పరస్పర అవగాహనతో, సమన్వయంతో పనిచేసేలా ముందస్తు కార్యాచరణ రూపొందించుకోవాలని చర్చించారు.తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, మాట్లాడుతూ శ్రీవారి బ్రహ్మోత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున భక్తుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. పోలీసు, టీటీడీ విజిలెన్స్‌తో పాటు అన్ని లైన్ డిపార్ట్‌మెంట్లు తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, పరస్పర సమన్వయంతో ఒకే బృందంగా పనిచేయాలని సూచించారు. గత అనుభవాలను పరిగణనలోకి తీసుకుని ముందస్తు ప్రణాళిక, నిరంతర పర్యవేక్షణ, అప్రమత్తత, తక్షణ స్పందనకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఎస్పీ గారు ఆదేశించారు. ముఖ్యంగా వీఐపీ భద్రత, వీఐపీ రాకపోకల సమయంలో భద్రతా ఏర్పాట్లు, అప్-ఘాట్ రోడ్డు, డౌన్-ఘాట్ రోడ్డు మార్గాల్లో భద్రత, వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

స్వామివారి వాహన సేవల సమయంలో భక్తుల రద్దీని క్రమబద్ధీకరించడం, వాహన సేవల మార్గాల్లో భద్రతను పర్యవేక్షించడం, ప్రవేశనిష్క్రమణ మార్గాలను క్రమబద్ధీకరించడం, కీలక ప్రాంతాల్లో తగిన బందోబస్తు ఏర్పాటు చేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు, కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని, ఎలాంటి అనుమానాస్పద పరిస్థితి గుర్తించినా తక్షణమే స్పందించాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా కమాండ్ కంట్రోల్ వ్యవస్థ, సీసీ కెమెరాల పర్యవేక్షణ, సమాచార మార్పిడి వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు సంబంధిత అన్ని శాఖలు సమన్వయంతో వేగంగా స్పందించేలా ముందస్తు కార్యాచరణ, స్పష్టమైన సమాచార మార్పిడి విధానం ఉండాలని తెలిపారు. టీటీడీ సీవీ & ఎస్ఓ శ్ మురళీకృష్ణ, మాట్లాడుతూ శ్రీవారి బ్రహ్మోత్సవాలు అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమమని, భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే నేపథ్యంలో పోలీసు, టీటీడీ విజిలెన్స్‌తో పాటు అన్ని లైన్ డిపార్ట్‌మెంట్లు పరస్పర సమన్వయంతో పనిచేయడం అత్యంత కీలకమని తెలిపారు. భక్తుల భద్రత, వీఐపీ భద్రత, వాహన సేవల భద్రత, కీలక ప్రాంతాల పర్యవేక్షణ, భద్రతా తనిఖీలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

అన్ని శాఖలు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు అవసరమైన సమయంలో ఇతర శాఖలకు తక్షణ సహకారం అందించేలా సమన్వయ వ్యవస్థను బలోపేతం చేసుకోవాలని అధికారులు సూచించారు. భక్తుల రాకపోకలు, రద్దీ పరిస్థితులు, ట్రాఫిక్, భద్రత తదితర అంశాలను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చోట తక్షణ చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.

భక్తుల భద్రత, సౌకర్యమే ప్రధాన లక్ష్యంగా పోలీసు శాఖ, టీటీడీ విజిలెన్స్ మరియు అన్ని లైన్ డిపార్ట్‌మెంట్లు పూర్తి సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికతో అన్ని శాఖలు సిద్ధంగా ఉండాలని అధికారులు సూచించారు.




## నదిని శుభ్రం చేసిన కుర్రాడు.. జాబ్ ఆఫర్ చేసిన నెదర్లాండ్స్ సంస్థ సీఈవో



మధ్యప్రదేశ్‌కు చెందిన ఓ యువకుడి పర్యావరణ సేవకు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. ప్లాస్టిక్ వ్యర్థాలతో కలుషితమైన నదిని ఒంటరిగా శుభ్రం చేసిన అతడి కార్యదక్షతను గుర్తించిన నెదర్లాండ్స్‌కు చెందిన ప్రముఖ పర్యావరణ సంస్థ, తమ బృందంలో చేరాల్సిందిగా ఆహ్వానించింది.మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్ జిల్లా, బియాఠ్రాకు చెందిన 20 ఏళ్ల సురేంద్ర సింగ్ చౌదరి (బిట్టు తబాహి) ఈ ఘనత సాధించాడు. స్థానికంగా ప్రవహించే అజ్నార్ నది ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయి, ఒక డంపింగ్ యార్డ్‌ను తలపించేది. ఇది చూసి చలించిన డిగ్రీ విద్యార్థి బిట్టు, ఆ నదిని ప్రక్షాళన చేయాలని దృఢ నిర్ణయం తీసుకున్నాడు. కనీసం ఈత రాకపోయినా, చేతులకు గ్లౌజులు గానీ, కాళ్లకు బూట్లు గానీ లేకపోయినా నదిలోకి దిగి వ్యర్థాలను తొలగించడం ప్రారంభించాడు.అతడి సంకల్పాన్ని చూసి స్ఫూర్తి పొందిన కొందరు స్నేహితులు సైతం ఈ సేవలో భాగస్వాములయ్యారు. అందరూ కలిసి కొద్ది నెలల వ్యవధిలోనే ఆ నదిని పూర్తిగా శుభ్రం చేశారు. బిట్టు చేస్తున్న ఈ పనికి సంబంధించిన వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారి ప్రపంచవ్యాప్తంగా నెటిజన్లను ఆకట్టుకున్నాయి. ఈ క్రమంలో బిట్టు సేవ గురించి తెలుసుకున్న నెదర్లాండ్స్‌కు చెందిన 'ది ఓషన్ క్లీనప్' అనే స్వచ్ఛంద సంస్థ సీఈఓ బోయాన్ స్లాట్ సానుకూలంగా స్పందించారు. పర్యావరణ పరిరక్షణ పట్ల బిట్టుకు ఉన్న అంకితభావాన్ని మెచ్చుకుంటూ, తమ సంస్థలో చేరాల్సిందిగా ఆన్‌లైన్ వేదికగా బహిరంగంగా ఆహ్వానించారు.

# ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట...





**సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ ఉన్నతస్థాయి కమిటీ సమావేశం అమలవుతున్న పథకాలపై సమీక్ష.. మరింత మెరుగైన ఫలితాల కోసం కార్యాచరణపై చర్చ..**

**అమరావతి బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 5 నంది పత్రిక:** ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి మరింత ప్రాధాన్యత కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుఅధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ ఉన్నతస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. సమావేశంలో మంత్రులు, డీఎస్‌బీవీ స్వామి, సంధ్యారాణి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య , ఎస్సీ, ఎస్టీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీలకు అందుతున్న సంక్షేమ పథకాలు, వాటి అమలు తీరు, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందుతున్నాయా అనే అంశాలపై చర్చించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారత, సామాజిక భద్రత, మౌలిక వసతుల అభివృద్ధి తదితర రంగాల్లో మరింత పురోగతి సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చ జరిగింది. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా అమలయ్యేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని వివరించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు చివరి లబ్ధిదారుడి వరకు చేరేలా చర్యలు తీసుకోవడంతో పాటు, వారి అభ్యున్నతికి అవసరమైన కొత్త కార్యక్రమాలు, అభివృద్ధి చర్యలపై కూడా సమావేశంలో సమాలోచనలు జరిపారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తూ, సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు సమావేశం స్పష్టం చేసింది.



## వైసీపీ నాయకుల అజెండా గుండాయిజం, రౌడీయిజం, విధ్వంసాలే

**కులాలు, మతాలు రెచ్చగొట్టి గొడవలు పెట్టడమే వైసీపీ పని - మంత్రి కొలుసు పార్థసారథి**



**నూజివీడు: బ్యూరో చీఫ్ సెప్టెంబరు:5 నంది పత్రిక** నూజివీడు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు అభివృద్ధిని అడ్డుకుంటున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రంగా ఖండించారు. ఈరోజు తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలోలి ఆయన మాట్లాడుతూ.

**నూజివీడు అభివృద్ధి:**

**నూజివీడు పట్టణంలో ఇప్పటికే సుమారు** రూ.40 కోట్లతో అభివృద్ధి పనులులి చేపట్టామని, మరో రూ.36 కోట్లతోలి అభివృద్ధి పనులు చేపట్టే ప్రణాళిక ఉందని మంత్రి తెలిపారు. పట్టణ అభివృద్ధికి అనేక కోట్లు వెచ్చించి మునుపెన్నడూ లేని విధంగా డ్రైనేజీ వ్యవస్థ, జజ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ నిర్మించి ఒక సుందర నగరంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. నగర అభివృద్ధి కోసం మరో రూ.18 కోట్ల ప్రణాళికలులి సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందించామని, త్వరలో ఆ నిధులు మంజూరైతే నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.

**తాగునీటి ప్రణాళిక:**

సుమారు రూ.17 కోట్లతో ఇంటింటికి తాగునీరులి అందించే కార్యక్రమం చేపట్టామని, గతంలో నిర్మించిన పైప్ లైన్లకు తరచూ మరమ్మతులు రావడంతో ప్రజలు 4–5 రోజులు ఇబ్బంది పడుతున్నారని, దాన్ని పూర్తిగా నిర్మూలించడానికి సుమారు రూ.10 కోట్లతో పక్కా తాగునీరు అందించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎలినోనా కారణంగా తాగునీరు, సాగునీరు లేక ఇబ్బంది పడుతున్న గ్రామాల్లో అవసరం మేరకు ట్యాంకర్లు, బోర్లు వేయించి నీరు అందించాలని ఆదేశించారని, దాని ప్రకారం పనులు చేస్తున్నామని తెలిపారు.

**వైసీపీపై ఫైర్:**

ఎం.ఆర్. అప్పారావు కాలనీ ఆర్చిర్మాణాన్ని సాకుగా చూపి విధ్వంసం, రౌడీయిజం చేస్తూ కుల మతాల మధ్య చిచ్చుపెట్టి గొడవలు రేపుతున్నారని మంత్రి తీవ్రంగా మండిపడ్డారు. పార్టీ సిద్ధాంతాలే రౌడీయిజం, గూండాయిజం, విధ్వంసాలు రెచ్చగొట్టడమే. వార డిఎన్ఏ లోనే తేడా ఉంది. విధ్వంసం తప్ప వేరే ఒకటి కోరుకోరు. ఆ పార్టీలో అర్హత అంటే రౌడీయిజం, అరాచకాలు, జైలుకెళ్లిన వారికే ప్రాధాన్యత ఉంటుంద

నూజివీడులో జరుగుతున్న ఇండోర్ స్టేడియం, డ్రైనేజీ, సి సి రోడ్ల వెడల్పు, సెంట్రల్ లైటింగ్ పనులను చూసి సహించలేక మాజీ శాసనసభ్యులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు.

**పోలవరంపై:**

గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు పనులను తుంగలో తొక్కి రైతులను మరిచిందని, పోలవరం, వినుకొండ ప్రాజెక్టు, విజయనగరం ఎయిర్ పోర్ట్ ఏది ప్రారంభించినా నేనే చేశానని తప్పుడు ప్రచారం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి వచ్చే ఏడాది రైతుల కళ్ళలో ఆనందం చూస్తామని అన్నారు.వైసీపీ చిల్లర రాజకీయాలు మాని శాసనసభలో పాల్గొని ప్రజల పక్షాన, ప్రజల సమస్యల పట్ల మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. రాజ్యాంగం ప్రసాదించిన రాజకీయాల ద్వారా ప్రజల నమ్మకం, విశ్వాసం పొంది వారి అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేయాలని, కానీ వైసీపీకి ప్రజల అవసరాలు పట్టవని, ప్రజలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటారని అన్నారు.రాజకీయ నీతిజ్ఞుడు, దూరదృష్టి గల గొప్ప నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో మూడేళ్లలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని పేర్కొన్నారు.త్వరలో నూజివీడును ఒక స్మార్ట్ సిటీగాలి తీర్చిదిద్ది రాష్ట్రంలో ముఖ్య పట్టణాల్లో ఒకటిగా నిలబెడతానని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం





**అనంతపురం బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 5, నంది పత్రిక**

అనంతపురం నగరంలోని ప్రభుత్వ డిగ్రీ (ఆర్ట్స్) కళాశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో భారతరత్న, భారత ద్వితీయ రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం (గురు పూజోత్సవం), జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉంది.

ఈ జిల్లాలో సుమారు 4,000 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరడం శుభ పరిణామమని పేర్కొన్నాను. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, వారి సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోంది.విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, మంచి విలువలు, సమాజం పట్ల అవగాహన కల్పించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని సూచించి, ప్రతి విద్యార్థికి మంచి మార్గాన్ని చూపిస్తూ, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని ఉపాధ్యాయులను కోరాను.విద్యలోనే విద్యార్థుల భవిష్యత్తుకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నాను. మన రాష్ట్రాన్ని దేశంలోనే విద్యారంగంలో మొదటి స్థానంలో నిలిపేందుకు విద్యాశాఖ మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి అభినందనీయం.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నాణ్యమైన భోజనం, 'తల్లికి వందనం' వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అందిస్తూ, విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తోందని వివరించాను.ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి, విద్యారంగానికి వారు అందిస్తున్న విశిష్ట సేవలను అభినందించాను. ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారాలు అందుకున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ , అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఎస్టీ కమిషన్ సభ్యులు పి. వెంకటప్ప, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, విద్యాశాఖ ఆర్జేడీ శామ్యూల్ , ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు , ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## సమాజ శిల్పులు ఉపాధ్యాయులే: కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

**భావి భారత నిర్మాణంలో గురువుల పాత్ర అమోఘం: ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి**

**ఘనంగా గురుపూజోత్సవం... ఉత్తమ ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే కావ్య చేతులమీదుగా సత్కారం**

**ఉపాధ్యాయుల బాటలోనే సమాజ ప్రగతి: కావలి ఎంపీపీ కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు**



**నెల్లూరు , బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 5 నంది పత్రిక** విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతూ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి కొనియాడారు. మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని శనివారం కావలి మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ) కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతి ఒక్కరి జీవితంలోనూ ఉపాధ్యాయులకు ప్రత్యేక స్థానం ఉంటుందని, వారి మార్గదర్శకత్వంలోనే సమాజం పురోగమిస్తుందని పేర్కొన్నారు.ఉపాధ్యాయుల సంక్షేమానికి, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని స్పష్టం చేశారు. కావలి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిలో విద్యావేత్తలు, ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో భాగంగా పలువురు ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలు, జ్ఞాపికలతో ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## శ్రీ అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న సినీ హీరో శ్రీకాంత్ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి





**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 5 నంది పత్రిక** ప్రముఖ దేవస్థానం దిగువ అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ప్రముఖ సినీ హీరో శ్రీకాంత్ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బిజేంద్ర రెడ్డి రాష్ట్ర వైఎస్ఆర్సిపి సంయుక్త కార్యదర్శి గంధం వీర రాఘవ రెడ్డి రాజగోపాల్ రెడ్డి దర్శించుకున్నారు.శనివారం నాడు సినీ హీరో శ్రీకాంత్ అహోబిల క్షేత్రం చేరుకోగానే మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి తదితరులకు ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు అనంతరం స్వామివారిని దర్శించుకున్న వారికి ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారికి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం శ్రీ అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం విశిష్టత తదితర అంశాలను ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేకంగా వివరించి తెలిపారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు సినీ హీరో శ్రీకాంత్ అభిమానులు పాల్గొన్నారు.

## అహోబిలేసుని దర్శించుకున్న ప్రముఖ సినీ నటుడు శ్రీకాంత్

**మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి**



**ఆళ్లగడ్డ : ప్రతినిధి సెప్టెంబర్ 5 నంది పత్రిక** ప్రసిద్ధ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం లక్ష్మీనరసింహస్వామిని సినీ నటుడు శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి లు శనివారం దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ముఖ మండపం వద్ద ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు, సిఏఓ మాధవన్ లు స్వాగతం పలికారు. అనంతరం దిగువ అహోబిల ఆలయంలో కొలువుదీరిన ప్రహ్లాద వరద స్వామి, అమృతవల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో ప్రధాన అర్చకులు, అర్చక బృందం శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్యే గంగుల లను వేద మంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం సినీ నటుడు శ్రీకాంత్ కు ప్రధాన అర్చకులు వేణుగోపాలచార్యులు అహోబిల క్షేత్రం యొక్క విశిష్టత ను వివరించారు. సినీ నటుడు శ్రీకాంత్ అహోబిలానికి వచ్చాడన్న విషయం తెలుసుకున్న అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వారి వెంట కేడిసిసి బ్యాంక్ డైరెక్టర్ నాసారి వెంకటేశ్వర్లు, గంధం రాఘవరెడ్డి ఉన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com